కామధేను సారీస్ ఫస్ట్‌ఫ్లోర్ కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్ బీసెంట్‌రోడ్, విజయవాడ-2
పెళ్ళిళ్ళ శుభవేడుకలకు పలురకాల ప్రఖ్యాత చీరల ప్రత్యేక షోరూమ్!
మగువలు మెచ్చే మనోహరమైన డిజైన్లు వన్నె నురెన్నో!
అందానికి అలంకారిస్తే ప్రముఖ మిల్లుల మాటింగులు మలయ షర్టింగులకు ప్రఖ్యాతి గాంచిన షోరూమ్
కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్ బీసెంట్‌రోడ్ విజయవాడ-2.

ఆంధ్ర పత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఆంధ్రుల చారిత్రక పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd.H/VJ No.49

322268

ఒక్క పలుకు చాలు సుగంధాలు వెదజల్లు!
త్రివేణి సుగంధ దక్కపొడి
కోట్లాది ప్రజలు మక్కువతో కోరుకునేది!
TRIVENI
త్రివేణి టాల్కర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

సంపుటం: 77 సంచిక:41 ఉదయం *** | విజయవాడ ఆదివారం 13-5-90 | పుటలు: 8+అప్లోడ వేదిక 16 పుటలు: వెల:రు.1.75పైసలు

గన్నవరం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రధాని శ్రీ వి. పి. సింగ్, ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి, ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎన్. టి. రామారావు.

కేంద్ర తక్షణసాయం 32కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : రాష్ట్రంలో సహాయ పునరావాస కార్యక్రమాల అమలుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రు. 32 కోట్లు విడుదల చేస్తుందని ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ ఇవాళ మధ్యాహ్నం ఇక్కడ ప్రకటించారు.

తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను హెలికాప్టర్లో సందర్శించి వచ్చిన అనంతరం ప్రధాని రాజ్‌భవన్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నిధులు ఖర్చు చేశాక మిగిలిన నిధులు విడుదల చేస్తామని ఆయన అన్నారు.

కేంద్రంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం రాష్ట్రాలతో వలగాటం ఆడదని, ముఖ్యమంత్రులను తన వద్దకు తిప్పుకోదని శ్రీ వి.పి. సింగ్ స్పష్టం చేశారు.

రాష్ట్రంలో తుఫాన్ వల్ల అపారనష్టం వాటిల్లిందని, విమానంపై నుండి చూడడంతో తాను సంతృప్తి చెందలేదని, వారం పదిరోజుల్లో తిరిగి తుఫాన్ వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శిస్తామని వివరించారు.

తాము హెలికాప్టర్‌లో నుండి జలమయం అయిన గ్రామాలను ప్రజలను, పడిపోయిన ఇళ్లను చూచామని, రహదారులు మునిగిపోయాయని, ఆ దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయని ప్రధాని చెప్పారు.

టెలిఫోన్ వ్యవస్థను విద్యుత్ స్టేషన్ల దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. ఎటుచూసినా జలమయమని, ఆ దృశ్యాలు తమకు చాలా బాధకలిగించిందని, పేద ప్రజల కడగండ్లకు లోనయారని శ్రీ సింగ్ తెలిపారు. తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు మంచినీరు విమానాల ద్వారా సప్లై చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

పశువులు, కోళ్లు, పక్షులు, భవనాలు అన్ని దెబ్బతిన్నాయని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకొని తీరప్రాంతం వారిని ఖాళీ చేయించిందని ఆయన చెప్పారు.

కష్టాలపాలైన ప్రజలను ఆదుకోవడానికి, వారి పునరావాస కార్యక్రమాలకు సహాయపడవలసిందిగా సైనిక దళాలను ఆదేశించినట్లు ప్రధానమంత్రి చెప్పారు.

టెలికమ్యూనికేషన్లకు చెందిన ట్రాన్స్‌పార్మర్స్, టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు, లైన్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించినట్లు శ్రీ సింగ్ చెప్పారు.

తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి నిబంధనలు సడలించవలసిందిగా ఎఫ్.సి.ఐ. ని ఆదేశించామని, తడిచిన ధాన్యాన్ని ఉప్పుడు బియ్యానికి వినియోగించవచ్చని ప్రధానమంత్రి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ కార్యదర్శిని పంపవలసిందిగా ముఖ్యమంత్రిని కోరామని, ముఖ్యమంత్రి ప్రకటించిన సహాయంలో సగం ముందు విడుదల చేయవలసిందిగా కోరారని, రేపు రు. 32 కోట్లు విడుదల చేస్తామని ప్రధాన మంత్రి ప్రకటించారు.

నిధులు ఎప్పటికప్పుడు వెంటనే విడుదల చేస్తామని ఆయన అన్నారు.

తుఫాను బీభత్సం, సహాయ కార్యక్రమాలు గురించి తాము ముఖ్యమంత్రితో చర్చించామని ప్రధాని వెల్లడించారు. రైలు మార్గాలు పునరుద్ధరిస్తామని ఆయన చెప్పారు.

ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు

(మిగతా 2వ పేజీలో)

తడిసిన ధాన్యం ఎఫ్.సి.ఐ. కొనుగోలు

తుఫాను మృతులు 308

హైదరాబాదు, మే 12 : ఇటీవల సంభవించిన పెనుతుఫాను వలితంగా మొత్తం 308 మందిమరణించినట్లు తెలిసింది. గుంటూరు జిల్లాలో అత్యధిక సంఖ్యలో 149 మంది మరణించారు.

కృష్ణాజిల్లాలో 63 మంది, తూర్పు గోదావరిలో 35 మంది, ప్రకాశం జిల్లాలో 25 , విశాఖజిల్లాలో 25 మంది మరణించారు. పశ్చిమగోదావరి జిల్లాలో 9 మంది, నెల్లూరు జిల్లాలో ఇద్దరు మరణించినట్లు సమాచారం చేరింది.

రాష్ట్రవ్యాపితంగా భారీవర్షాలు

మద్రాసు, మే 12 : ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళరాష్ట్రాల్లో పలుచోట్ల వర్షాలు కురిసాయని ఇక్కడి వాతావరణ కార్యాలయం శనివారం ఉదయం తెలియజేసింది.

తెలంగాణా, ఆంధ్రకోస్తా ప్రాంతం, రాయలసీమ మొదలైన ప్రాంతాల్లో రాబోయే 24 గంటల్లో వర్షాలు కురవచ్చని వారు తెలియజేశారు.

ఆంధ్రకోస్తా, తెలంగాణా ప్రాంతాల్లో కొన్ని చోట్ల రాబోయే 48 గంటల వరకు భారీ వర్షాలు కురవచ్చని వాతావరణ కార్యాలయం హెచ్చరించింది.

రాజకీయాలకుఅతీతంగాసాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 12: తుఫాను బాధితులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనే విభేదాలు ఉండరాదని ప్రధానమంత్రి శ్రీ వి.పి. సింగ్ పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ సింగ్ శనివారం ఆంధ్ర కోస్తా జిల్లాల్లో తుఫాను, ఉప్పెన దెబ్బతిన్న ప్రాంతాలను ప్రత్యేక వైమానికదళ విమానంలో నుంచి, సందర్శించిన అనంతరం గన్నవరం విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగారు.

అక్కడ ఏర్పాటు చేసిన తుఫాను నష్టాలను తెలియజేసే ఫొటో ప్రదర్శనను ఆయన చూసారు.

ప్రతి చిత్రాన్ని చూసి, దానికి సంబంధించిన వివరాలను తెలుసుకొనడంలో శ్రీ సింగ్ అమితమైన ఉత్సుకతను ప్రదర్శించారు.

గవర్నరు శ్రీ కృష్ణకాంత్, ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి, నేషనల్ ఫ్రంట్ కెయిర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు, కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ పర్వతనేని ఉపేంద్ర, జనతాదళ్ నాయకుడు శ్రీ జైపాల్‌రెడ్డి ప్రధాని శ్రీ సింగ్ వెంట వచ్చారు.

తుఫాను ఉప్పెనవలన ఎంతో నష్టం వాటిల్లిందని, వాతావరణం సరిగా లేక క్రింది నుండి అత్యధిక ప్రాంతాలను చాచ్చుగా చూడలేకపోయానని, వెంగళూరు నుంచి ప్రయత్నం చేస్తూ వచ్చినా వాతావరణం సరిలేక కుదరలేదని ఆయన అన్నారు.

ఒక వారం పోయాక మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తానని, వీలైనన్ని ప్రాంతాలను చూస్తానని ప్రధాని చెప్పారు.

తాను సహాయ కార్యక్రమాల్లో స్వయంగా పాలు పంచుకోవాలన్న అభిలాషను శ్రీ సింగ్ వ్యక్తం చేశారు.

ఇండ్లు, ముఖ్యంగా పూరిండ్లు, పశుగణం, ఆహారధాన్యాలు, రోడ్లు, కమ్యూనికేషన్లు, విద్యుత్ మార్గాలు వంటి సాదన సంపత్తి ఎంతో నష్టపోయ్యాయని, మంచినీటికి సైతం ఇబ్బంది ఏర్పడిందని, అనేక చోట్ల సముద్రపు నీరు వచ్చిపడటంతో నీటి వనర్లు ఉప్పు పూరిపోయాయని శ్రీ సింగ్ అన్నారు.

సహాయ కార్యక్రమాలకు ఎంతో శ్రమ, దీక్ష అవసరమని, జరగవలసింది ఎంతో ఉన్నదని ఆయన అన్నారు.

తుఫాను ప్రాంతాల నుంచిహెచ్చు సంఖ్యలో జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి, ప్రాణ నష్టం పెద్దగా జరగకుండా చూడగలిగిన రాష్ట్ర ప్రభు

(మిగతా 8వ పేజీలో)

64కోట్లసాయానికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12:రాష్ట్రంలో తుఫాను ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యలకుగాను 64కోట్ల 50లక్షల రూపాయలను వెంటనే విడుదల చేయవలసిందిగా ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌ను ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి కోరారు.

ఈరోజు ఉదయం బేగంపేట విమానాశ్రయంలో తుఫాను, భారీవర్షాల మూలంగా సంభవించిన నష్టాల గురించి ప్రధాని శ్రీ వి. పి. సింగ్‌కు ఒక ప్రాథమిక నివేదికను సమర్పిస్తూ ముఖ్యమంత్రి ఈమేరకు విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక సంఘం నిబంధనలను ఎక్కువ పెట్టి 50కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయవలసిందిగా కేంద్ర ఆర్థికశాఖ మంత్రికి ఈనెల 10వ తేదీన ఒక టెలెక్స్ సందేశం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తుఫాను తాకిడి ప్రాంతాల్లో సహాయక చర్యలకు కోరిందని ముఖ్యమంత్రి ప్రధానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

కృష్ణా, గుంటూరు జిల్లాలలోని గ్రామాలలో పైచేలు ఆస్తులు నష్టాని అంచనా చేయడానికి నిబంధనల ప్రకారం వెనువెంటనే నిధులను విడుదల చేయడానికి 401 అదికార బృందాలను పంపించడం జరిగిందని, ప్రభుత్వ ఆస్తుల నష్టాలను అంచనా చేయడానికి వివిధ ప్రభుత్వ విభాగాల బృందాలను ఈ ప్రాంతాలకు పంపుతున్నామని ముఖ్యమంత్రి ఈ నివేదికలో తెలిపారు.

నష్టాలపై ప్రధానికి నివేదిక

కోస్తా జిల్లాల్లో కృష్ణాజిల్లా తుఫానువల్ల భారీ వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిందని ఒంగోలు- నెల్లూరు జిల్లాల నుంచి ఈ జిల్లాకు అదికారులను పంపి సహాయ పునరావాస చర్యలు చేపట్టామని, కృష్ణా జిల్లాకు అదికారుల బృందాలతోపాటు 4వందల వాహనాలను పంపి సహాయ శిబిరాలను నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ఈ నివేదికలో పేర్కొన్నారు.

గుంటూరు జిల్లాలో సహాయ చర్యలకుగాను వందమంది అధికారులను, వాహనాలను పంపవలసిందిగా నల్గొండ, కడప, కర్నూలు జిల్లాల కలెక్టర్లను ఆదేశాలు ఇచ్చామని ముఖ్యమంత్రి ఈ నివేదికలో పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, దీనిలో భాగంగా రైల్వే టెలి కమ్యూనికేషన్‌లు పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి ఈ నివేదికలో తెలిపారు.

రాష్ట్ర విద్యుత్ మండలి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, పంపిణీ విభాగాలు ఈ తుఫానువల్ల పూర్తిగా దెబ్బ తిన్నాయని, విపరీతమైన నష్టం వాటిల్లిందని ఆయన ఈ నివేదికలో పేర్కొన్నారు.

ఆస్తి, పంట నష్టాలకు సంబంధించి వివరాలు ఇంకా అందవలసి ఉన్నదని, నష్టాల అంచనాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి ఈ నివేదికలో తెలిపారు.

పలు ప్రాంతాలలో, వదాంతంగా గుంటూరు, కృష్ణా జిల్లాలలో 119మండలాలలోని 1977 గ్రామాలలోని 24లక్షల 50వేల మంది ప్రజలు నష్టపోయారని, కమ్యూనికేషన్లు పూర్తిగా దెబ్బ తిన్నాయని, వివిధ ప్రాంతాలకు అధికార్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొని ఉన్నదని, జలదిగ్బంధంలో ఉన్న గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఉధృతంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఈ నివేదికలో తెలిపారు.

ప్రధానిసిబ్బందిప్రవర్తనకు నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : ప్రధాని శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ బేగంపేట విమానాశ్రయం నుంచి ఈరోజు ఉదయం భారతవైమానిక దళానికి చెందిన ఆవ్రా విమానంలో కోస్తా జిల్లాల పర్యటనకు ఉపక్రమిస్తున్న సమయంలో ప్రధాని భద్రతా సిబ్బంది వ్యవహరించిన తీరుపట్ల కొందరు రాష్ట్రమంత్రులు, కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకులు తీవ్రనిరసనను వ్యక్తం చేసారు.

ఆవ్రా విమానంలో కోస్తా జిల్లాలకు ప్రధాని వెంట రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్, ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు, కేంద్రప్రసార సమాచారశాఖామంత్రి శ్రీ పి. ఉపేంద్ర, జనతాదళ్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ జైపాల్ రెడ్డి మొదలయిన వారితోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాదికారులు మొత్తం 14 మంది వెళ్లారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రధాని వెంట విమానంలో ప్రవేశిస్తుండగా భద్రతా సిబ్బంది కూడా విమానంలోకి వెడుతుండగా ప్రధాని సెక్యూరిటీ సిబ్బంది నిరోధించారు. ఒక దశలో ప్రధాని పర్యటన దృశ్యాలను తీస్తున్న ప్రెస్‌ఫోటోగ్రాఫర్లపై కూడా ప్రధాని సెక్యూరిటీ సిబ్బంది అరుచుపడ్డారు. ప్రెస్ ఫోటోగ్రాఫర్లను పక్కకునెట్టివేసారు.

ముఖ్యమంత్రికి వాటర్ కిట్‌ను కూడా విమానంలోకి వెళ్లకుండా ప్రధాని సెక్యూరిటీ నిలిపివేసారు. అయితే ఆ తరువాత ఈ కిట్‌ను మాత్రం అనుమతించారు.

ముఖ్యమంత్రి సెక్యూరిటీ సిబ్బందిలో ఒకరయిన శ్రీ శశిధరరెడ్డిని విమానం మెట్లమీద నుంచి దిగిపోమ్మని ప్రధాని సెక్యూరిటీ అధికారులు లోపలికి రాకుండా చేతులు అడ్డుపెట్టారు. చివరకు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తనకంటూ రక్షణ సిబ్బంది లేకుండానే వెళ్లిపోయారు.

ముఖ్యమంత్రి సెక్యూరిటీ సిబ్బంది పట్ల, ప్రెస్ ఫోటోగ్రాఫర్ల పట్ల ప్రధాని రక్షణ సిబ్బంది వ్యవహరించిన తీరుపట్ల తాము తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రధాని దృష్టికి తీసుకువెడతామని, అఖిలభారత యువజన కాంగ్రెస్ (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సుధాకరరెడ్డి విలేకరులతో తెలిపారు.

నినాదాల హోరులో కలవరపడ్డ వి.పి.సింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : కోస్తా జిల్లాలలో సంభవించిన తుఫాను తాకిడి ప్రాంతాలు సందర్శించడానికి ఈరోజు ఉదయం బేగంపేట విమానాశ్రయానికి వచ్చిన ప్రధాని శ్రీ వి. పి.సింగ్‌ను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇచ్చిన నినాదాలు కలవరం కలిగించాయి. తె.దే. పార్టీ కార్యకర్తలు ఒక వైపు వి.పి. సింగ్ జిందాబాద్ అంటూనే మరో వైపు దేశ్‌కీనేతా ఎన్.టి.ఆర్.జిందాబాద్ అంటూ పసుపుపచ్చ జెండాలను పైకి ఎత్తి నినాదాలు చేశారు.

భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానం నుంచి దిగిన ప్రధాని శ్రీ వి.పి.సింగ్ షామియానాలవైపు ఒక వైపు ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, మరొక వైపు జాతీయ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి.రామారావు, వెనుకరాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్, మంత్రులు వస్తుండగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు షామియానాలలో నిలబడి పెద్దగా నినాదాలు చేశారు. ఈ నినాదాలు వింటున్న ప్రధాని శ్రీ వి.పి.సింగ్ ముఖకవళికలలో మార్పు కనిపించింది. అంతవరకు ప్రశాంతంగా షామియానాలలో లేచి ఉన్న కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు, తె.దే. పార్టీ కార్యకర్తలు చేస్తున్న నినాదాలకు ప్రతిగా వారు చెన్నారెడ్డి జిందాబాద్, దేశ్‌కీనేత రాజీవ్ జిందాబాద్ అంటూ నినాదాలు ప్రారంభించారు.

షామియానాలో శ్రీ సింగ్ ప్రసంగించేటప్పుడు కరచాలనం చేస్తున్నప్పుడు తె.దే. కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలు మారు మ్రోగాయి.



గన్నవరం విమానాశ్రయంలో ప్రధాని శ్రీ వి. పి. సింగ్‌కి స్వాగతం పలకడానికి వెళుతున్న ఎం.పి.ల్ని, ఎం.ఎల్.ఎల్ని అధికారుల్ని నిలిపిన ట్రాఫిక్ బంద్.

ప్రధానివద్దకు పోయే బృందాన్ని ఆపిన ట్రాఫిక్

విజయవాడ, మే 12 (నవవార్త) : ఒక లారీ డ్రైవర్‌పై పోలీసులు దురుసుగా ప్రవర్తించడంతో, శనివారం ఎనికేపాడు వద్ద గన్నవరం విమానాశ్రయంలో ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కి స్వాగతం పలకడంకోసం పాడావుడిగా వెళ్లే అధికారుల్ని, ఎం.పి.ల్ని, ఎం.ఎల్.ఏల్ని ట్రాఫిక్ బంద్‌తో నిలిపివేశారు.

విజయవాడ వైపు నుంచి వెళుతున్న ఒక లారీ డ్రైవర్ ఎదురుగా వస్తున్న మరో లారీ డ్రైవర్ని "రోడ్డు బాగుందా?" అని బండి ఆపి అడిగాడు. దీనికే వెనుక వస్తున్న పోలీసు వాహనంలో ఒక పోలీసు అధికారి ఆ డ్రైవర్ని క్రిందికి లాగి కొట్టి, మైలుదూరం జీపులో తీసుకెళ్లి వదిలివేశారు.

దీనితో కోపోద్రిక్తుడైన లారీ డ్రైవర్ మైలురూరం వెనక్కి నడిచివచ్చి ఎనికేపాడు సెంటర్ థియేటర్ వద్ద లారీని రోడ్డు కడ్డంగా పెట్టి, వెనుక వచ్చే అన్ని బండ్ల డ్రైవర్లకు పరిస్థితి చెప్పాడు. దానితో ఏకతాటిపై నిలిచి, డ్రైవర్లు ట్రాఫికంతా నిలిపివేసి పోలీస్ చర్యను ప్రతిఘటించారు.

9-30కు రానున్న ప్రధానిని కలుసుకోవడం కోసం బయలుదేరిన అధికార్లు, ఇతర ప్రముఖులు, చివరకు పోలీస్ ఉన్నత అధికార్లూ డ్రైవర్ని ఎంత బ్రతిమిలాడినా వినక, గంటసేపు ట్రాఫిక్ నిలిపివేశారు.

ప్రధానికి, ముఖ్యమంత్రికి స్వాగతం పలకడానికి బయలుదేరిన శాసనసభ్యురాలు శ్రీమతి రత్నకుమారి డ్రైవర్లకు నచ్చజెప్పి, సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో ట్రాఫిక్ మళ్ళీ కదిలింది. మరో అర్ధగంట ఇదే పరిస్థితి కొనసాగితే, ప్రధానిని కలుసుకునే అవకాశం అధికార్లకూ, అనేక మంది ప్రముఖులకూ దక్కేది కాదు.

ఎనికెపాడువద్ద 5వ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న కల్వర్ట్ ప్రారంభించి దాదాపు రెండునెలలు కావస్తుంది. అది పూర్తికాక పోవడంతో, డైవర్షన్ ఇరుగ్గా ఉండటంతో ఇలాంటి పరిస్థితి ఎదురౌతోంది.

వారం-వర్జ్యం

ఆదివారం

శ్రీ ప్రమోదనామ సం. వైశాఖ మాసం బహుళ తదియ: ఏ. 8-01 మూల: ఈ. 1-56; వర్జ్యం ఏ. 8-9 తెల్ల. 9-56 వరకు, రా. 12-09 తెల్ల. 1-56 వరకు.

ఓక్కవణం...

వ్యవసాయరంగానికి 508 కోట్ల నష్టం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 12 : రాష్ట్రంలో తుఫాను వల్ల వ్యవసాయ రంగానికి 508 కోట్ల 10 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాలు తెలుపుతున్నాయి.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎన్. జవార్తవరెడ్డి ఇవాళ ఇక్కడ రాజ్‌భవన్‌లో ప్రధాన మంత్రి శ్రీ వి. పి. సింగ్‌కు ఈ మేరకు ఒక నివేదిక సమర్పించారు.

176 వేల హెక్టార్లలో వరివంట దెబ్బతిన్నందున వాటి విలువ రు. 227.6 కోట్లు గుంటుందని అంచనా వేశారు. చిరుధాన్యాలకు రు. 49.65 కోట్ల నష్టం వాటిల్లింది. ఇతర పైర్లకు రు. 5 75 కోట్లు సంభవించినట్లు అంచనా.

పండ్లతోటలకు వాటిల్లిన నష్టం రు. 225 కోట్లు వుండగలదని ప్రాథమిక అంచనాలు తెలుపుతున్నాయి.

ప్రధాని అభినందన

హైదరాబాద్, మే 12 : కోస్తా జిల్లాలలో లోతట్టు ప్రాంతాల నుండి ప్రజలను తరలించడం వంటి 'సకాల చర్యలు' తీసుకున్నందుకు ప్రధాని శ్రీ వి.పి.సింగ్ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందించారు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో వ్యవహరించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా సకాలంలో సహాయం అందించిందని ఆయన విలేకర్లకు తెలిపారు.

తుఫాన్ ప్రాంతాలను పర్యటించి, గన్నవరం విమానాశ్రయానికొచ్చిన ప్రధాని శ్రీ వి. పి. సింగ్‌కు హార్దిక స్వాగతం లభించింది

టి.వి. సీరియల్ మహాభారత్ 3వ పేజీలో

ఏకాకైన పాకిస్తాన్

న్యూఢిల్లీ, మే 12 : కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ 'పశ్చిమాసియాలో కూడా' ఏకాకి అయిపోయిందని విదేశాంగ శాఖ మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ తెలిపారు.

'ఇరాన్ మినహా ఏ దేశమూ పాకిస్తాన్‌ను బలపర్చడం లేదు' అని ఆయన హిందీ 'సండే మెయిల్' పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.

ఇరాన్ పాకిస్తాన్‌ను ఎందుకు బలపరుస్తోందని ప్రశ్నించగా "అన్ని' దేశాలకు కొన్ని అంతరంగికి వత్తిళ్లు, తప్పనిసరి పరిస్థితులు ఉంటాయి" అని శ్రీ గుజ్రాల్ అన్నారు. అయితే న్యూయార్క్‌లో ఇటీవల తాను ఇరాన్ విదేశాంగమంత్రిని కలుసుకున్నప్పుడు మైత్రిని మూటించే వాతావరణం కనిపించిందని ఆయన తెలిపారు.

కాశ్మీర్, పంజాబ్‌ల విషయంలో తక్కువ ఖర్చుతో తన లక్ష్యాన్ని సాధించడానికి పాకిస్తాన్ 'స్వల్ప వ్యయ యుద్ధాన్ని' ప్రారంభించిందని ఆయన 'సండే మెయిల్' సంపాదకునికి తెలిపారు.

దేశంలో లౌకిక విధానాన్ని దెబ్బతీయడమే పాకిస్తాన్ లక్ష్యమని, కాబట్టి ఈ దాడిని ఎదిరించడానికి అన్ని జాతులవారు మరింత సన్నిహితమై ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించుకోవాలని ఆయన తెలిపారు.

గత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ, ప్రస్తుత ప్రధాని శ్రీ వి. పి. సింగ్‌ల పని విధానాల్లో వ్యత్యాసాలపై ప్రస్తావించమని అడగ్గా తాను వ్యక్తిగత పోలికలు తీసుకురాదల్చుకోలేదని ఆయన తెలిపారు.

విదేశీ విధానం ఇప్పుడు విదేశాంగ మంత్రిత్వ శాఖలో రూపొందుతోందని, ప్రధాని కార్యాలయంలో కాదని శ్రీ గుజ్రాల్ తెలిపారు.

అమెరికాబెదిరింపులకు భారత్ తలవంచదు

న్యూయార్క్, మే 12 : భారత దేశం బెదరింపులకు తలవొగ్గి అమెరికాతో చర్చలు జరుపదనీ, అయినప్పటికీ ఉభయ దేశాల అధికారులు మామూలు వివరణలతో సమావేశం జరుపుతారని భారత్ ఆర్థికమంత్రి శ్రీ మధుదండావతే శుక్రవారం రాత్రి యిక్కడ పేర్కొన్నారు.

వాషింగ్టన్‌లో జరిగిన ప్రపంచ బ్యాంక్ సమావేశాలకు హాజరైన అనంతరం ఆయన భారత్ తిరిగి వెళ్తూ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. అవినీతి ధోరణిలో వర్తకాన్ని నిర్వహిస్తుందనే ఆరోపణతో భారత్‌ను 'హిట్ లిస్ట్'లో చేర్చేందుకు అమెరికా చేస్తున్న యత్నాలపై ప్రతిస్పందిస్తూ శ్రీ దండావతే పైవిధంగా పేర్కొన్నారు.

భారత్‌పై 'సూపర్ 301' ప్రయోగించటానికి బుష్ ప్రభుత్వం చేస్తున్న యత్నాలకు అమెరికా కాంగ్రెస్ తనం తటంతానుగా మద్దతు ఇస్తుందని ఊహించటం తప్ప అని ఆయన పేర్కొన్నారు.

ఈ సమస్య తేలేవరకు తమకు సహకరించవలసిందిగా అమెరికాలోని భారత్ ఉత్పాదకాల దిగుమతిదారులను శ్రీ దండావతే కోరారు. ఈ వ్యవహారంలో దేశప్రతిష్ఠ బలానర్థ సాధక వాణిజ్య వ్యవస్థకు కట్టుబడివుండటం మొదలైన విషయాలు ఇమిడి వున్నాయన్నారు.

ఉభయ దేశాల సంబంధాలకు సంబంధించి తలయెత్తే ఏ వివాదం పైన అయినా అమెరికాతో చర్చలు జరపాలని భారత్ ఎల్లప్పుడూ కోరుకుంటుందని, అంతేగాని, బెదరింపులకు లోబడి మాత్రం కాదని శ్రీ దండావతే అన్నారు. జూన్ మధ్య కాలానికి పరిస్థితి స్పష్టం కాగలదని భావిస్తున్నామన్నారు.

బహుళ జాతి సంస్థల పెట్టుబడి దారులపై భారత ప్రభుత్వ విధానాలను గురించి విలేకరులు ప్రశ్నించగా అంతర్జాతీయ పెట్టుబడి వాతావరణానికి అంతరాయం కల్గించే ఉద్దేశం తమకు లేదన్నారు. యూనియన్ కార్బైడ్ విషయమై సుప్రీంకోర్టు ఉత్తర్వులను గురించి ప్రశ్నించగా కొన్ని అంశాలపై తిరిగి సమీక్ష జరపాలని తమ ప్రభుత్వం కోరిందన్నారు. కాశ్మీర్, పాక్ సంఘటనలతోనవో విస్తృతమైన అంశాలపై విలేకరులు శ్రీ దండావతేను ప్రశ్నలతో ముంచెత్తారు.

రష్యాతో సమస్య

రూపాయి-రూబుల్ వాణిజ్యంపై భారత్-రష్యాల మధ్య ఒక విధమైన సమస్య తలెత్తినట్లు శ్రీ దండావతే సూచనప్రాయంగా తెలిపారు. అంతకు మించి వివరించేందుకు ఆయన నిరాకరించారు.

విశాఖవైపు రైళ్లు రద్దు

విశాఖపట్నం, మే 12 : తుఫాను వల్ల అనకాపల్లి, సామర్లకోట మధ్య రైలు పట్టాలు దెబ్బతినడంతో విశాఖపట్నం మీదుగా వెళ్లే ఎక్స్‌ప్రెస్, పాసింజరు రైళ్ల రాకపోకలను శనివారం కూడా రద్దుచేశారు.

మద్రాసు-హౌరా మెయిల్, కోరమండల్ ఎక్స్‌ప్రెస్, బొకారో-మద్రాసు ఎక్స్‌ప్రెస్, గుంటూరు - విశాఖపట్నం సింహాద్రి ఎక్స్‌ప్రెస్, రైళ్లను రద్దుచేశారు. ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును విశాఖపట్నం, హౌరాల మధ్య నడుపుతున్నారని, ఇక్కడ రైల్వేవర్గాలు శనివారం తెలియజేశాయి. తిరుపతి-విశాఖపట్నం తిరుమల ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం- కాకినాడ పాసింజరు, విశాఖపట్నం-విజయవాడ పాసింజరు రైళ్లను కూడా రద్దు చేశారని ఆ వరలాలు తెలిపాయి.

ఊరేగింపు వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : రాష్ట్రంలోని కోస్తా ప్రాంతంలో సంభవించిన పెనుతుపాను దృష్టిలో పెట్టుకుని రేపు నెల 14న సిద్ధపేటలో జరిపతలపెట్టిన ఊరేగింపును రద్దు చేసుకున్నట్లు 'ప్రజా ఉద్యమ సంరక్షణ పోరాట సమితి' కన్వీనర్ శ్రీ ఎన్.వి. కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గల ఈ సమితి విభాగాలవారు బాధితులకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

వాణిజ్య మండలి అధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : రాష్ట్రంలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలోని బాధితులకు తగిన సౌకర్యాలను అందజేయాలని ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు శ్రీ శాస్త్రి రాష్ట్రంలోని వివిధ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ యువజన సంఘాలను కోరారు.

తుఫాన్‌వల్ల సర్వం కోల్పోయిన వారికి మానవతా దృక్పథంతో సహాయ సహకారాలను అందజేయాలని ఆయన కోరారు.

ఎస్.బి.హెచ్. 5 లక్షల విరాళం

హైదరాబాద్, మే 12 : తుఫాన్ వల్ల కోస్తా జిల్లాలలో దెబ్బతిన్న ప్రాంతాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఐదు లక్షల రూపాయలను ప్రధాన మంత్రి సహాయనిధికి బ్యాంకు వైస్ చైర్మన్ శ్రీ భట్టాచార్య అందజేశారు.

రాష్ట్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అన్ని బ్రాంచీలలో కూడా తుఫాన్ బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఆదేశించడం జరిగిందని ఎస్.బి.హెచ్. విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

తమిళ ముఖ్యమంత్రి నిధికి చెన్నారెడ్డి రు.10లక్షలు విరాళం

హైదరాబాద్, మే 12 : తమిళనాడులో తుఫాను దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి తమిళనాడు ముఖ్యమంత్రి సహాయనిధికి రు. 10 లక్షలు విరాళాన్ని ప్రకటించారు.

ఈ మేరకు ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధికి ఒక లేఖ రాస్తూ రాష్ట్రంలో సంభవించిన తుఫాను వల్ల విషాద వాతావరణం ఏర్పడినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు కర్తవ్యంగా 10 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లాలో ముగ్గురి మృతి

నెల్లూరు, మే 12 [నవవార్త] : తుఫాను కారణంగా వీచిన ఈదురుగాలులకు ముగ్గురు మరణించినట్లు అధికారిక ప్రకటనలో అధికారులు వెల్లడించారు. నెల్లూరు జిల్లాలోని కొడవలూరు మండల పరిధిలో గల కొత్తవంగల్లు గ్రామంలో ఎ. భాగ్యమ్మ, విడవలూరు పరిధిలో గల లక్ష్మీపురంలో ఆర్. కన్నయ్య తుఫాన్ కారణంగా మృతి చెందినట్లు జాయింట్ కలెక్టర్ శ్రీమతి ప్రీతినుధాన్ తెలిపారు. అలాగే కావలి మండల పరిధిలో గల చెన్నాయిపాళెం గ్రామానికి చెందిన కాటంగారి రమణయ్య (25) అనే యువకుడు తుఫాన్ ముందు రోజు 7వ తేదీ చేపలవేటకు పోయి తుఫాను కారణంగా సముద్రంలో మరణించి శుక్రవారం శవమై ఒడ్డుకు కొట్టుకొని వచ్చాడు. కావలి ఎం. ఆర్.ఓ., పోలీసు అధికారులు శవ పంచాయితీ జరిపి తుఫాను మృతిగా ధృవీకరించారు.

తుఫాను తాకిడికి గురైన కోస్తా ప్రాంతాల పర్యటనకు బయలుదేరివెళ్లి వాతావరణం అనుకూలించక అర్ధాంతరంగా తిరిగి వచ్చిన పాలకపక్ష ప్రతిపక్ష నాయకులు చిత్రంలో ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి. మంత్రులు శ్రీ రోశయ్య, జనార్దన్‌రెడ్డి, శ్రీ హన్మంతరావు, గీతారెడ్డి కాంగ్రెస్ నాయకుడు శ్రీ శశిధర్‌రెడ్డి, ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు ఎన్.టి.రామారావు, విద్యాసాగరరావు, ఓంకార్ తదితరులు వున్నారు.

దూకుతున్న రాములేరు

హనుమాన్ జంక్షన్, మే 12 [నవవార్త] : పెను తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలలో ఏర్పడ్డ వరద నీరు "రాములేరు" ద్వారా పొంగిపొర్లుతూ హనుమాన్ జంక్షన్ ప్రాంత ప్రజలను భయభ్రాంతుల్ని చేస్తోంది. ఏలూరు-విజయవాడ వాహనాలు రాకపోకలు పూర్తిగా స్థంభించిపోయాయి.

పెను తుఫాన్ తాకిడి నుండి బయటపడ్డాముర్రే అనుకుని పూరలు చెందుతున్న జంక్షన్ ప్రాంత ప్రజల్లో రాములేరు పొంగుతుంది అన్న సమాచారం తెలియటంతో వారి పరిస్థితి అగమ్యగోచరం అయినది. తాళ్ళమూడి, అప్పనపీడు, ఏవూరు హరిజనవాడ, రామన్నగూడెం, ఓగిరాల, అరిపిరాల, కురిపిరాల ఇంకా దిగువన వున్న గ్రామాల ప్రజలకు మెరక ప్రాంతాలకు చేరుకుంటున్నారు. హనుమాన్ జంక్షన్, నూజివీడు రోడ్డు నందు గల నూతన మండల భవన నిర్మాణ సముదాయం ఆవరణలో కాపురాలు వుంటున్న యువజన కూలీ అభ్యుదయ సంఘం కాలనీ వారు సుమారు 150 కుటుంబాల వారు ఈ పెను తుఫాను వల్ల పూర్తిగా నిరాశ్రయులయ్యారు. దాంతో కొత్తగా నిర్మాణం అవుతున్న మండల కార్యాలయంలో తలదాచుకున్నారు.

నిరాశ్రయులుగా వున్న 300 మందికి తక్షణ పునరావాసంక్రింద బాపులపాడు (జంక్షన్) మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అవిరినేని లక్ష్మీనారాయణరావు (బాబు) భోజన ఏర్పాట్లు చేసినట్లు యువజన కూలీ అభ్యుదయ సంఘ అధ్యక్షులు శ్రీ షేక్ సుభాని విలేకర్లకు తెలియజేశారు.

ఈ కాలనీలో 150 ఇళ్లు పూర్తిగా నేల మట్టం అయినాయి. జంక్షన్ ఏరియాలో దాదాపు 1000 పూరి గుడిసెలు పెనుగాలులకు నేలమట్టం అయినాయి. ఇంకా పూర్తి వివరాలు అందవలసి వున్నది.

బాపులపాడు (జంక్షన్) మండలంలోని రామన్నగూడెం, కాకులపాడు, దంటుగుంట్ల, రంగయ్యప్పరావుపేట, అరుగొలను, ఓగిరాల, తిప్పనగుంట, కానుమోలు అరిపిరాల, కురిపిరాల గ్రామాలు లోతట్టు ఏరియా అవటం వల్ల ఆయా గ్రామాల్లోకి వరదనీరు పొంగిపొరలుతున్నది. ముందు జాగ్రత్త చర్యగా మండల రెవిన్యూ అధికారులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. పిదవల్లి సమీపాన గల 'ముందు అడుగు' కోళ్ళఫారాలు పూర్తిగా దెబ్బతిని కోళ్ళు చనిపోయాయి అని కోళ్ళఫారం యజమాని శ్రీ కైలా సంజీవరావు తెలిపారు.

రంగయ్యప్పరావుపేట గ్రామంలో దాదాపు 100 గొర్రెలు 5 గేదెలు తుఫాన్ ప్రభావం వల్ల చనిపోయాయని ఆ గ్రామ సర్పంచ్ వేజండ్ల లక్ష్మణస్వామి తెలిపారు. అంతేగాక 40 పూరి గుడిసెలు నేలమట్టం అయినాయి.

దంటుగుంట్ల గ్రామంలో త్రాగే నీరు కలుషితం అవటం వల్ల ఆ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణ చర్యగా త్రాగేనీరుని టాంకర్ల ద్వారా సప్లయి చేయాలని ఆ గ్రామ సర్పంచ్ శ్రీ యజ్ఞవరపు అప్పారావు రెవిన్యూ అధికారులను కోరుతున్నారు.

ఆరుగొలనుండి జంక్షన్‌కు వచ్చే మార్గము మధ్యలో తుఫాన్ వల్ల దాదాపు 15 ఆవులు చనిపోయి వున్నాయి.

గురువారం సాయంత్రం, శుక్రవారం ఉదయం నూజివీడు శాసనసభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావు రెవిన్యూ సిబ్బందితో బాపులపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అవిరినేని ఆక్రీ నారాయణరావు (బాబు) బాపులపాడు (జంక్షన్) సర్పంచ్ డా. దుట్టా రామచంద్రరావు సహకారంతో తుఫాన్ ముంపుకు గురి అయిన పలు ప్రాంతాలను సందర్శించి నష్టపోయినవారికి సహాయ పునరావాసం ఏర్పాటు చేస్తున్నారు.

శుక్రవారం ఉదయం నుండి బొమ్ములూరు సమీపంలో గల "రాములేరు" సముద్రం వలే పొంగిపొర్లుతూ ఏలూరు-విజయవాడ జాతీయ రహదారిపై 5 అడుగులకు మించిన ఎత్తులో నీరు ప్రవహిస్తూ వాహనాల రాకపోకలకు పూర్తిగా ఆటంకం ఏర్పడింది. బస్సుల్లో ప్రయాణం చేసే ప్రయాణీకులు చేసేదిలేక జంక్షన్ సమీపంలో గల నూజివీడు రైల్వే స్టేషన్‌కి చేరుకుంటున్నారు.

ఈ ప్రాంతంలో పంట నష్టం అధికంగా వుండవచ్చని యం.ఆర్.ఓ. శ్రీ సత్యనారాయణ తెలిపారు.

రాములేరు వరదనీరు అప్పనపీడుగ్రామంలోని గృహాలను ముంచివేసిన దృశ్యం.

సహాయ చర్యలపట్ల బి.జె.పి. అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : కోస్తా ఆంధ్రాలో సంభవించిన పెనుతుపాను వల్ల నష్టపోయిన బాధితులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న సహాయక కార్యక్రమాల పట్ల రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర బి.జె. పి. అధ్యక్షుడు శ్రీ జి. కృష్ణారెడ్డి తమ అసంతృప్తిని వ్యక్తం చేసారు.

ఈ సహాయక చర్యలను మరింత ఉధృతం చేయాలనీ రాజకీయాలకు అతీతంగా ప్రస్తుత దుర్భర పరిస్థితి నుంచి ప్రజల నాదుకోవడానికి అన్ని వర్గాలూ ముందుకు రావాలనీ వారు కోరారు. బాధితులకు ఆహారం, వసతి ఆరోగ్యం లాంటి ముఖ్య విషయాలలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని వారు కోరారు.

అధిక ధరలపై 16న ప్రదర్శన

విజయవాడ, మే 12 (నవవార్త): మే 16వ తేదీన అధికధరలకు నిరసనగా జరుగుతూన్న ప్రదర్శనలు, ఊరేగింపులలో వ్యవసాయ కార్మికులు పాల్గొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. మే 19న హోచిమిన్ శతజయంతిని, సుందరయ్య వర్ధంతిని జరిపాలని సమావేశం తీర్మానించింది. జూన్ మొదటివారంలో హైదరాబాద్‌లో జరగనున్న ప్రతా ప్రదర్శనలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా సమావేశం కోరింది. శ్రీ మల్లు వెంకట నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సి.పి.ఎం. రాష్ట్ర కార్యదర్శి శ్రీ లావు భాలగంగాధరరావు, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై ప్రసంగించారు. కార్యదర్శి నివేదిక శ్రీ పాటూరు రామయ్య సమర్పించారు.

మృతులకుటుంబాలకు పి.సి.సి. సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12: తుఫాను సంభవించిన ప్రాంతాలలో మరణించిన కుటుంబాలకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది.

శుక్రవారం మధ్యాహ్నం పి.సి.సి. కార్యాలయంలో కార్యదర్శి శ్రీ మర్రి శశిధర్‌రెడ్డి ఎత్తిరా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిబ్బంది, సంస్థలు, వస్తువులు, మనుషులు, పశువులు, సమస్త సేకరించి సహాయ సమితికి పంపించాలని అయన విజ్ఞప్తి చేశారు.

కేంద్ర సాయం32కోట్లు

(1వ పేజీ తరువాయి)

వాటినుండి ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వ వర్యలు మాత్రమే చాలవని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని శ్రీ సింగ్ విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛంద సంస్థలు కష్టాలలోవున్న ప్రజలకు మందులు, వస్త్రాలు వంటివి విరాళంగా యివ్వాలని ఆయన కోరారు. విజయవాడలో ఇంజినీరింగ్ విద్యార్థులు పునరావాస కార్యక్రమాలలో పాల్గొనటానికి ముందుకు వచ్చినందుకు ప్రధాన మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని గానే కాక ఒక పౌరునిగా తిరిగి వారం లేక 10 రోజులలో రాష్ట్రానికి వచ్చి తుఫాన్ బాధితులను పరామర్శిస్తామని శ్రీ సింగ్ అన్నారు.

తుఫాన్‌వల్ల జరిగిన నష్టాన్ని అప్పుడే మదింపు చేయటం సాధ్యంకాదని ఒక ప్రశ్నకు జవాబుగా ప్రధాని చెప్పారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ రానవసరంలేకుండానే తమ ప్రభుత్వం సహాయం అందజేస్తుంగనని, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో ఆటలు ఆడదని ప్రధాని స్పష్టంచేశారు.

వేరొక ప్రశ్నకు ప్రధాని జవాబు చెబుతూ ఎవరి ప్రోద్బలంతోను తామిక్కడకు రాలేదనీ, తాము వద్దామని అనుకుంటుండగానే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆహ్వానం కూడా వచ్చిందని అన్నారు.

ప్రజలు సంఘసేవ చేయాలనే

తుఫాను బాధితులకి ఖమ్మం జడ్.పి.పి. ప్రగాఢ సానుభూతి

ఖమ్మం, మే 11 (నవవార్త): కోస్తా ప్రాంతంలో సంభవించిన పెను తుఫానులో మరణించిన వారికి, అస్తులు కోల్పోయినవారికి ఖమ్మం జిల్లా జిల్లా పరిషత్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసింది. నేడు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగానే అధ్యక్షులు శ్రీ కాశయ్య తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఆప్కో పాలక వర్గం రద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : ఆప్కో పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చేనేత, జౌళి శాఖ కమీషనర్‌ను ఆప్కో సర్పర్సన్-ఇన్-ఛార్జిగా ప్రభుత్వం నియమించింది. 90 రోజులలోగా కొత్తపాలకవర్గాన్ని ఎన్నుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎన్నికైన సంఘం లేనందున సంస్థ వ్యవహారాల నిర్వహణకు పర్సన్-ఇన్- ఛార్జిని నియమించారు.

దినఫలం

ఆదివారం 13-5-1990

గంటల పంచాంగం

శ్రీ ప్రమోదినామ సం. వైశాఖ మాసం, శు. తదియ, ఆదివారం.

1990వ సం. మే 13, ఆదివారం, ఆది: శు. తదియ: ప. 8-01 మూల: రా. 1-56. వర్జ్యం: ప. 8-09 మొదలు 9-56

1990వ సం. మే 14, సోమవారం, సోమ: శు. చవితి: ప. 10-01, పూ.షా: రా. 4-17. వర్జ్యం: ప. 12-28 మొదలు 2-14 వరకు.

మేషం : రాజకీయంగా మేలు. మాటకు విలువ పెరుగుతుంది. చాలా దూరప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యం, ఎందు మిత్ర సమాగమ.

వృషభం : ఎందుమిత్ర సమాగం. శుభ కార్యానుకూలం. బహుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యం. యత్న కార్యసిద్ధి, ధనాగమనం.

మిధునం : నష్ట విదాలా మేలైన దినం. ఏదిమందిలో ప్రసిద్ధి, రాజకీయంగా అనుకూలం. ఇతరుల పొరపాటాదాలు రావచ్చు, గ్రహించాలి. శుభదాయకం, సభాగౌరవం.

కర్కాటకం : రాజకీయ వాదులకు మేలైనది. వ్యాపార రీత్యా జాగరూకత అవసరం. సభా మర్యాదకు లోకరం. విద్యావేత్తల, ధనవంతుల సహాయమున్నది.

సింహం : రాజకీయంగా అనుకూల దినం. మిత్ర సహాయమున్నది. చిత్తరంగాన ప్రసిద్ధి కొంచెము, ఉదాయవృద్ధి.

కన్య : ఎందుకాల మిత్రులు చేరుతారు. పూర్వ వస్తు సేకరణకు అస్కారం. శుభదాయక దినం. కార్యసిద్ధికు అస్కారం. విద్యావేత్తల సహకారం.

తుల : ధనలాభం, బుద్ధి కార్యసిద్ధి, పూర్వ వస్తు సేకరణకు అస్కారం, వస్త్రాభరణ రీత్యా మేలైన దినం. 'కోర్టు' వ్యవహారం జయమవుతుంది జాగ్రత్తలుండి.

వృశ్చికం : దగ్ధ లాభం. వ్యాపారాభివృద్ధి. విద్యాలాభం. పూర్వ వస్తు సేకరణకు అస్కారం. రాజకీయ వర్గ సహకారం, గ్రహించాలి.

ధనుస్సు : ధనలోపం లేదు. వ్యాపార రీత్యా ఎందుకాలత, ఎందుమిత్ర సమాగమం. వస్త్రాభరణ రీత్యా మేలైన దినం. ఎందుమిత్రులు ఇంటికి రాగలరు.

మకరం : దూర ఎందువులు రానున్నాయి. శుభ కార్య ప్రస్తావనలుంటాయి. విద్యావేత్తల సహాయం, దూర ప్రయాణాలుంటాయి.

కుంభం : వ్యాపార రీత్యా జాగరూకత అవసరం. ప్రభుత్వ కోపానికి గురికాకుండ దగ్గ లోపం లేదు.

మీనం : చిత్త రంగాసుకూలత, వ్యాపారలాభం, బుద్ధికార్యసిద్ధి, మిత్ర సమాగమం, సుఖశాంతులు పూర్వ వస్తు సేకరణ.

-విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

ప్రధానికి ఘనస్వాగతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : కోస్తా జిల్లాలలో తుఫాను, భారీ వర్షాలకు గురైన ప్రాంతాలను విమానం నుంచి సందర్శించడానికి వచ్చిన ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్‌కు రంగోజీ బేగంపేట విమానాశ్రయంలో అఖండ స్వాగతం లభించింది.

బేగంపేటవిమానాశ్రయంలో ప్రధాని దంపతులకు రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ దంపతులు, ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, జాతీయ ప్రెంట్ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి.రామారావు, కేంద్ర సమాచార సహకార మంత్రి శ్రీ పి. ఉపేంద్ర, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె.రోశయ్య, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎన్.జనార్దనరెడ్డి, పంచాయితీరాజ్ మంత్రి శ్రీ ఆర్.వెంగారెడ్డి, సహకార మంత్రి శ్రీ జె.సి.దివాకరరెడ్డి, కార్మిక మంత్రి శ్రీ జె.చిత్తరంజన్‌దాస్, సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి గీతారెడ్డి, మహిళా సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి పి. శమంతకమణి, జనతాదల్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి, రాష్ట్ర జనతాదల్ అధ్యక్షుడు శ్రీ పి. బాబుల్‌రెడ్డి, శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎమ్.రఘుమారెడ్డి, తెలుగుదేశం పార్టీ విదాన పరిషత్ సభ్యుడు శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు, తె.దే. కార్యదర్శులు శ్రీయుతులు గాలిముద్దుకృష్ణమనాయుడు, పి.ఇంద్రారెడ్డి, పలువురు తెలుగుదేశం ఎమ్.ఎల్.ఏ.లు, మాజీ లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత లోక్‌సభ సభ్యులు ప్రధాని దంపతులకు స్వాగతం పలికారు.

పొంగులెత్తి నవాగులు

ఏలూరు, మే 12 : పశ్చిమ గోదావరి జిల్లాలో తుఫాను దీబత్సావనికి, భారీ వర్షాలకు డ్రెయిన్లు, వాగులు పొంగి పొర్లుతున్నాయి.

గొంతేరు, నక్కల కాల్వ, కొవ్వాడ కాలువ, రాళ్లమడుగు, ఎర్రకాలువ పొంగి పారలుతున్నాయి.

ఏలూరు వద్ద తమ్మిలేరు నీటి మట్టం గంట గంటకు పెరుగుతుండడంతో అక్కడి ప్రజలు భయభ్రాంతులౌతున్నారు.

గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఇంతవరకూ పశ్చిమ గోదావరి జిల్లాలో ఎనిమిది మంది మరణించారు.

కొల్లేరులంక గ్రామమైన కలకుదురులో ఒక ఇంటిలో గోడకూలి పది సంవత్సరాలు బాలికలిద్దరు మృతి చెందారు.

ఇంతవరకూ 21 కోళ్ల రూపాయల నష్టం సంభవించిందని జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎర్రా నారాయణస్వామి తెలిపారు. (వి).

ప్రకటన

4-6 నెలలోకాయకూరగాయ మరుగుజ్జారకం మొలగడెట్టు విత్తనం లభించును.సంప్రదించండి.
The Agro-Hortic Farm, 93A
Keelashanmugapuram North
Tuticorin-628002

ఏజెంట్లు కావలెను

మాసిల్క్ & కాటన్ కార్పెట్లకు,బెడ్‌షీట్లు,పరదాలకుఆర్డర్లు బుక్ చేయుటకుఏజెంట్లుకావలెను.మంచి కమిషన్,లోనను,బహుమతులు.ఉచితశాంపిల్సు,
SRI SANTHA CARPET WORKS.
BHAVANI.638301.

దక్షిణ మధ్య రైల్వే

టెండర్లకుబహిరంగపిలుపు

టెండరునోటీసు

C.W /148/W.V/4379. తేది:26-4-90.

ఈ క్రిందివనులకు బహిరంగ వద్దతిపైన ఓపెన్ టెండర్లు పిలువేసిన కవర్లలో 6-6-90 నాడు మ.1-00గం. వరకు అనుభవమున్న కాంట్రాక్టర్లనుండి ఈ క్రింది సంకతంధారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పనివివరణ	సుమారు విలువ రూ.	చెల్లించవలసిన ధరావత్తుసొమ్ము రూ.
1.	Manikgarh-Gadchandur Section-Supplying and leading 50mm gauge Stone Ballast between Km 0.00 to 16 12 between Manikgarh-Pandarpouni Stations 9520 m3.	15 23,200/-	20,000/-
2.	Manikgarh-Gadchandur Section-Supplying. Stacking and leading 50mm. gauge stone ballast between Km. 16 12 to 27.86 between Panderpouni Gadchandur Stations 9995 M3	15,99,200/-	20,000/-

గమనిక: ప్రతిపాటం దేనికదే ఒక విడిపాటం.

1. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంనుండి పొందిన నర్లితపారములోనే ఉండవలెను. ప్రతిటెండరునకు రూ. 265-15 టిఫ్/డివిజనల్ క్యాషియర్(సే) దక్షిణమధ్యరైల్వే సికింద్రాబాద్ వారికిగాని లేదా ఏ స్టేషన్ మాస్టర్‌కైనా చెల్లించి ఆ మీదట పొందిన ఒరిజినల్ నగదు రసీదును ఈ కార్యాలయంనందు అందజేయవలెను. ఈ కార్యాలయంనందు నిరామరి చెల్లింపులు అంగీకరించబడవు. ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదు. టెండరుదారు టెండరు చేయు సమయంలో మూడు సీసాల కంకర నమూనాను పొందువరకవలెను.
2. దరావత్తుసొమ్ము జతపరచని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును.
3. అభ్యర్థించిన టెండరుపారాలు 4-6-90 నాటి వరకు అందుకోబడును. టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో 6-6-90నాడు మ.3-00 గంటల వరకు తెరవబడును. టెండరుదార్లు టెండర్లు తెరుచు సమయంలో హాజరుకాదలచిన పక్షంలో హాజరు కావచ్చును.
4. ఏ కారణంచేతనైనా టెండర్లు తెరువబడినము సెలవుద

ఆర్టీసిసిబ్బంది దురుసుతనం

పొందూరు, మే 12 [నవవార్త] : రాజాంనుంచి పొందూరు మీదుగా శ్రీకాకుళం వెళ్లే ఆర్టీసి బస్సు (నెం. ఎ.పి. జడ్. 7597)లో కండక్టర్, డ్రైవర్ విధి నిర్వహణలో అనుచితంగా ప్రవర్తించి, ప్రయాణీకులకు ఇబ్బంది కలిగించిన సంఘటన ఒకటి తెలియవచ్చింది.

గతవారం ఇక్కడకు సమీపంలో వున్న పాల ఇండ్యాం స్టేజి వద్ద ఎంతో సేపటినుంచి బస్సు కోసం వేచి వుండగా మధ్యరాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో రాజాం నుంచి శ్రీకాకుళం వెళ్లే ఆర్టీసి బస్సు ఎట్టకేలకు వచ్చింది. ఆపమని చేతులెత్తి కేకలు వేసారు. అయినా బస్సును ఆపకుండా ఎగతాళి చేసే విధంగా ముందుకు పోనిచ్చారు.

ఆ సిమ్మట వచ్చిన మరో బస్సును ఎట్టకేలకు ఎక్కారు. ఈ లోగా ఆపకుండా ముందుకు దూసుకుపోయిన బస్సును పొందూరు రైల్వే లెవిల్ క్రాసింగ్ వద్ద నిలిచిపోవడంతో, రైల్వే గేటు దాటిన తరువాత రెండు బస్సులు ఒకేసారి పొందూరు స్టాండుకు చేరాయి.

రెండో బస్సులో వచ్చిన ప్రయాణం బాధితులు, మొదటి బస్సు సిబ్బందిని బస్సును ఎందుకు ఆపలేదని నిలదీసారు. ఏర్యాదు వున్నకాన్ని ఇమ్మని ప్రయాణీకులు అడిగినా శ్రీకాకుళం డివిజనల్ మేనేజర్‌కు ఏర్యాదు చేసుకోండని నిర్లక్ష్యంగా జవాబిచ్చారని ప్రయాణీకులు తెలిపారు. ప్రయాణీకులు, సిబ్బంది పరస్పరం దూషించుకున్నారు. వెనుకనుంచి వచ్చిన బస్సు డ్రైవర్ కలుగజేసుకొని ఏదో తప్పయిపోయిందని, నర్దిచెప్పటంతో ప్రయాణీకులు తమ దారిన వెళ్లారు.

అయితే ప్రయాణీకులకు ఇబ్బంది కలిగించిన ఆ బస్సు రాపాక జంక్షన్ వరకు వెళ్లిన తరువాత తిరిగి పొందూరు స్టాండుకు వచ్చింది. అక్కడ వున్న బాధిత ప్రయాణీకులను దుర్భాషలాడి, ఛాలెంజి విసిరి బస్సును తిరిగి శ్రీకాకుళం వైపు మళ్లించినట్టు స్థానికులు చెప్పారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుని నిరసన

ఈ సంఘటన వల్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి.హెచ్ వరలాలనాయుడు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. ప్రయాణీకులకు ఇబ్బంది కలిగించిన సిబ్బందిని గట్టిగా మందలించి, ఈ తరహా సంఘటన పునరావృతం కాకుండా శ్రీకాకుళం ఆర్టీసి అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

రైతాంగాన్ని దెబ్బ తీసిన తుఫాను

అద్దంకి, మే 12 (నవవార్త) : అద్దంకి మండలం, కొరిశపాడు మండలాలలో తుఫాను తాకిడి వల్ల ఎంతో మంది నిరాశ్రయులైనారు. మండలంలోని ఎన్నో పూరిగుడిసెలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. వీచిన పెనుగాలులు మూలంగా టెలిఫోన్ తీగలు, కరెంట్ తీగలు రోడ్డుమీద అస్తవ్యస్తంగా పడివున్నాయి. తుఫాను భీభత్సం మూలంగా సుమారు రు. 20 లక్షలు నష్టం వాటిల్లినట్లు తెలిసింది. రైతాంగం పరిస్థితి చెప్పనవసరంలేదు. చేతికి వచ్చిన పంటను చూసి ఆనందించే సమయంలో ఈ తుఫాన్ వారి ఆశలను అడియాసలు చేసింది. దీని దెబ్బకు ఆర్థికంగా కోలుకొనే పరిస్థితి లేకుండా చేసింది.

ఇంత జరిగినా మండల రెవెన్యూ అధికారులు తుఫాను దెబ్బకు భయపడి బయటకు రాలేదు. అధికారులే ఇలా భయపడి రాకపోతే మా పరిస్థితి ఎవరు పట్టించుకుంటారని బాధితులు విచారం వ్యక్తం చేశారు. అధికారులు తుఫాను ముందు జాగ్రత్త చర్యలు కూడా చేపట్టలేదని బాధితులు తెలిపారు. రోడ్లు అన్నీ నీటితో మునిగిఉన్నందున బస్సు రాకపోకలు ఆగిపోయాయి. స్థానిక ఎం.ఎల్. ఏ. శ్రీ జాగర్లమూడి రామమనావు బాధితులను పరామర్శించారు. ఈ ప్రాంతంలో ఎంత నష్టం వాటిల్లిందో అంచనా వేయాలని అధికారులను అదేశించారు. బాధితులు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.

జయద్రథుని వధ : నెరవేరిన పార్థుని ప్రతిజ్ఞ

సూర్యఘటనానుడు సంగ్రామ రంగంలో ఉన్న ఇద్దరు యోధుల్ని అయోమయంలో పడవేశాడు. వారిలో ఒకరు కురుక్షేత్ర సంగ్రామానికి మూల పరుషుని వంటివాడు అర్జునుడు కాగా మరొక వ్యక్తి పాపకర్మలకు ప్రతీకవంటివాడు జయద్రథుడు.

ఇద్దరి దృష్టి సూర్యునిమీదే ఉంది. వీరిరువురి దృక్పథంలోనూ భేదం ఉంది. ఒకరు త్వరగా సూర్యాస్తమయం కావాలని కోరుకుంటే మరొకరికి సూర్యాస్తమయలోగా ప్రత్యర్థిని ఎలా చంపాలా అనేదానిమీదే దృష్టి కేంద్రీకృతమై ఉంది.

ధృతరాష్ట్రుడు మాత్రం జయద్రథుడు చావకూడదని భావిస్తూ ఉన్నాడు. జయద్రథుడు మరణించకపోతే అర్జునుని ఆత్మాహుతి జరగుతుంది. అపుడు విజయం తన కొడుకులకే లభిస్తుందని ఆ పుట్టిందుడు ఆలోచిస్తూ ఉన్నాడు.

****

యుద్ధచూమిలో యుధిష్ఠిరుడు కలవరపడుతూ ఉన్నాడు. ద్రోణుని దాటికి సాత్యకి మొదలయిన మహావీరులు నిలవలేకపోతున్నారు. సర్వసైన్యాధిపతి ధృష్టద్యుమ్నుని పరిస్థితి కూడా అంతకంటే మెరుగ్గా లేదు. దర్మరాజు రక్షణ భీముడు మొదలయినవారికి అగ్నిపరీక్ష అయింది. సమీపంలో అర్జునుని జాడ లేదు.

అర్జునుని రక్షణకు వెళ్లమని భీముని ఆదేశిస్తాడు ధర్మరాజు. కాని భీముడు అందుకు తిరస్కరించి పాండవాగ్రజుని రక్షణే తనకు ముఖ్యమని, అర్జునునికి శ్రీకృష్ణుని అండ ఉందని అంటాడు.

పాండవుల క్షేమాన వినపడుతున్న ఆందోళనను గమనించి విచ్ఛలించమని తన సైన్యాన్ని పురమాయించాడు ద్రోణుడు. ధర్మరాజు ఆజ్ఞ మేరకు భీముడు అర్జునునికి సహాయంగా బయలుదేరక తప్పలేదు.

నకుల సహదేవులు ధర్మరాజుకు రక్షణగా నిలబడ్డారు. భీముడు అర్జునుని వైపు వెళ్లడం గమనించిన ద్రోణుడు అతన్ని నిలువు చేయమని ఒకరిని ఆదేశించాడు. అయితే ఆ వీరుడు భీముని చేతిలో చిత్తుగా ఓడిపోయాడు. ఇక లాభం లేదని ద్రోణుడు స్వయంగా భీమునితో యుద్ధానికి తలపడ్డాడు. క్షణంలో ద్రోణుని రథం తుత్తునియలయింది.

మార్గం సుగమం చేసుకుని ముందుకు సాగాడు భీముడు. అక్కడ అర్జునుడు కౌరవసైన్యాన్ని చీల్చుకుంటూ సైంధవుని దిశగా రథాన్ని ముందుకు దూకించాడు.

****

శోకతప్తురాలైన ద్రౌపది ఉత్తర సాన్నిధ్యానికి వచ్చింది. "అమ్మా! ఏడుగురు పిరికిపందలు నీ నుదుట రక్తాన్ని చెరిపి వేశారు. నీ జీవితాన్ని అందకారబంధురం చేశారు. ఏ వ్యక్తి నీ జీవితంలో అందకారాన్ని నింపాడో ఆ వ్యక్తి మరణించేవరకూ సూర్యుణ్ణి అస్తమించవద్దని చెప్పే శక్తి అడిగే అధికారం ఉంది, ఉత్తరా" అని శోకాన్ని అవుకోలేక బిగ్గరగా రోదించింది ద్రౌపది. ఇక ఉత్తర సంగతి చెప్పనే అక్కరలేదు. ఆమె శోకసాగరమే అయింది.

****

యుద్ధక్షేత్రంలో వీరమార్తాండునిలా దూసురుపోతున్నాడు భీముడు. అంతలోనే విశర్జుడు అతణ్ణి అడ్డగించాడు. భీముని చేతిలో వీరస్వర్గం అలంకరించాడు.

వేరొకవైపు కర్ణుడు భీమునికి అడ్డంగా వచ్చాడు. భీముని కళ్లముందు జూద క్రీడ, ద్రౌపది అవమానం. అన్నీ మనసులో మెదిలాయి. భీముని కళ్లవెంట అగ్ని కణాలు రాలాయి.

అయినా కర్ణుని దాటికి తాళలేకపోయాడు భీముడు. విరాయుధుడుగా మిగిలిపోయాడు. సరిగ్గా అదే సమయంలో ఒక్కప్పుడు కుంతీదేవికి ఇచ్చిన వాగ్దానం గుర్తుకు వచ్చింది కర్ణునికి. అర్జునుని తప్ప పాండవులలో మరి ఎవరిని చంపనని కుంతీదేవికి కర్ణుడు మాట ఇచ్చాడు. ఆ మాట మదిలో మెదలగానే కర్ణుడు భీమునికి ఏ విధమైన అవకాశం తలపెట్టకుండానే తిరిగి వెళ్లిపోయాడు. భీముడు అర్జునుని దిశగా సాగాడు. అపారమైన కౌరవసేన మధ్య సింధుదేశాధిపతి జయద్రథుడు ఉన్నాడు. కౌరవ సైన్యాన్ని చిన్నాభిన్నం చేస్తూ సమీపానికి వస్తున్నాడు అర్జునుడు. జయద్రథునికి అండగా దుశ్శాసనుడు, కృపాచార్యుడు, అశ్వత్థామ తదితర యోధులున్నారు. దుర్యోధనుడు కూడా అక్కడికే చేరుకున్నాడు.

శ్రీకృష్ణుని లీల

చిరునందహాసం చిందిస్తూ సూర్యునివంక చూశాడు కృష్ణుడు. మరుక్షణంలో మహా మేఘం సూర్యుణ్ణి కప్పి వేసింది. ఆ దృశ్యం సూర్యాస్తమయంలా అనిపించింది అందరికీ. కౌరవులు సంతోషంతో హర్షధ్వానాలు చేశారు. అర్జునుడు నిస్సహాయంగా చూస్తూ నిలబడిపోయాడు.

అర్జునా! అన్నమాట ప్రకారం అగ్నిలో ప్రవేశించి మాట నిలబెట్టుకో అన్నారు ఆనందంగా దుర్యోధనుడు. అర్జునుడు తలవంచుకున్నాడు. జయద్రథుడు విజయగర్వంతో అర్జునునికి అభిముఖంగా వచ్చాడు. అదిచూసి కృష్ణుడు చిన్నగా నవ్వుకున్నాడు. అర్జునా! ఎప్పుడు అగ్నిలో ప్రవేశిస్తావో సెలవివ్వు అంటూ పగలబడి నవ్వాడు జయద్రథుడు.

జయద్రథుడు తమకు అతి దగ్గరగా రాగానే శ్రీకృష్ణుడు మరోసారి తన దృష్టిని సూర్యునివైపు సారించాడు. లిప్తపాటులో సూర్యునికి అడ్డుగా నిలిచిన మహా మేఘం తొలగిపోయింది. ఒక్కసారిగా ఆ ప్రాంతం వెలుగుతో నిండిపోయింది. ఈ దృశ్యాన్నిచూసిన కౌరవసేన స్తంభించిపోయింది. శ్రీకృష్ణుడు చిరునవ్వుతో ఇలా అన్నాడు. 'పార్థా! సూర్యుడు ఇంకా అస్తమించలేదు. అడుగో సూర్యుడు ఇడిగో జయద్రథుడు' అని అన్నాడు.

జయద్రథు, సూర్యుడింకా అస్తమించలేదు అంటూ అర్జునుడు తన ధనుర్బాణాలు చేతిలోకి తీసుకున్నాడు. జయద్రథుడు భీతావహుడై రథాన్ని వదిలిపారిపోవడానికి ప్రయత్నించాడు. కౌరవులు హాహాకారాలు చేశారు. వెంటనే క్రోధంతో అర్జునుడు బాణం వదిలాడు. ఆ బాణం జయద్రథుని శిరోరం నుండి తలను వేరుచేసింది. అర్జునుని బాణం ఆ శిరస్సుని జయద్రథుని తండ్రి ఒడిలో పడవేసింది. ఏదో పడిందని ఆందోళనతో కొడుకుతలను ఒక్క ఉదుటున క్రిందికి విసిరేశాడు. జయద్రథుని శిరస్సు భూమిపై పడిపోయింది. దానితో అతని తండ్రి శిరస్సు సహస్ర శకలాలయిపోయింది. శరీరంలో మంటలు పుట్టి అక్కడికక్కడే కాలిబూడిదైపోయింది.

వెను తుఫానుకు ప్రకాశం జిల్లా చీరాలలో మరణించిన వ్యక్తుల కుటుంబాలవారికి ఎక్స్‌గ్రేషియా 5 వేల రూపాయలను స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఏ. రమోత్తమరావు ఇచ్చుచున్న దృశ్యం. చిత్రంలో జిల్లా కలెక్టర్ శ్రీ పి. అబ్బన్న, జాయింట్ కలెక్టరు శ్రీ ఏ.ఎల్. సుకుమార్‌లను చిత్రంలో చూడవచ్చు.

బుద్ధవిగ్రహ కదలిక ముహూర్తంలో దోషం

తిరుపతి, మే 12 [నవవార్త] ఇటీవల హైదరాబాద్ హుస్సేన్ సాగర్ చెరువులో కలుషితమైన జల రాశిలో, అతి విలువైన, ఎత్తైన బుద్ధ విగ్రహం వుండుటకు వీలులేదనీ వెంటనే వెలికి తీసే ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని, ఇంతవరకు బుద్ధ విగ్రహం వెలికి తీయుటకు అందనా చేసిన వ్యయంతోనే వెలికి తీయవచ్చని, కళాప్రపూర్ణ టి.టి.డి.కి రచించి యిచ్చిన ఋగ్వేదగ్రంథకర్త, వాఙ్మయాధ్యక్షుడు డా. వడ్లమూడి గోపాలకృష్ణయ్య ఇక్కడ అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రపంచ ప్రఖ్యాత యాత్రా స్థలంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన పథక శిల్పం కలుషిత నీటిలో వుండటం అంత ఉత్తమం కాదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆగమశాస్త్ర పండితులు నిర్ణయించాల్సిందే తప్పజ్యోతి శాస్త్రం కాదని కాల నిర్ణయం తప్పని పునర్వసు నక్షత్రం బృహస్పతి శ్రీరాముల వారి జన్మ నక్షత్రం తరువాత పుష్యమి నక్షత్రంలో దీని కదలిక ప్రారంభించారని శని అధినేతగా, రవినక్షత్రంలో దైవికమైన పని ఎవరూ చేయరని పుష్యమి కర్కాటరాశికి చెంది కర్కాటకం జలరాశికలదని, అందువలన జలరాశిలో పడిపోయిందని, కళాప్రపూర్ణ శ్రీ వడ్లమూడి పేర్కొన్నారు.

కళాప్రపూర్ణ వడ్లమూడి నిశ్చితాభిప్రాయం

ఈ బుద్ధవిగ్రహం వెలికితీయడం కోసం టెండర్లు ఆహ్వానించి రు. 80 లక్షల ఖర్చు చేయదలచారని, ఎవరైనా సంప్రదించితే సగం వ్యయంతోనే ఒప్పుకు తీయుటకు సలహాలివ్వగలమని ఆయన అన్నారు.

బుద్ధునికి సంబంధించి "లుంబినీ వనం" గండిపేట దగ్గర జ్యూలాజికల్ పార్కు వద్ద ప్రతిష్ఠించేసి, సమీపంలోనే మంచి చెరువు నిర్మిస్తే ప్రజలు పవిత్రతతో స్నానమాచరించి బుద్ధుని విగ్రహాలు ప్రదక్షిణలు చేసి ఆరాధించుటకు శ్రేష్ఠమైనదని ఆయన తెలిపారు.

ప్రచారం మిన్న ప్రయోజనం సున్న

పరవాడ, మే 12 (నవవార్త) : ఈ మధ్య పరయోజన విద్య ప్రచారం చాలా విపరీతంగా పెరిగి, పరయోజనులకు భోదన యివ్వడం తగ్గుతున్నట్లు పలువురు ప్రజలు వాపోతున్నారు. కొన్ని పరయోజన విద్యాకేంద్రాలను ఆయా అధికారులు సూపర్ వైజింగ్ చేయడం లేదని, అలా సూపర్ వైజింగ్ చేయని కేంద్రాలలో కార్యకర్తలు సరిగా పని చేయడం లేదని ప్రజలు తెలిపారు. ఇకనైనా అధికారులు పక్షపాత వైఖరిని మాని అన్ని కేంద్రాలను సమాన భావంతో చూడాలని కోరుతున్నారు.

అధ్వాన్నం బూర్జరోడ్లు

పీతంపేట, మే 12 (నవవార్త) : బూర్జ మండలంలో రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయి. మారుమూల గ్రామాలేకాక మండల కేంద్రమైన బూర్జరోడ్లు సహితం అధ్వాన్నస్థితిలో ఉన్నాయి.

బూర్జ గ్రామం మెయిన్‌రోడ్డు నుండి 3 కిలోమీటర్లలోను నగరు మాత్రమే తారురోడ్డు ఇటీవలనే పూర్తి అయింది. మిగిలిన నగం తారు కొరకు కళ్ళుకాయులు కాచేట్లు గత కొద్దికాలంగా ఎదురుచూస్తున్నది.

సబ్బవరంలో కుట్టుమిషన్ సెంటర్

సబ్బవరం, మే 12 (నవవార్త): సబ్బవరం మండలంలో పెదయాతపాలెం, రోడుపలస, వంగలి, బంగారమ్మపాలెం గ్రామాలకు పార్ట్‌టైం కుట్టు పని సెంటర్లు ప్రారంభించినట్లు సబ్బవరం మండలాభివృద్ధి అధికారి శ్రీ ఎస్. కృష్ణారావు తెలిపారు. ఈ సెంటర్‌లో పనిచేసే శిక్షణ టీచర్‌కి నెలకు రు. 75 లు గౌరవ వేతనం చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అక్రమంగా సరుగుడుతోట నరికివేత

పెద్దాపురం, మే 12 (నవ వార్త): దండు లక్ష్మీపురం సముద్ర తీర ప్రాంతానికి అనుకొని ఉన్న ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌కు చెందిన సరుగుడు తోపులో సంతబొమ్మాళి మండలంకు చెందిన జోగిపేట గ్రామస్థులు అక్రమంగా చెట్లను నరికి తరలించుకొని పోయినట్లు రూఢిగా తెలియుచున్నది. అయితే సమాచారం అందిన ఫారెస్టరు తన సిబ్బందితో హుటాహుటిన ఆ ప్రదేశాన్ని సందర్శించి దోషులను పట్టుకొనుటకు ప్రయత్నించగా వారు తిరగబడి తప్పించుకొని పోయినట్లు తెలిసింది.

ఈ ప్రభుత్వ సరుగుడుతోపు సుమారు 30కిలోమీటర్ల పొడవు, ఒక కిలోమీటర్ వెడల్పు కలిగి ఉంది. అయితే లక్షలాది రూపాయలు విలువ కలిగి ఉన్న ఈ తోపుకు ప్రభుత్వం అవసరమైన సిబ్బందిని నియమించనందున తనిఖీ చేయుటకు వాలి వాలని సిబ్బంది యాతనల, వడబమే కాక దోషులను పట్టుకొనుటలో ప్రాణాలను సైతం తెగించి వెంటాడినను, ఫలితం దక్కడం లేదు. పైపెచ్చుగా ఈ ఘటనా అడవి దొంగలు స్థానికులైనందున వారికి అడ్డం వచ్చిన అటవీ శాఖపై లేనిపోని నిందలు వేసిన విలవలు వెలవలు చేసి, విరివిగా ప్రచారం చేస్తున్నారు.

రెవెన్యూ సిబ్బందికి కత్తిపోట్లు

పీరాల, మే 12 (నవవార్త): చిన్నగంజాం మండల కార్యాలయంలో పరిపాలనలో ఉన్న ముగ్గురు రెవెన్యూ సిబ్బంది కత్తిపోట్లకు గురయ్యారు. తుఫాన్ సహాయక కార్యక్రమాలను నిర్వహించిన మండల కార్యాలయంలో విశ్రమిస్తున్న సమయంలో ఇద్దరు గుర్తుతెలియని దుర్జనులు వారిపై దాడిచేసి వీరువారి తాళాలు ఇమ్మని వారిని బెదిరించారని, ఆ ఉద్యోగులు తమవద్ద తాళాలు లేవని చెప్పటంతో వారిని కత్తితో పొడిచి, ఇనుప రాడ్‌తో కొట్టి గాయపరిచినట్లు పీరాల డి. ఎస్. పి. శ్రీ ఎం. కె. సింగ్. తెలిపారు. హెడ్ అసిస్టెంట్ సుబ్బారావు, సర్వేయర్ శ్రీ వి. హరినాథ బాబు, విలేజ్ అసిస్టెంట్ శ్రీ ఆర్. శ్రీనివాసరాజు గాయపడగా, శ్రీనివాస రాజును గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాటల పోటీలో ప్రదమస్థానం పొందిన శ్రీ ఎస్.వి. సత్యనారాయణ.

పాటల పోటీ విజేత సత్యనారాయణ

పరవాడ, మే 12 (నవవార్త): ఇటీవల నరశింగపట్టిలో జరిగిన జిల్లా స్థాయి సినిపాటల పోటీలో అనకాపల్లికి చెందిన శ్రీ యస్.వి. సత్యనారాయణకు ప్రథమస్థానం లభించింది. శ్రీ కె. వాసుమ (అనకాపల్లి) ద్వితీయ బహుమతి, కుమారి యర్రా వెంకటలక్ష్మికి తృతీయ బహుమతి లభించింది. స్థానిక గౌరీ మల్లేశ్వర ఆర్కెస్ట్రా వారు నిర్వహించిన ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా శ్రీ కొయిలాడ సత్యనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సినీ క్విజ్ పోటీలో అనకాపల్లికి చెందిన శ్రీ యమ్. సాల్మన్‌రాజు బహుమతిని గెలుపొందారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో డాక్టర్ యన్. మల్లేశ్వరరావు, శ్రీ యర్రా మల్లేశ్వరరావు, శ్రీ బుదిరెడ్డి అప్పలస్వామినాయుడు పాల్గొన్నారు. విజేతలకు శ్రీ కొయిలాడ సత్యనారాయణ బహుమతి ప్రదానం చేసారు.

పరకామణిని సువిశాల స్థలానికి మార్చాలి

తిరుపతి, మే 12 [నవవార్త] : తిరుమలలో పరకామణి కోసం కేటాయించిన బంగారు వాకిలి చాలా ఇరుకుగా వుంది. ఈ ఇరుకైన స్థలంలో ఇరవై మంది పరకామణి సిబ్బంది నోట్ల కట్టలను, వాణేలను లెక్కపెట్టలేకపోతున్నారు. ఈ ఇబ్బందులు దృష్ట్యా చిన్న వాణేలను తిరుపతికి పంపిస్తున్నారు.

వేసవికాలంలో భక్తుల కానుకలు పెరుగుతాయి. కనుక అదనపు పరకామణిని నెలకొల్పుతారు. ఫలితంగా లెక్కింపును పర్యవేక్షించే నిఘా, భద్రతా సిబ్బంది సరిపోవటం లేదు.

పరకామణిలో అవినీతిని అరికట్టడానికి, టి.టి.డి. నష్టపోవడాన్ని నివారించడానికి ప్రజలు ఈ క్రింది సూచనలు చేశారు.

పరకామణిని మరింత విశాలమైన సురక్షిత ప్రదేశానికి మార్చాలి. వెయ్యి స్థంభాల నడుమ్ గృహం, ఇందుకు చాలా అనువైన స్థలం. ఈ గృహంలో ఒకే ద్వారాన్ని ఏర్పాటు చేసి దానికి మెటల్ డిటెక్టర్ అమర్చాలి. పరకామణి లోపలికి, బైటకు ప్రవేశించే వ్యక్తులను నిఘా సిబ్బంది తనిఖీ చేయాలి.

పరకామణిలో పనులను ఒక డిప్యూటీ ఇ.ఓ., ఒక అసిస్టెంట్ ఇ.ఓ., ఇద్దరు సూపరింటెండెంట్లు పర్యవేక్షించాలి. కానుకలను లెక్కించడానికి కనీసం 40 మంది సిబ్బందిని నియమించాలి. నలుగురు భక్తుల సమక్షంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించాలి.

పరకామణిని వాలుగు విభాగాలుగా వేరు చేయాలి. ఒక విభాగం నోట్లను లెక్కపేయాలి. రెండవ విభాగం ఆధునిక యంత్రాల ద్వారా వివిధ రకాల వాణేలను వేరు చేయాలి. మూడవ విభాగం బంగారం, వెండి కానుకలను వేరు చేసి కంప్యూటర్ వేయింగ్ మేషీన్ల ద్వారా తూకం చేస్తుంది. నాల్గవ విభాగం వెండి, ఇతర కానుకలను వేరు చేస్తుంది.

కానుకలను లెక్కపేసే కార్యక్రమాన్ని రికార్డు చేయాలి.

అవినీతికి పాల్పడే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పరకామణిలో పనుల పర్యవేక్షణకు నియమించే పోలీసు అధికార్లకు కొన్ని ప్రోత్సాహకాలు అదనంగా కల్పించాలి.

కావలి డివిజన్‌లో 300 ఎకరాల పంటధ్వంసం

కావలి, మే 12 (నవవార్త) : తుఫాన్ కారణంగా కావలి డివిజన్‌లో సుమారు 300 ఎకరాలలో వరిపంట నీళ్ల పాలైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పంటలు కోసి కుప్పవేసి మున్న దశలో వర్షం కురిసిన కారణంగా పొలాల్లో నీళ్లు నిలిచిపోయి ధాన్యం తడిసిపోయింది. మిర్చి పంట పూర్తిగా ధ్వంసం అయిపోయినట్లు సమాచారం అందింది. మిరపతోటల్లో కాయలు రాలి నీటికి కొట్టుకుపోయినట్లు కొందరు రైతులు తెలిపారు. కావలి మండల పరిధిలోని మన్నంగిదిన్నె, తుమ్మలపెంట, సర్వాయపాళెం గ్రామాల్లోని తుఫాను గాలికి మామిడి తోటలు, ధ్వంసమయినాయి. పండిన కొర్రకాయలు పిందెల దశలోని రాలిపోయినందున తోటల యజమానులు నష్టపోయారు. పూర్తి అంచనాలను ఎంతమేరకు నష్టం జరిగిందో తెలుసుకొనేందుకు అధికార బృందాలను పంపినట్లు ఆర్.డి.వో. శ్రీ జి.యస్.కె. గాంధి తెలియచేశారు. బుధవారం కావలిలో రికార్డయిన 130 మిల్లీమీటర్ల వర్షపాతంతో కలుపుకొని మొత్తం 175 మి.మీ. రికార్డయినట్లు తెలిసింది. జలదంకి మండలంలో 135 మి.మీ., కనిగిరి మండలంలో 73 మి.మీ., కొండాపురం మండలంలో 58 మి.మీ. వర్షపాతం నమోదయినదని ఆర్.డి. వో. తెలిపారు.

నిరాశ్రయులను ఆదుకోండి

పీరాల, మే 12 (నవ వార్త): బుధవారం సంభవించిన వెను తుఫానుకు గురై నిరాశ్రయులైన ప్రజలకు ఆహార పొట్లాల సరఫరా విషయమై ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని మాజీ శాసనసభ్యులు డా. ఎస్. చంద్రమౌళి విమర్శించారు. రక్షిత కేంద్రాలకు తరలించడం మాత్రం చేసి అందరికీ ఆహార సదుపాయం కల్పించలేదని, ఆయన విమర్శించారు.

వాన నీటితో కలుషితమైన బావులు, ముంపుకి చెప్పులతో నిండిన వీధులు, అంటువ్యాధులు ప్రబలటానికి అనుకూలంగా ఉండగా మునిసిపాలిటీ వారు యే మాత్రం పట్టనట్లు ఉండటాన్ని శ్రీ మౌళి విమర్శించారు. కరెంటు లేని కారణంగా కిరోసిన్ బ్లాకులో 10రూపాయల నుంచి 15దాకా అమ్ముతున్నారని, అదనపు కోటా కిరోసిన్‌నే సరఫరా చేయాలని బాధితులకు 25కిలోల బియ్యాన్ని సరఫరా చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నష్టపోయిన చేనేత కార్మికులు, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు.

అద్దంకిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

అద్దంకి, మే 12 : (నవవార్త) మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం అద్దంకిలో జరిగింది. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యుడు శ్రీ జాగర్లమూడి రామచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య గురించి కొందరు సర్పంచ్‌లు ఎం.ఎల్.ఎ. దృష్టికి తెచ్చారు. బోగస్ కార్డుల ఏరివేత కార్యక్రమంలో ఎవరికైనా అన్యాయం జరిగితే తన దృష్టికి తేవాలని ఆయన కార్యకర్తలను సర్పంచులను కోరారు.

త్యాగరాజస్వామి జయంతి ఉత్సవాలు

గుంటూరు, మే 12 [నవవార్త] : గుంటూరు కల్చరల్ అసోసియేషన్, శ్రీ కృష్ణ దివ్యజ్ఞాన సమాజముల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజస్వామి జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉత్సవములో భాగంగా సంగీత పోటీలను నిర్వహించారు. పోటీలను అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వడ్లమాని ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. న్యాయ నిర్ణేతలుగా శ్రీ బుర్రా సీతారామశాస్త్రి, శ్రీమతి నిమ్మరాజు సీతాలక్ష్మి, శ్రీమతి పి. శారద వ్యవహరించారు. ముగింపు సభకు శ్రీ వడ్లమాని ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా శ్రీ అయ్యగారి శ్యామసుందరరావు పాల్గొన్నారు.

అదరణ తగ్గిపోతున్న ఈ రోజులలో సంగీతాన్ని ఎలా అభివృద్ధి చేయాలి అనే అంశంమీద శ్రీ త్యాగరాజస్వామి వారి జీవిత చరిత్ర గురించి వివరించారు. పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి

ఎస్.వి. యోగాధ్యయన కేంద్రం

1990-91 విద్యా సంవత్సరంలో తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానముల నిర్వహణలోని ఎస్.వి. యోగాధ్యయన కేంద్రమునందు డిప్లొమో అండ్ సర్టిఫికేట్ కోర్సులలో ప్రవేశమునకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరకాస్తులు కోరబడుచున్నవి.

డిప్లొమో కోర్సు యిన్ యోగ :-
కోర్సు కాలపరిమితి.... ఒక సంవత్సరం
కనీస విద్యార్హతలు... ఏదేని గుర్తింపబడిన యూనివర్శిటీనుంచి డిగ్రీని పొంది యుండవలెను.

సర్టిఫికేట్ కోర్సు యిన్ యోగ :-
కోర్సు కాలపరిమితి.... మూడు మాసాలు
కనీస విద్యార్హతలు... ఎస్.ఎస్.సి. పరీక్షలో వుత్తీర్ణత.

దరకాస్తులు స్వీకరణకు ఆఖరు తేది : 30-06-1990.

దరకాస్తు ఫారం, ప్రాస్పెక్టుసులను రు. 2/-లను పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించి స్వంత అడ్రసు వ్రాసిన స్టాంపు అంటించిన కవరును జతపర్చి పంపి ప్రిన్సిపాల్, ఎస్.వి. యోగాధ్యయన కేంద్రం, టి.టి. దేవస్థానములు, తిరుపతి వారి నుంచి పొందవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ROC No. 20225/NR-4/Advt-49/90 dt 9.5.90

RAILWAY RECRUITMENT BOARD, MADRAS - 86

NOTIFICATION NO. 4/90-91

REF.: Employment Notice No. 2/88-89 - Category Nos.1 (a,b,c,d,e,f & g), 3(a & b) and 5.

The following is the list of Roll Numbers of candidates who have qualified in the Written Examination held by this Recruitment Board on 10.12.1989, 21.1.1990, 28.1.1990 and 4.2.1990 for the undermentioned categories advertised in the Employment Notice No.2/88-89. Candidates included in this list who are otherwise eligible and satisfy the requirements specified in the above Employment Notice will be called for an Interview. The date, time and venue of the Interview will be advised to the eligible candidates individually

I.CATEGORY NO.1(a,b,c,d,e,f & g) -TECHNICAL DEGREE CATEGORIES:

MECHANICAL DISCIPLINE:

12116103	12116132	12116136	12116169	12116185	12116194
12116197	12116200	12116204	12116213	12116220	12116233
12116247	12116264	12116287	12116300	12116306	12136515
12146703	12146705	12146706	12156915	12156917	12156919
12156999	12157005	12157024	12157074	12157083	12157087
12157127	12157130	12157209	12157224	12157225	12157263
12157265	12157318	12157319	12157344	12157387	12157431
12157432	12157473	12157478	12157480	12157488	12157

ఈసారైనా శ్రీకాకుళాన్ని మంత్రిపదవి వరిస్తుందా?

రేగిడి, మే 12 [నవవార్త] : రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో శ్రీకాకుళం జిల్లా నుంచి ఎవరిని మంత్రి వర్గంలోకి తీసుకొంటారనే విషయమై కాంగ్రెస్ (ఐ) వర్గాల్లో ఊహాగానాలు సాగుతున్నాయి. అసలు మంత్రివర్గంలో ప్రాధాన్యత కూడా ఉండదేమోనన్న అనుమానం పడుతున్నారు. మంత్రివర్గంలో స్థానం లభించకపోతే, కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు ప్రజల్లో కూడా తీవ్ర అసంతృప్తి నెలకొనే అవకాశం ఉంది.

శ్రీకాకుళం జిల్లాకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా ఉండాలనే ఆలోచనకు అసలు కారణాలు వేరు. జిల్లా నుంచి ఎన్నికైన ముగ్గురు శాసనసభ్యుల్లో ఒకరు శ్రీ వైడి శ్రీరామమూర్తి అముదాలవలస నుంచి ఎన్నికైనారు. కాని ఆయన ఆకస్మిక మరణంతో కాంగ్రెస్ బలం రెండుకు తగ్గింది.

శ్రీ శ్రీరామమూర్తి మరణంతో జిల్లా కాంగ్రెస్ నాయకులకు కొండంత బలం కోల్పోయినట్లయింది. ఆయనకే మంత్రివర్గ విస్తరణ జరిగితే, మంత్రి పదవి వరించవచ్చునని పరిశీలకులు భావించారు. కాని, ఆయన మరణంతో మంత్రి పదవి యిస్తే మిగిలిన ఇద్దరిలో ఎవరికో ఒకరికే యివ్వాలి.

శ్రీమతి పి.కె. అచ్యుతకుమారి పాలకొండ శాసనసభ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ కాగా మొదటి నుండీ కాంగ్రెస్ కార్యకర్తగా పని చేయుచూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. మంత్రివర్గంలో శ్రీకాకుళం జిల్లాకే ప్రాధాన్యత తప్పనిసరిగా ఉంటే, ఈమెకే 'స్థానం' ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈమె షెడ్యూల్డు కులాలకు చెందిన వ్యక్తి కావడం అదనపు అర్హతగా కార్యకర్తలు బాహాటంగా చెప్పుకుంటున్నారు.

నరసన్నపేట నియోజకవర్గం నుండి ఎన్నికైన శ్రీ ధర్మాన ప్రసాదరావు జిల్లా కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.లలో రెండో వ్యక్తి. ఈయన, మండలాధ్యక్షులుగా ఉంటూ శాసనసభ్యునిగా ఎన్నికైనారు. జిల్లాలో శ్రీకాకుళం నుండి ఇచ్ఛాపురం వరకు గల నియోజకవర్గాల్లో ఇతను ఒక్కరే కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ. ఈయనకు మంత్రి వర్గంలో స్థానం కల్పించుటకు శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు శ్రీ కణితి విశ్వనాథం, కృషీ, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ కొడ్డేపల్లి రాజగోపాలరావు అండదండలు ఉన్నట్లు తన అనుచరవర్గం తెలుపుతున్నది. కనుక, తనకే తప్పనిసరిగా మంత్రివర్గంలో స్థానం ఉంటుందన్న 'ధైర్యం'తో శ్రీ ప్రసాదరావు ఉన్నట్లు తెలియవచ్చింది.

ఏది ఏమైనా 'దేశం' ప్రభుత్వం స్థాపన నాటి నుండీ జిల్లాకు మంత్రివర్గంలో అత్యంత ప్రాధాన్యత ఉండగా, 'కాంగ్రే' ప్రభుత్వంలో నేటి వరకూ ఎవరికీ ప్రాధాన్యత లేకపోవడం 'కాంగ్రే' కార్యకర్తల్లో అసంతృప్తి రేకెత్తించి వేసుకొంటున్నది.

జిల్లాకు 'దేశం' హయాంలో హోంశాఖ, వాణిజ్య పన్నుల శాఖ, పురపాలక శాఖలను చేపట్టిన శ్రీ కిమిడి కళా వెంకట్రావు, సాంఘిక సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖలను చేపట్టిన శ్రీమతి కావలి ప్రతిభాభారతి లిద్దరూ 'దేశం' కార్యకర్తలను, జిల్లాను నడిపే వారు. కాని, నేటి వరకూ జిల్లానంతటినీ ఒకే త్రాటిపై నడిపేందుకు 'మంత్రి' పదవి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రిపై విమర్శలు బయల్దేరాయి.

జిల్లాలో 9 మంది 'దేశం' శాసన సభ్యులు కాగా, ఇద్దరే కాంగ్రేవారు. ఒక స్థానం ఒక సభ్యుని మృతి కారణంగా ఖాళీ ఏర్పడింది. జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు, కేంద్ర సహకార బ్యాంకు, జిల్లా మార్కెటింగు సంస్థ అధ్యక్షులు, మండలాధ్యక్షులలో అధిక శాతం 'దేశం' వర్గానికి చెందడం వలన జిల్లాలో దేశం బలం అధికంగా వుంది.

రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో 'కాంగ్రే' బలం 'అల్పం'గా ఉండడం వల్లను ఈ మూడు జిల్లాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యత కల్పించలేదనే వదంతిని పరిగణలోకి తీసుకొంటే, ఈ జిల్లాకు ఈ పర్యాయం గూడా మంత్రి పదవి దక్కకపోవచ్చు. మంత్రివర్గంలో ప్రాధాన్యత లేకపోతే, అదిష్ఠానవర్గం తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొనవలసి వస్తుందని కార్యకర్తలు బాహాటంగా ప్రకటించారు.

పరకామణీచోరులకు రిమాండ్ పొడిగింపు

తిరుపతి, మే 12 :(నవవార్త) : చిత్తూరు నాలుగవ అదనపు మున్సిఫ్ మేజస్ట్రేట్, ఇటీవల పరకామణిలో బంగారాన్ని దొంగిలించారనే ఆరోపణపై నిర్బంధంలో ఉన్న 14 మంది టి.టి.డి. ఉద్యోగులకు మే 15 వరకు రిమాండ్ విధించారు.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా శ్రీ ఇ. పాండురంగారావు పదవీ స్వీకారం చేసిన సందర్భంలో పాలకొల్లు బార్ అసోసియేషన్ సన్మానించి మెమెంటో ఇస్తున్నప్పటి ఫోటో. చిత్రంలో బార్ అధ్యక్షులు శ్రీ పోలిశెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీ డి. శేషగిరిరావు, సభ్యులు శ్రీ పి. బాలాజీలను చూడవచ్చు.

పోలీసు కాల్పులతో నాకు ప్రమేయంలేదు

నెల్లూరు, మే 12 [నవవార్త] : నెల్లూరు జిల్లాలోని డిమేవల్లి గ్రామంలో ఇటీవల జరిపిన పోలీస్ కాల్పుల్లో తనకు ఎలాంటి ప్రమేయం లేదని నర్సేపల్లి శాసనసభ్యుడు శ్రీ సి.వి. శేషారెడ్డి స్పష్టం చేశారు.

తెలుగుదేశం నాయకులు గ్రామ వివాదాలకు రాజకీయాలు అంటగట్టి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. స్థానిక ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో ఆయన సంఘటన

సి.వి శేషారెడ్డి

పూర్వాపరాల్ని వివరిస్తూ ఆ గ్రామంలో చెరువులోని చేపల చేలం పాటల్లో వివాదం తలెత్తినట్లు ఆయన చెప్పారు. ఈ వివాదాలు చిలికి చిలికి గాలివానై చివరకు పోలీసు కాల్పుల వరకు వచ్చిందని ఆయన చెప్పారు. ఈ కాల్పుల్లో మృతి చెందిన ముగ్గురు వ్యక్తులు బాధా సర్పద్రుష్టులని, కొందరు దేశం పార్టీ నాయకులు పన్నిన వ్యూహంలో వారు బలైపోయారని ఆయన తెలిపారు.

మృతులవర్గానికి చెందిన వారు అమాయకులుకాగా, వారిని రాజకీయ స్వార్థానికి వినియోగించుకొని, వారిని దావవులుగా ప్రవర్తించే విధంగా తయారుచేసింది కె. వేణుగోపాలరెడ్డి అని, అతను ఆనం వర్గీయుల కొమ్ముకాస్తుంటాడని ఆయన ఆరోపించారు. అమాయకులచేత గతంలో ఒక కానిస్టేబుల్ గంగాధరంను కొట్టించడానికి రంగం సిద్ధం చేసింది వేణుగోపాలరెడ్డిని ఆయన తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు గిరిజనుడు కావడంతో అతన్ని తన గుప్పెట్లో పెట్టుకొని గత ఎన్నో సందర్భాలుగా చెరువులోని చేపల్ని అమ్ముకుంటూ ఆ డబ్బు, స్వాహాచేస్తున్నాడని వేణుగోపాలరెడ్డి అని ఆయన ఆరోపణలు చేసారు. అధికారులు సొసైటీ రికార్డులు పరిశీలిస్తే ఆ విషయం తేటతెల్లం కాగలదని ఆయన అన్నారు.

సర్పంచ్ మరికొందరు వచ్చి తాము దేశం పార్టీకి చెందిన వారి వేధింపులు తట్టుకోలేకున్నామని తనకు మొరపెట్టుకోవడంతో పోలీసు అధికారుల్ని, జిల్లా కలెక్టరును కలిసి వినతిపత్రాలు సమర్పించి వారికి తగు రక్షణ కల్పించమని కోరానేగాని పోలీసుల్ని కాల్పులు జరపమని పురమాయించలేదని చెప్పారు. పోలీసులతో జరిగిన ఘర్షణలో పరిస్థితి విషమించి కాల్పులు జరిపినట్లు పోలీసు అధికారులు చెబుతుండగా తన ప్రమేయంతో కాల్పులు జరిగినవని తెలుగుదేశం వారు చెప్పడం హాస్యాస్పదంగా వుందని ఆయన అన్నారు. తన ప్రతిష్ఠ దెబ్బతీయడానికి దేశం నాయకులు ఈ కుహనా రాజకీయాలకు పాల్పడుతున్నారని శ్రీ సి.వి. శేషారెడ్డి ఆరోపించారు.

అదృశ్యమైన 'కొండారాము' స్వగ్రామంలో ప్రత్యక్షం

జంగారెడ్డిగూడెం, మే 12 [నవవార్త] : చింతలపూడి సమీపంలోని చెలగలపల్లికి చెందిన కొండారాము అనే పారిజన యువకుడు తనంతట తానే మంగళవారంనాడు స్వగ్రామం తిరిగి వచ్చాడని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.గణపతి రావు పత్రికల వారికి తెలిపారు.

మంగళవారం సాయంత్రం సత్తుపల్లి సమీపంలోని ముత్తాయిగూడెం నుంచి వచ్చానని కొండారాము సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో చెప్పాడు.

కుటుంబ పరిస్థితుల వల్ల మానసికంగా ఆందోళనకు గురైన తాను ఏమిటో తెలివిస్థితిలో (జనవరి 20)న వెళ్లిపోయానని సత్తుపల్లిలో తనను ఒక వ్యక్తి కలిసి తమ గ్రామం తీసుకువెళ్లాడని అక్కడ గ్రామ సర్పంచ్ రాజులు అనే కోయరైతు వద్ద వ్యవసాయ పని చేస్తూ కాలం గడిపానని గర్భవతిగా ఉన్న భార్య ప్రసవించి వుంటుందన్న ఆలోచన రావడంతోను పిల్లలపై మనస్సు కలిగి ఇంటికి వచ్చానని రాము వివరించాడు.

తన కోసం దళితులు, అఖిలపక్ష కమిటీ తదితరులు జరిపిన ఆందోళన తెలీదని, పోలీసులు చెతకటం కూడా తన దృష్టికి రాలేదని అతడు విలేఖరులతో అన్నాడు.

ఇంటి వద్ద నుంచి వెళ్ళిన రోజు వేసుకున్న షర్టు కోయరైతు ఇచ్చిన లుంగీతో కొద్దిగా మాసిన గడ్డంతో రాము సాధారణంగా కనిపించారు. తనపై ఎవరి పత్తడీ లేదని జరిగింది వింటూ వుంటే ఆశ్చర్యంగా ఉందని అతడు అన్నాడు. ఈ విషయంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ రాము సంగతి పోలీసు ఉన్నతాధికారులకు తెలియబర్చామని జరిగిన ఆందోళనల దృష్ట్యా కేసు ఏ విధంగా ముగించాలో చర్చించి నిర్ణయిస్తామని 'మ్యాన్ మిస్సింగ్'గా రాము కేసు నమోదు చేసామని వివరించారు.

కొండారాము అదృశ్యం అయిన నెల రోజుల తరువాత ఫిబ్రవరి 16న అతని భార్య చింతలపూడి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఇంట్లోంచి వెళ్ళిపోయాడని పేర్కొన్నది. తరువాత అఖిలపక్ష కమిటీ, దళిత నాయకులు రాముని వెలగలపల్లికి చెందిన భూస్వాములు అదృశ్యం చేసి వుంచారనే అనుమానంతో చింతలపూడి నియోజకవర్గంలో ఆందోళనచేసారు. అందులో భాగంగా చింతలపూడి, ప్రగడవరం, కామవరపుకోట గ్రామాలలో బంద్‌లు, హర్తాళ్లు జరిపారు.

రాము అదృశ్యం నాటికి గర్భవతి అయిన అతని భార్య పోలీసులు రాము అదృశ్యం కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రిలేనిరాహారదీక్షలు జరిపించి 60 రోజులు ఈ దీక్షలు జరిగాయి. దీక్షా శిబిరంలో ఆమె కవలలైన ఆడపిల్లలకు జన్మనిచ్చింది.

రాము తనంతట తానే వచ్చాడన్నే చెప్తున్నారు. కనుక జరిగిన ఆందోళనా కార్యక్రమాలకి అర్థం లేకుండాపోయిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ముందు రాముదొరాకతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

క్యారేజి రిపేరు వర్క్‌షాపు నూతన కార్యవర్గం

తిరుపతి, మే 12 :(నవవార్త): క్యారేజి రిపేరు వర్క్‌షాపు, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడుగా శ్రీ ముకుమూద్ ఆలీ, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎన్. మారయ్య, కార్యదర్శిగా శ్రీ పి. రమణమూర్తి, శ్రీ ఇలంగవన్, శ్రీ సుబాని, శ్రీ ఎం. సురేంద్రరెడ్డి, సహాయ కార్యదర్శులుగా శ్రీ మురళి, శ్రీ సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా శ్రీ వి. వెంకటరమణ ఎన్నికైనారు.

బీటలుతీసిన 'తాడేరు' మురుగుకాల్వవంతెన

భీమవరం, మే 12 (నవవార్త): భీమవరం మండలంలోని తాడేరు మురుగుకాల్వపై గల వంతెన బీటలు ఇచ్చి ఊగుతోంది. దీనిపైన తాడేరు, వెంపర్తుండ్రు, నర్సాపురం ఆర్. టి. సి. బస్సులు ప్రతిరోజూ ప్రయాణిస్తున్నా ఆర్. టి. సి. అధికారుల దృష్టికి రాలేదంటే ఆశ్చర్యంగా ఉంది.

వెంటనే తాడేరు మురుగుకాల్వపై ఉన్న బ్రిడ్జిని బాగుచేసి ప్రమాదాలు జరుగకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. భీమవరం నుండి వెంపకు ఆర్. టి. సి. బస్సులు రెండు నడుస్తున్నాయి. పోటీగా ప్రైవేట్ బస్సులు 6 నడుస్తున్నాయి.

ప్రైవేట్ బస్సులను ఒక సంవత్సరం కాలం సిబ్బంది అసాధ్యకరమైన ప్రవర్తనవల్ల గ్రామస్థులంతా బాయ్‌కాట్ చేశారు. ప్రైవేట్ బస్సులను ఎక్కకుండా ఉన్నా, తిరిగి ప్రభుత్వం వారు ఎందుకు పర్మిట్‌లు ఇచ్చారో అర్థంకావటంలేదు. ఆర్. టి. సి. బస్సులను రెండింటిని సక్రమంగా నడిపి ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించాలి.

ఏనేపల్లి అడ్డరోడ్డు దగ్గర మలుపు ప్రమాదంగా ఉంది. దీనిని వెంటనే బాగుచేయించాలి. లేకపోతే గోతుల్లో ఏడి బస్‌లు, స్కూటర్లు ప్రమాదాలు లోనయ్యే అవకాశం ఉంది. ఆర్. అండ్ బి. శాఖ వెంటనే కదిలి యుద్ధ ప్రాతిపదికపై రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

సిబ్బందిని నియమించుకొనే అధికారంకై సర్పంచ్ వినతి

అంబాజీపేట, మే 12 : (నవవార్త) : ప్రభుత్వశాఖలకన్నా, గ్రామస్థులతో సత్సంబంధాలు ఏర్పరచుకొని, వారికి సకాలంలోనే సేవలందించే తమవంటి పాత్ర నిర్వహించటంతో బండార్లంక గ్రామపంచాయితీ చెప్ప తగినదని, సర్పంచ్‌లకు ఆరోగ్య సిబ్బంది స్వీపర్స్‌ను నియమించుకొను అధికారం కూడా ప్రభుత్వము వారు కలుగ చేయాలని, బండార్లంక గ్రామ సర్పంచ్ శ్రీ పిచ్చికబాబ్జీ పంచాయితీరాజ్ శాఖను, ప్రభుత్వాన్ని కోరారు.

బండార్లంక గ్రామములో జనాభా 12 వేలు వరకు యున్నారు, ఇందులో 75 శాతం, నేత పరిశ్రమ మీద ఆధారపడి రెక్కాడితేగాని, డొక్కాడని, శ్రామికులు, పంచాయితీ ఆదాయము సుమారు రూ. 1 లక్షా 25 వేల వరకు యున్నది. గ్రామములో రెండు వినోద ప్రదర్శనశాలలున్నా, వాటిమీద వచ్చు, వినోదపు పన్నులో ఎక్కువభాగం, మండల ప్రజా పరిషత్‌లకు తరలించడంతో తమ పంచాయితీ ఆదాయము చాలా భాగం తగ్గినదని తెలియచేశారు. వృత్తి పన్ను, ఇండ్ల పన్నుల ద్వారా వచ్చు మొత్తము చాలా తక్కువ అని తెలిపారు.

రోజ్‌గార్ వల్లనే పంచాయితీలకు ఊపిరి

జవహర్ రోజ్‌గార్ నిధుల క్రింద తమ పంచాయితీకి రూ. 3 లక్షల, 11 వేల గ్రాంటు లభించినదని, ఆ నిధులతో తమ గ్రామములో రోడ్లు, ఎలిమెంటరీ పాఠశాల నిర్మించుకొనడం జరిగినదని, జవహర్ రోజ్‌గార్ పథకము శ్రీ రాజీవ్‌గాంధీ ఎంతో దూరదృష్టితో యోచించిన పథకమని, ఆ పథకము లేనిచో పంచాయితీలు నానా అవస్థలు పడవలసి వచ్చేదని శ్రీ బాబ్జీ తెలియచేశారు.

నేటి పరిశ్రమకు ఆలవాలమైన, తమ గ్రామమునకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు యింకా ఎక్కువ నిధులివ్వాలని కోరారు.

తమ పంచాయితీలో ఏవి చేస్తున్న వివిధ రకములైన ఉద్యోగస్థులు, విధి నిర్వహణలో తమకెంతో సహాయ పడుచున్నారని ప్రభుత్వం కూడ తగిన అధికారాలిచ్చి ప్రోత్సహించాలని యువకులు ఉత్సాహవంతులు అయిన శ్రీ పిచ్చిక బాబ్జీ తెలియ చేశారు.

మాలకొండ తిరునాళ్లు

ఒకచేత సుదర్శనచక్రం, మరొక చేత శంకం, ఇంకొక చేయిముట్టి శ్రీ మహాలక్ష్మిని తొడపై కూర్చుండ బెట్టుకొని తన మరొక చేతితో భక్తకోటికి అభయమిస్తూ శ్రీ లక్ష్మీ నరశింహస్వామి విగ్రహ రూపం దాల్చి మాల్యాద్రి శిఖరంపై అవతరించి వున్నాడు. ఆ మాల్యాద్రియే మాలకొండగా పిలువబడుచున్నది.

ప్రకాశం జిల్లా కందుకూరు-పామూరు రహదారిపై మాలకొండ దివ్య క్షేత్రం ఉంది. కందుకూరు, కనిగిరి ఒంగోలు, కావలి, ఉదయగిరి, వింజమూరు ప్రాంతాలకు చెందిన ప్రజలకు మాల్యాద్రి నరశింహుడే ఇలవేల్పు. కులదైవం అందుకనే మగ పిల్లలకు, మాల్యాద్రి, మాలకొండయ్య, నరశింహరావు, మాలయ్య అని పేర్లు పెడుతుంటారు.

స్థలపురాణం శ్రీ మహావిష్ణువు శ్రీ మహాలక్ష్మితో భూలోకంలో విహరించగోరి తన "వనమాలను" పర్వతా కారంగా దాల్చమని ఆదేశించగా, అవతరించిన ఆ వనమాల ప్రదేశమే "మాల్యాద్రి" పర్వత ప్రాంతం, అగస్త్య మహర్షి ఈ మాల్యాద్రిపై తపస్సు చేసాడని, ఆ తపస్సుకు మెచ్చి ఎర్రని కాంతితో జ్వాలా రూపంతో స్వామి ప్రత్యక్షమైనాడని, అందువలన ఈ స్వామి జ్వాలా నరసింహస్వామిగా ప్రసిద్ధిగాంచాడని స్థలపురాణం వివరిస్తోంది.

జేష్ఠ మాసమందు వరుసగా మూడు శనివారములు భక్తితో దీపారాధన చేసి శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరశింహస్వామికి అర్పించిన స్త్రీలు గొడ్రాలితనం పోతుందని భక్తుల భావన.



మాలకొండ ప్రకృతి వింతలకు అలవాలమైనది. మాల ఆకారంలో వున్నందున ఈ పుణ్యక్షేత్రాన్ని ప్రజలు మాలకొండగా పిలుస్తుంటారు. ప్రకృతిసిద్ధముగా ఏర్పడిన ఒక రాతికప్పులతో పవిత్రమైన నీరు గల "దోనెలు" భక్తులకు నీటిని అందించగలవు.

ఈ క్షేత్రమందు నృసింహ తీర్థము, వరుణతీర్థం, కపిలతీర్థం అగస్త్య తీర్థం, శంకరతీర్థ, జ్యోతితీర్థం, ఇంద్రతీర్థం అను మహిమగల తీర్థములు ప్రసిద్ధికెక్కినవి. ఒక్కొక్క తీర్థమునకు ఒక ప్రత్యేక మహిమ వున్నట్లుగా పురాణగాథలు తెల్పుచున్నవి.

ఒకేరాతిక్రింద నువిశాలమైన గుహలు లెక్కకు మించి కలవు. ఈ గొడుగు బండల క్రింద వందలాది భక్తులు విశ్రాంతి తీర్చుకొనుచున్నారు. అంతేగాక శ్రీ మహాలక్ష్మి స్వామివారిపై ప్రణయకోపము బూని, అలిగి కొండను పగులగొట్టుకొని కొండశిఖర ప్రదేశము పైకి వెళ్లి కూర్చున్నదని పురాణ గాథలయందు ఉన్నది. ఆ విధంగానే కొండ నడుమ చీలిక దారి. ఆ దారిలో ఎంతటి స్థూలకాయుడైనా సునాయాసంగా నడిచివెళ్లటం అద్భుతంగా తోస్తుంది. ఒకేరాతిక్రింద గల గుహల్లో శివలింగం ప్రతిష్ఠింపబడి శివకేశవులు ఒక్కరే అన్న అధ్యాత్మిక భావన కలిగిస్తున్నది. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ చతుర్దశినాడు నృశింహ జయంతి జరుగుతుంది.

స్వామిని విజయనగర ప్రభువగు అచ్యుతదేవరాయలు, రెడ్డిరాజులు, చుండి రాజులు ఈ స్వామిని సేవించినట్లుగా ఇక్కడ శాసనాల వల్ల విశదమగుచున్నది.

దేవస్థానమందు భక్తులకొ వసతి, నీటి సౌకర్యాలు కలవు. తిరునాళ్ల సందర్భంగా కందుకూరు, కావలి, వింజమూరు, కనిగిరి ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడుపుతారని దేవస్థానం పాలకవర్గ సభ్యుడు శ్రీ పాపని శ్రీధరరావు చెప్పారు.

- అచ్యుతుని సత్యవతి

పెను తుపానుకు ప్రకాశం జిల్లా చీరాలలో ఇల్లు కూలి మరణించిన దృశ్యం.

కారంచేడులో తుఫాను బీభత్సానికి రు. 1కోటి నష్టం

చీరాల, మే 12 (నవవార్త): తుఫాను బీభత్సానికి కారంచేడు మండలం తీవ్రంగా నష్టానికి గురైంది. తుఫాను ప్రమాదంలో శ్రీమతి నక్కల వెంకమ్మ (70) ప్రాణాలు కోల్పోయింది. గ్రామంలో దాదాపు 20ఎడ్లు, 50గేదెలు, 200 దూడాలు, 300 గొర్రెలు మృతి చెందాయి. పడిపోయిన విద్యుత్, టెలిఫోన్ స్తంభాలు, కొబ్బరి, అరటిచెట్లతో గ్రామం బీభత్సంగా తయారయ్యింది. నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక్కొక్క కుటుంబానికి రెండేసి కిలోల బియ్యాన్ని గ్రామస్థుల సాయంతో మండలాధ్యక్షుడు డా. వై.వి. రామయ్య పంపిణీ చేయించారు.

బాధితులను ఆదుకోవాలి

విజయవాడ, మే 12 (నవవార్త) : కోస్తా ఆంధ్రలో తుఫాను కారణంగా నష్టపోయిన వారికి సహాయ కార్యక్రమాల నిమిత్తం ఆంధ్రా బ్యాంకు చైర్మన్ శ్రీ కె. ఆర్. నాయర్ 5 లక్షల రూపాయల నిధిని 'ప్రధాని సహాయ నిధి'కి విరాళం ఇవ్వడం పట్ల ఇండియన్ లాయర్స్ ఫోరం అభినందనలు తెలిపింది. ఫోరం ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎ.వి. శర్మ ఒక ప్రకటనలో 10 వేల రూపాయలలోపు వ్యవసాయ, వృత్తి కళాకారుల ఋణాల మాఫీకి సత్వరమే చట్టం చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు.

తుఫాను తాకిడి ప్రాంతాల ప్రజలకు రుణాలు మంజూరు చేయడానికి చిత్తశుద్ధితో బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎ.ఐ.టి.యు.సి విజ్ఞప్తి

తుఫాను కారణంగా దెబ్బతిన్న మిల్లులు, పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు ఒక బస్తా బియ్యం, వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేయాలని ఎ.ఐ.టి.యు.సి. నగర నాయకులు శ్రీ మోతుకూరి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

బి.జె.పి. వినతి

తుఫానువల్ల మరణించిన వ్యక్తుల కుటుంబాలను ముఖ్యమంత్రి నిధి నుండి 10 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని భారతీయ జనతాపార్టీ నగర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్.ఆర్.కె. ప్రసాద్, యువ మోర్చా నగర అధ్యక్షులు శ్రీ పి.వి. శ్రీ రామసాయి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

తుఫాను తగ్గి రెండు రోజులయినా మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం పారిశుధ్య కార్యక్రమంలో గానీ ఇతర సదుపాయాలు కల్పించడంలో గానీ ఎటువంటి చర్య తీసుకోలేదని వారు విమర్శించారు. కలరా వంటి జబ్బులు రాకుండా అవసరమైన మందులను ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేసి వైద్య బృందాలను తుఫాను తాకిడి ప్రాంతాలకు వెంటనే తరలించాలని వారు కోరారు. విత్తనాన్నర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు నక్రమ ధరలకు అమ్మే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినంతగా నిధులు విడుదల చేసి, యుద్ధ ప్రాతిపదికపై తుఫానుకు దెబ్బతిన్న ప్రాంతాలను యథా స్థితికి తేవడానికి సత్వర చర్యలు చేపట్టాలని వారు కోరారు.

ఆంధ్రా బ్యాంకు పరీక్షలు వాయిదా

విజయవాడలో 13వ తేదీన జరుగుతున్న టి.ఎస్.ఆర్.టి. వ్రాత పరీక్షలు తుఫాను కారణంగా వాయిదా వేసినట్లు ఆంధ్రా బ్యాంకు రీజనల్ మేనేజరు శ్రీ పి. సూర్యనారాయణరావు తెలిపారు. ఫీల్డ్ సూపర్ వైజర్‌ల ఎంపిక కోసం ఈ వ్రాత పరీక్షలు నిర్వహించాల్సి వుంది. ఈనెల 20వ తేదీన క్లర్క్ స్థాయి పరీక్షలు మాత్రం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పై పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈ వాయిదా గమనించాలని ఆయన కోరారు.

తుఫానువల్ల విజయవాడ పారిశ్రామికవాడలో రోడ్లు పూర్తిగా పాడయిపోయాయని, కాని పరిశ్రమల్లో ఒక అడుగు లోతు నీళ్లు చేరాయని, పారిశ్రామికవాడ పరిశ్రమాధినేతల సంఘ కార్యదర్శి శ్రీ టి.పి. రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.

వెంటనే రోడ్ల మరమ్మత్తు చేపట్టాలని, దెబ్బతిన్న పరిశ్రమలకు సహాయం అందించాలని ఆయన కోరారు. అభ్యుదయ జూనియర్ కాలేజి కూడా బాగా దెబ్బతినిందని ప్రిన్సిపాల్ శ్రీ తాతినేని సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ఆయన కోరారు.

మాచవరం హరిజనవాడ, కార్మికనగర్‌లో తుఫాను బాధితులు ఎన్.ఆర్. కాలేజీలో తలదాచుకుంటున్నారనీ వారికి ఇంతవరకూ ప్రభుత్వపరంగా ఎటువంటి సహాయ చర్యలు అందలేదని కార్పొరేటరు శ్రీ ఇజ్జాడ అప్పల నాయుడు విమర్శించారు. వారందరు తినడానికి తిండిలేక అవస్థలు పడుతున్నారనీ, వెంటనే భోజన సదుపాయం కల్పించాలని కోరారు.

ఎన్.ఎస్.సి.లో సి.ఆర్.ఎం. స్కూలు ప్రతిభ

ఇటీవల జరిగిన ఎన్.ఎస్.సి. పరీక్షల్లో సి.ఆర్.ఎం. పబ్లిక్ స్కూలు నుంచి హాజరైన విద్యార్థుల్లో 90 శాతం ఫస్టుక్లాసులోనూ, 10 శాతం తృతీయ శ్రేణిలోనూ ఉత్తీర్ణులయ్యారని స్కూలు డైరెక్టరు శ్రీ సి.హెచ్. హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

బందరు సమీపంలో గూడూరువద్ద జలమయమైన పొలాలు.

అక్రమ సంబంధం హత్యా యత్నం

కోరుకొండ, మే 12 (నవవార్త) : కోరుకొండ పరిధిలోని పశ్చిమ గోదావరి జిల్లా గూడెం వాస్తవ్యురాలు శ్రీమతి పిల్లి బూరమ్మ భర్త చంద్రరావుతో పదు సంవత్సరములు కాపురం చేసి కాపురములోని కలహముల వల్ల తన అక్కగారైన రఘుదేవ పురం పెద్ద అక్కడ తాతపూడి అబ్బులుతో అక్రమ సంబంధం పెట్టుకొని ఒక సంవత్సరం అతనితో కాపురం చేసి తన మొదటి భర్తయగు వ.గో.గూడెం వాస్తవ్యులు చంద్రరావు వద్దకు రాగా రఘుదేవపురం నుండి అక్రమ సంబంధం గల తాతపూడి అబ్బులు ఆమెను వెదుకుచు వచ్చాడు. అంతట తాతపూడి అబ్బులు 5వ తేది సాయంత్రం బూరమ్మతో వెలుతుండగా మెయిన్ రోడ్డుపై వీపువీడ ఛాతి మీద పొడిచి పారిపోయాడు. వెంటనే కోరుకొండ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నత్తానియేలు మరియు ఎ.ఎస్. వారి సిబ్బంది కలిసి హాచాహాచిన రంగంలోకి దిగి ముద్దాయిని 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం మూడవ అదనపు మేజస్ట్రేట్ రాజమండ్రి వద్ద హాజరు పరిచారు. ఈ కేసు గురించి శ్రీ నత్తానియేలు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుద్ఘాతానికి తండ్రి, తనయుల బలి

కావలి, మే12 (నవవార్త):తుఫాను కారణంగా పడిపోయిన 'యాంటినా'ను నిలబెట్టే ప్రయత్నంలో ఇంటి పక్కనేవున్న 'హైటెన్షన్' విద్యుత్ తీగలు తగిలి తండ్రి, తనయులు దుర్మరణం పాలైనారు.

కావలి పట్టణ జనతాపేట దక్షిణం 2వ లైనులో సోమశిల ఇంజనీరింగు విభాగంలో పనిచేస్తున్న దర్శి నాగేశ్వరరావు (45) ఆయన కుమారుడు శ్రీ రాజేంద్రప్రసాద్ పురప్ రాంబాబు (21) గురువార

ఒరులేయవి యొనరించిన వరవర యుపకారము తన మనంబునకగుదా
గౌరులకువలె సేయుకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

కష్టకాలం

ఇది మామూలు ప్రళయం కాదు, మహా ప్రళయం, భయంకర జలప్రళయం.

వెనుగాలులు శాంతించి, వర్ష బీభత్సం తగ్గు ముఖం పట్టిందన్న మాటేగాని శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు సాగరాంధ్ర జిల్లాలన్నీ ఇంకా కనీ వినీ ఎరుగని కడగండ్ల పాలవుతున్నాయి. కోస్తా జిల్లాలను కుదిపి వేసిన తుఫాను రాష్ట్రాన్నంతటినీ వరామర్శించాలనే 'ప్రేమ'తో ఇప్పుడు తెలంగాణా జిల్లాల వైపు మళ్లింది. ఫలితంగా నిన్నటంత భయంకరంగా కాకపోయినా ఆ ప్రాంతంలో కూడా భారీ వర్షాల భయానక పరిస్థితి సంభవించవచ్చు.

తుఫాను ప్రభావంవల్ల కురిసిన కుంభవృష్టికి కోస్తా జిల్లాలలోని చిన్న చిన్న నదులు, వాగులు, వంకలు పొంగడం ప్రారంభించాయి. విజయవాడలో బుడమేరు మళ్లీ బునకొడుతున్నది. ఏలూరు వద్ద తమ్మిలేరు, ఎర్ర కాల్వలు పొంగి పార్లడం ప్రారంభించాయి. వీరాల, ఒంగోలు మధ్య గుండ్లకమ్మవాగు కట్టలు తెంచుకున్నది. అనకాపల్లిలో శారదా నది ఆగ్రహించి పట్టణాన్ని పొట్టనపెట్టుకున్నది. తుని, సామర్లకోట పట్టణాలు జలవాసం చేస్తున్నాయి. కాకినాడ, రాజమండ్రి పుర వీధుల్లో నీరు విలయనాట్యం చేస్తున్నది. కుండపోత వర్షాలకు కోస్తా పట్టణాలన్నీ నీటిముట్టడికి దొరికిపోయాయి. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో కూడా నదులు, వాగులు పొంగులెత్తినట్టు వార్తలు చెబుతున్నాయి. గత ఏడాది పొంగిపొరలి నానా బీభత్సాన్ని సృష్టించిన వాగులూ, వంకలే మళ్లీ ఇప్పుడు ఆగ్రహించాయి. వీటికే శాశ్వతంగా ముగుతాడు వేసే కృషి ఆరంభం కావలసి ఉంది.

తుఫాను భూప్రవేశం చేసిన మచిలీపట్నం పరిసరాలు, ముఖ్యంగా దివిసీమ ప్రాంతం ఇంకా సాగర జలాల్లోనే తేలియాడుతున్నది. ఒక వంక చెట్లు కూలి బాటలు బందైనందువల్ల, ఇంకొకవంక ఆకాశ మార్గం మూసుకుపోయినందున వాహనాలుగాని, హెలికాప్టర్లుగాని వెళ్లే వీలులేక ఈ ప్రాంతానికి ఆహారాది సహాయాలు అందించడం ఇప్పటికీ సాధ్యపడటం లేదు. దివిసీమలో పది పన్నెండు గ్రామాలకు సమాచార సంబంధాలను కూడా ఇంకా పునరుద్ధరించలేక పోతున్నారు. తుఫాను వెలిసి మూడు రోజులు దాటినా బాధితులను ఆదుకోవడం సాధ్యపడకపోగా, వర్షబీభత్సం వల్ల పొంగినవాగులు వంకలు మరో వంక మరింత ప్రళయాన్ని సృష్టిస్తున్నాయి. రాజమండ్రి, కాకినాడ, తుని, అనకాపల్లి వంటి పట్టణాలన్నిటితో సంబంధాలు తెగిపోయాయి. విజయవాడ పట్టణం మూడు రోజులుగా రాత్రి వేళ అంధకార బంధురమై ఉంటున్నది. విద్యుత్ సరఫరా లేక జనజీవనం స్తంభించిపోయింది.

వెయ్యి కిలోమీటర్ల నిడివిన ఉన్న తీర ప్రాంతమంతా జల ప్రళయంలో చిక్కుకొని ఉంది. మృతుల సంఖ్య క్షణ క్షణానికీ పెరుగుతున్నది. గుంటూరు, కృష్ణాజిల్లాలు ఎక్కువ ప్రాణ నష్టానికి గురి అయాయి. గతంలో సంభవించిన వివత్తులతో పోల్చుకుంటే ఈసారి మృతుల సంఖ్య తక్కువే అయినప్పటికీ గాలి నీరు విజృంభించి ఎన్నో కొన్ని ప్రాణాలను ఎగరేసుకుపోయే పరిస్థితి అత్యంత దయనీయమైనది. ఈ దుస్థితి పూర్తిగా తొలగినప్పుడు మాత్రమే ఊరట కలుగుతుంది.

ప్రళయ ప్రభంజనం ఈసారి వాటిల్లజేసిన ఆస్తినష్టం అపారమైనది. మున్నెన్నడూ లేనంత భారీ స్థాయిలో ఉన్నది. నష్టపోయిన ప్రభుత్వ ఆస్తులను, పునరుద్ధరించే ప్రయత్నంతోబాటు ఆస్తులు పంటలు కోల్పోయిన ప్రజలకు చేయూత ఇవ్వవలసిన అవసరం ఉంది. ఔదార్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడవలసిన సమయమిది. తుఫాను విలయంలో చిక్కుకొన్న ప్రజానీకాన్ని ఆదుకోవడానికి ముఖ్యమంత్రి, డాక్టర్ చెన్నారెడ్డి చూపిస్తున్న ఆసక్తి, శ్రద్ధ అపారమైనవి. ఇటు ముఖ్యమంత్రి అటు ప్రధాని కూడా కష్టాలలోని ప్రజలను ఆదుకోవడానికి ఆరాటపడడం రాష్ట్ర అదృష్టమనే చెప్పాలి.

ప్రజల కష్టాలను పెట్టుబడిగా చేసుకొని లాభాలు గడించే స్వార్థ పరవర్గాలు ఇటువంటి అవద సమయాలను అనువుగా వాడుకొంటాయి. రోడ్లు, రైలు మార్గాలు బందైనందువల్ల సరఫరాలు ఆగిపోయాయి. తుఫాను, వరద తాకిడికి గురి అయిన పట్టణాలలో మంచినీరు కూడా దొరకడం లేదు. పాలు, కూరగాయల ధరలు ఆకాశాన్ని కూడా దాటిపోయాయని పాలు లీటరు 15రూపాయలకు, కూరగాయలు కేజీ గ్రాము 12 రూపాయలకు అమ్ముతున్నారని వార్తలు చెబుతున్నాయి. ఈ అమానుష దోపిడీని అరికట్టడం స్థానిక ప్రభుత్వ సిబ్బంది పని. అందుబాటులో ఉన్న సరకును న్యాయమైన ధరలకు అమ్మించే చర్యలు తీసుకోవాలి. మార్కెట్‌పై ప్రభుత్వం ఇప్పుడైనా అదుపు నంపాదించాలి. బాధిత ప్రజానీకాన్ని ఆదుకోవడంలో అది ఎంతగానో దోహదపడుతుంది.

పంటలు, తోటలు ధ్వంసమై పాలాలు ఇసుక మేటవేసి నానా ఇడుమలకు గురి అయిన రైతును ఆదుకోవడానికి ప్రభుత్వాలు సత్వర నిర్ణయాలు కొన్ని తీసుకోవలసి ఉంటుంది. పురుల మీద పంట మునిగిపోయింది. ధాన్యం రంగు మారి ధర కోల్పోతుంది. ఇటువంటి ధాన్యాన్ని భారత ఆహారసంస్థ చేత కొనుగోలు చేయిస్తామని ప్రధాని హామీ ఇవ్వడం హర్షించదగిన అంశం. తుఫానుకు గురి అయిన జిల్లాలలో భూమిశిస్తు సమూలను సిలువుదల చేసినట్టు రెవిన్యూ మంత్రి ప్రకటించారు. పనిలో పనిగా, రైతుల సహకార రుణాల మాఫీని ప్రకటిస్తే అది సమయోచిత చర్య అవుతుంది. ఈ రుణాల మాఫీ బాగోతం ఇప్పటికే రైతులను నానా యాతనలకు గురి చేసింది. మాఫీ చేస్తారని కొన్నాళ్లు, చెయ్యరని కొన్నాళ్లు అయోమయావస్థకు గురి అయారు. ఎట్టకేలకు సహకార రుణాలలో సగభాగాన్ని భరించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కేంద్రం సగం భరిస్తే మిగతా సగం భరించడానికి సిద్ధమేనని రాష్ట్ర ప్రభుత్వం గతంలో నోరు జారింది. దానిని పాటించడమే పరమధర్మంగా భావించవలసి ఉంది.

కాలంగాని కాలంలో రాష్ట్రం కనీవినీ ఎరుగని జలప్రళయానికి దొరికిపోయింది. గాలీ నీరూ దొంగదెబ్బతీశాయి. ఈ దెబ్బనుంచి కోలుకోవడానికి తక్షణకృషి జరగవలసిఉంది. ప్రభుత్వాల దీక్షా దక్షతలలో లోపం కానరావడంలేదు. అది ఆచరణలో ప్రతిఫలించి ఈ కష్టం గట్టెక్కుతామని ఆశిద్దాము.

దేవీలాల్ కోటల బీటల్లోనే జైపాల్ విజయావకాశాలు

జనతాదళ్ మధ్యంతరపు అధ్యక్షుని ఎన్నికకై జరుగనున్న పోటీలో కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఆర్. బొమ్మైపై దళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ జైపాల్ రెడ్డి విజయం సాధించే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉపప్రధాని శ్రీ దేవీలాల్ బొమ్మై అభ్యర్థిత్వాన్ని భుజాన వేసుకుని ప్రచారం చేస్తున్నప్పటికీ ఫలితం లేకపోతున్నది. అనాటి జనతా పార్టీలోని పలువురు పెద్ద మనుషులు దేవీలాల్‌తోపాటు బొమ్మై వెనక నిలచివున్నప్పటికీ బొమ్మై ఓటమి ఖాయమేనని ఇంచుమించు తేలిపోయినట్టే పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ దేవీలాల్ స్వరాష్ట్రం హర్యానాలో బొమ్మై మెజారిటీ ఓట్లు పొందగలిగినా జైపాల్ అక్కడా గణనీయమైన సంఖ్యలోనే ఆ ఓట్లు పీల్చుకోడం ఖాయం. తనయుడు చౌతాలా, చౌతాలాను భుజానికెత్తుకుని తానూ చేసిన 'పాపా'ల ఫలితం ఇప్పుడక్కడ దేవీలాల్‌కు రూపంలో యీ ఎదురు కాబోతున్నది. కాగా బీహారు రాష్ట్రంలోని దళ్ యావత్తు ఒక్కటిగా జైపాల్ వెనుక నిలుస్తున్నదంటున్నారు. బీహారు ముఖ్యమంత్రి లల్లూ ప్రసాద్ యాదవ్ మాత్రమేకాక అక్కడ ఆయన ప్రత్యర్థి రామ్ సుందర్ దాస్ కూడా జైపాల్ రెడ్డే దళ్ అధ్యక్షుడు కావాలని కోరుతూండడం విశేషం! అక్కడ నూటికి నూరు మంది జైపాల్‌కు ఓట్లు వేస్తే ఆశ్చర్యం లేదు.

ఉత్తరప్రదేశ్ పరిస్థితి కూడా దేవీలాల్‌కు నిరాశనే గొల్పుతున్నది. ఇక్కడ ముఖ్యమంత్రి ములాయంసింగ్ దేవీలాల్‌కు అనుయాయి అన్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి, ఆయన అనుయాయులూ బొమ్మై అభ్యర్థిత్వాన్ని సమర్థింపుతారు. నిజమే. అయితే ఆయన మంత్రి మండలిలో 'నంబర్-టూ' స్థానంలో వున్న రియోతి రమణ్‌సింగ్, అలాగే కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ అజిత్‌సింగ్‌ల వర్గీయులంతా జైపాల్‌నే గట్టిగా సమర్థిస్తున్నారు.

ఇక రాజస్థాన్‌లో కూడా అజిత్ సింగ్‌వర్గం, వుంది. దానితోబాటు ఆ రాష్ట్రానికే చెందిన కేంద్ర పౌరవరఫరా మంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్దా కూడా దేవీలాల్ మీది వ్యతిరేకత కొద్దీ శ్రీ జైపాల్ రెడ్డినే సమర్థించడం ద్వారా కనిపిస్తూంది. బొమ్మైని ఓడించడం దేవీలాల్ కోరలు పీండివచ్చునని వారి ఆశ.

గుజరాత్‌లో బొమ్మైకి సగం మంచి ఓట్లు లభించే సూచనలున్నా, కాని దీనికి బదులుగా మహారాష్ట్రలో శ్రీ జైపాల్‌కు మెజారిటీ లభించనున్నది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పాండిచేరి, కేరళ-చివరకు కర్నాటకలో సైతం శ్రీ జైపాల్ బొమ్మెమీద కొంత కొంత మెజారిటీ సాధించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నై. ఒరిస్సా విషయానికి వస్తే అక్కడ ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ జైపాల్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించినవారిలో ఒకరు. కాని ఆయన పని ఇప్పుడు దిక్కుతోచని స్థితి అయింది. 'బొమ్మైని గెలిపించి నా పరువు కాపాడు' అని దేవీలాల్ స్వయానా వేడుకోడంతో ఆయన చేతులు కట్టి వేసినట్టయింది. శ్రీ బిజూపట్నాయక్ ఇప్పుడు ఏమి చేస్తారో మూడాలిసి వుంది.

బొమ్మై విజయావకాశాలు శూన్యంగా కనపడుతూండడం దేవీలాల్‌కూ ఆయన అనుయాయులకు ఏమాత్రం ఊహించనిదే. తనకు ఆయువు పట్టు అనీ, కట్టని కోట అనీ అనుకున్న ఉత్తరాదిలో దేవీలాల్ గోడలు బీటలు వారుతున్నాయనడానికి నిదర్శనాలు కనిపిస్తున్నాయి.

నిజానికి, మితిమీరిన అహంకారంతోను, తనయుడు చౌతాలాపై ధృతరాష్ట్ర వ్యామోహంతోనూ దేవీలాల్ చేయరాని పనులుచేసి, తాహతుకు మించిన ప్రకటనలు విసిరీ పలువబడ్డాడు. చివరకు ఈ మొరటు మనిషి దురుసుతనం ఆయన అనుయాయులూ, అభిమానులకే భరింపరానిదయ్యింది.

అనేక అనుభవాల తరువాత కాంగ్రెస్ పాలన రోసి, నేషనల్ ఫ్రంట్ పైన కొత్త ఆశలు నిలుపుకున్న అధికారంలోకి పంపిన- ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల- ప్రజలు కోరుకున్నదే మంచో దేవీలాల్ గ్రహించలేకపోయాడు. వారు కాంగ్రెస్ పాలనకు, కాంగ్రెస్ నాయకత్వం వ్యవహార సరళికీ, కాంగ్రెస్ నాయకుల ప్రజాస్వామిక వ్యతిరేక పెత్తందారీ పోకడలకు భిన్నమైన, స్వచ్ఛమైన పాలనను ఫ్రంట్ నుండి ఆశించారు. దేశంలో ఓ నూతన పరిపాలనా సరళిని, అట్టి వాతావరణాన్ని వారు కోరుకున్నారు. అలాంటి వారందరికీ, ఫ్రంట్‌కు పెత్తందారుగా తయారైన దేవీలాల్ సాగిస్తున్న తీరు రోత కలిగించడంలో ఆశ్చర్యంలేదు. ప్రజలలో వ్యక్తమవుతున్న అదే మనస్థితి దళ్ నాయకులు, కార్యకర్తల్లో కూడా వ్యాపిస్తూంది. దేవీలాల్ చేష్టలు వారికే మింగుడుపడనివయ్యాయి. దళ్ అధ్యక్ష ఎన్నికల్లో దేవీలాల్‌కు ఇప్పుడు ఎదురవుతున్న పరాభవం దాని ఫలితమే.

బొమ్మై ఈ ఎన్నికలలో ఓడిపోతే జరిగే అపారమైన నష్టం ఏదయినా, ఎవరికయినా వున్నదీ అంటే అది దేవీలాల్‌కే, ఆయనను నమ్ముకున్న వారికే మాత్రమే. ఈ ఓటమి తరువాత దేవీలాల్ ప్రతిష్ట- ఆయనకు కోటవంటి ఉత్తరాది రాష్ట్రాలలో- తూట్లు పడిపోతుందనే చెప్పాలి. అంతేకాదు, ఫ్రంట్ ప్రభుత్వంపైన, ప్రభుత్వ వ్యవహారాలపైన ఆయన పట్టు సడలిపోతుంది. కనుకనే ఇది బొమ్మై గెలుపు-ఓటమిల సమస్య కాదు, దేవీలాల్ రాజకీయ భవిష్యత్తుకు అగ్నిపరీక్ష!

ఈ 'అగ్ని' ప్రమాదం నుండి శ్రీ దేవీలాల్‌ను రక్షించడానికి తాపత్రయ పడుతున్నవారూ ఉన్నారు. వారిప్పుడు శ్రీ జైపాల్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించజేయాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

ఏమయినప్పటికీ దళ్ అధ్యక్ష ఎన్నికలు అనుకున్నట్టుగా జరిగితే దేవీలాల్‌కు గోడెబెబ్బ-చెంపదెబ్బ రెండూ తప్పకపోవచ్చు- ఇటు ఉత్తరాది రాష్ట్రాల్లో తన కోటలు బీటలువడడం, అటు ఫ్రంట్ ప్రభుత్వంపై తన పట్టు సడలడం!

బొమ్మై ఓటమి రూపంలోనే, శ్రీ దేవీలాల్‌ను ఇప్పటి వరకూ ప్రజాస్వామ్యానికి చేసిన అపచారాలు కాటుందడానికి పొంచివున్నై అని మాత్రం చెప్పవచ్చు.

-వైట్ కాలర్

మొదటి మహిళా ఐ.పి.ఎస్. అధికారి(ణి)

భారతదేశపు మొదటి మహిళా ఐ.పి.ఎస్. ఆఫీసర్ అయిన మనత కిరణ్ బేడీకి చెందుతుంది. ఈమె తన విధినిర్వహణలో ఎంతో ప్రతిభ, ధైర్యసాహసాలు ప్రదర్శించి ఎన్నో అవార్డులు గెలుచుకున్నారు. ఢిల్లీలో పార్కింగ్ ప్రదేశంలో కాకుండా పేరేపోట్ల ఆపి వుంచిన కార్లను క్రేన్‌లతో తొలగించివేసినవుడు ఢిల్లీ నివాసులు "ఈమె కిరణ్ బేడీకాదు, క్రేన్ బేడీ" అనేవారన్న సంగతి తెలిసిందే. అయితే ఒక లాయర్ చేతికి బేడీలు వేసినందుకు కిరణ్ బేడీ వివాదంలో చిక్కుకొన్నారు. 1972లో ఈమె ఐ.పి.ఎస్.లో చేరారు.

కిరణ్ బేడీ మంచి టెన్నిస్ క్రీడాకారిణి కూడా ఐ.పి.ఎస్.లో చేరకముందు ఈమె టెన్నిస్ క్రీడాకారిణి కూడా. ఐ.పి.ఎస్.లో చేరకముందు ఈమె టెన్నిస్‌లో జాతీయ మహిళా ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సాధించారు.

వినూమన్కడ్ విశిష్టత

ప్రపంచ టెస్ట్ క్రికెట్ చరిత్రలో బ్యాటింగ్ ఆర్డర్‌లో అన్ని స్థానాలలోనూ ఆడిన మనత వినూ మన్కడ్‌కు చెందుతుంది. ఈయన ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా కొన్ని సార్లు ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఒకోసారి వన్ డౌన్ బ్యాట్స్‌మన్‌గా, మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా, టైల్ ఎండర్‌గా ఇలా ఇదీ అది అని లేకుండా బ్యాటింగ్ ఆర్డర్‌లో అన్ని స్థానాలలోనూ ఆడి రికార్డు సృష్టించారు.

రాచనగర రాజకీయం

వేసవిలో ముంచుకొచ్చిన తుఫాను
విభేదాలు మరచి ఆదుకొనేదను

కోస్తా జిల్లాలలో ప్రకృతి విలయతాండవం చేసింది. మండువేసవిలో వెనుతుఫాన్ రావడం ఇటీవల కాలంలో ఇది రెండవసారి. 1969 మే 16వ తేదీన తుఫాన్ వచ్చి గుంటూరు జిల్లాను ముంచివేసింది. తిరిగి ఇప్పుడు మే నెలలోనే తుఫాన్ ప్రళయాన్ని సృష్టించింది.

1977 నవంబర్‌లో దివిసీమలో చెలరేగిన హాహాకారాలూ, ఆర్తనాదాలు ప్రజల స్మృతి నుండి పోకుండానే ఇప్పుడు అదే ప్రాంతంలో తుఫాన్ తీరాన్ని దాటింది. ప్రజాజీవనాన్ని స్తంభింపచేసింది. కోస్తా జిల్లాలు దద్దరిల్లిపోయాయి. ప్రజానీకం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది.

వాతావరణ పరిశీలన కేంద్రం అత్యంత ఆధునిక విజ్ఞానంతో ఎప్పటికప్పుడు చేసిన హెచ్చరికల మూలంగా ఈసారి ప్రాణనష్టం ఎక్కువుగా జరగలేదు. అయితే ఆస్తినష్టం వివరాలు ఇంకా అందవలసి వున్నప్పటికి వేలకోట్ల రూపాయలలో వుంటుందనేది నిర్వివాదం.

ప్రకృతి వైపరీత్యం వల్ల ఏర్పడిన నష్టం నుండి మనిషి తేరుకోవడం చాలా కష్టం. అయితే ఇటీవల తుఫానులు పరిపాటి కావడంతో స్వల్ప వ్యవధిలోనే కోస్తా జిల్లాలు ఒక్కొక్కటి తరచు తుఫాను బారిన పడుతున్నాయి.

ఈసారి తుఫాన్‌వల్ల ఆస్తినష్టం విపరీతంగా జరిగింది. పూరిళ్లతో పాటు పక్కా ఇళ్లు, భవంతులు నేలమట్టాలకు నేలకొరిగాయి. పంట నష్టం తక్కువైనప్పటికి, పండ్లు ముఖ్యంగా అరటి, కొబ్బరి, నిమ్మ వంటి తోటలు సర్వనాశనమయ్యాయి.

ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందన్న వార్త వచ్చినప్పటి నుండి పాలనా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఆయా జిల్లాలకు సీనియర్ అధికారులను పంపారు. ఎటువంటి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనడానికి నిధులు ఖర్చుకు వెనుకాడకుండా వుండేటట్లు అధికారులను ఆదేశించారు. అంతేకాక ప్రమాదాన్ని గమనించి డాక్టర్ చెన్నారెడ్డి తమ అమెరికా పర్యటననువాయిదా వేసుకోవడం ఆయన పరిపాలనా దక్షతను, రాజకీయ చాతుర్యానికి తార్కాణంగా పేర్కొనవచ్చు.

1977 నవంబర్‌లో తుఫాన్ వచ్చినప్పుడు, ఇప్పుడు కూడా కేంద్ర రాష్ట్రాలలో పేర్వేరు ప్రభుత్వాలు వున్నాయి. అప్పుడు జనతా ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో వుండగా ఇప్పుడు జనతా దళ్ ప్రభుత్వం అధికారంలో వుంది. ఆ తుఫాను, ఈ తుఫాను సమయంలో కూడా రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది.

1977లో దివిసీమలో ఉప్పెన వచ్చిన సమాచారం అందినప్పుడు అప్పటి దేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ హైదరాబాద్‌లో వున్నారు. ఆయనకు ఈ సమాచారం చెప్పి ఆ ప్రాంతాన్ని సందర్శిస్తారా అని విలేకర్లు అడినప్పుడు ఆయన ప్రతిస్పందించలేదు. అయితే ఆయన ఇక్కడ వుండగా మృతుల సంఖ్య వివరాలు ఇంకా అందలేదు. మర్నాటి నుండి మృతులసంఖ్య వేలు దాటుతూ వచ్చింది.

అయితే ఈసారి తుఫాన్ విషయంలో రాష్ట్రం, కేంద్రం మధ్య సంఘర్షణకు అవకాశం లేకపోవడం శుభపరిణామం.

ప్రధాన మంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ రాష్ట్రంలో పర్యటిస్తానని, తుఫాన్ సమాచారం అందగానే ప్రకటించటం ముదావహం. కేంద్ర బృందాల నివేదికలతో నిమిత్తం లేకుండానే కేంద్రం తొలి విడతగా రు. 86 కోట్లు సహాయాన్ని ప్రకటించి ఔదార్యాన్ని ప్రదర్శించింది. తుఫాన్ వల్ల మృతి చెందిన వారికి నష్టపడిన వారికి పార్లమెంట్ ఉభయ సభలు కూడా సంతాపాన్ని తెలుపుతూ తీర్మానించాయి. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలకు కలిగిన నష్టాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. ఎంత చిన్న ఓదార్పు మాట అయినావారిలో నిబ్బరం పెంచడానికి తోడ్పడుతుంది. అందులో అధికారంలో ఉన్నవారు ప్రభుత్వాధినేతలు ఆ ప్రాంతాల్లో పర్యటించడం వల్ల ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవడం ప్రజలకు కొంత ఉపశమనం కలుగుతుంది.

ఇప్పుడు విశాఖపట్టణం ఉభయ గోదావరి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఆస్తినష్టం తోటలకు నష్టం ఎక్కువగా సంభవించింది.

ఈ ప్రజానీకాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వ యంత్రాంగం కదలడంతో పాటు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రధాన భూమిక నిర్వహించాల్సి ఉంది. ఇందులో రాజకీయాలకు తావులేదు. అయితే ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం ఆంధ్రప్రదేశ్‌లో ఒక వ్యసనంగా తయారయింది. ప్రజల కష్టాలు నష్టాలు గురించి ఆలోచించవలసిన సమయం రాజకీయ పార్టీలకు ఆసన్నమయింది. ఈ విషయంలో నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన బాధ్యత కర్తవ్యం అన్ని రాజకీయ పార్టీలపై ఉంది.

శాసనమండలి

రాష్ట్రంలో శాసనమండలి పునరుద్ధరించాలని కోరుతూ శాసనసభ జనవరిలో తీర్మానం చేసి పార్లమెంట్ ఆమోదానికి పంపింది. శాసనమండలి ని ఏర్పాటు చేసే బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించడానికి కేవలం లాంఛనం మాత్రమే.

పార్లమెంట్ ప్రస్తుత సమావేశాలలోనే బిల్లు ఆమోదం కాగలదని వార్తలు అందుతున్నాయి.

శాసనమండలి ప్రజలచే తిరస్కరించబడిన వారికి రాజకీయ పునరావాసం కలిగించేది కాదనేది కొందరి వాదం. ఈ వాదం సమర్థనీయం అయినప్పటికి నడుస్తున్న రాజకీయాల్లో కొందరు నాయకులకు వ్యక్తులకు రాజకీయ పునరావాసం ఏర్పడకుండా ఎవరూ నివారించలేకపోతున్నారు. కొందరు అవాంఛనీయ శక్తులకు శాసనసమండలి నిలయం కారాదనే విధానం మంచిదే.

అయితే ఎవరెన్ని విమర్శలు చేసినప్పటికీ ప్రజాస్వామ్యం అర్థవంతం కావడానికి రాష్ట్రస్థాయిలో కూడా ఉభయ సభలు ఉండడం శ్రేయస్కరమే.

ఇప్పుడు రాష్ట్రంలో శాసనమండలి ఏర్పాటు కావడంవల్ల దాని ఏర్పాటును ప్రతిఘటించిన వారి కంటే దాని ఏర్పాటును కోరిన పాలకపక్షమే ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటుంది.

శాసనమండలిలో ప్రాతినిధ్యం కోసం అర్రులు చాస్తున్న వారి సంఖ్య అత్యధికంగానే ఉంది. అందులో స్థానాల సంఖ్య 96 కాగా, 12 స్థానాలు గవర్నర్ నామినేట్ చేసేవి ఉంటాయి. స్థానిక సంస్థలు, ఉపాధ్యాయులు, పట్టభద్రుల నియోజకవర్గాలు, శాసన సభ స్థానాల నుండి ఎన్నికలు జరుగుతాయి. ఇందులో కొన్ని ప్రతిపక్షాలకు వెళ్లడం కూడా మామూలే.

పాలకపక్షం శాసనమండలిలో సంపూర్ణమైన మెజార్టిని సాధించుకోవడం సహజమే. అయితే వివిధ వర్గాలకు ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పించడం, అందర్నీ సంతృప్తి పరచడం ముఖ్యమంత్రి ఎదుర్కోవలసిన మరో ప్రధాన సమస్య దగ్గరలోనే ఉంది.

రైతు కూలీ సభ

కడపిన ఆదివారం వరంగల్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సభ రాష్ట్ర రాజకీయాలలో గొప్ప పరిణామంగా చెప్పుకోవచ్చు. దాదాపు 8 లక్షల మంది మహాసభలకు హాజరైనట్లు అంచనా.

ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘ సభలకు పీపుల్స్‌వార్ గ్రూప్ సి.పి.ఐ. (ఎం.ఎల్) మద్దతు ఉంది. ప్రభుత్వం గానీ, పెట్టుబడిదారీ, పెత్తందారీ వర్గాల అధీనంలో ఉన్న రాజకీయ పార్టీల అందులోని రైతు కూలీ సంఘ మహాసభ శ్రామిక, కార్మిక, దళిత వర్గాల ప్రజల ఆదరాభిమానాలు ఇంతగా ఉంటాయంటే, ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధుల సభలో ప్రవేశిస్తున్న రాజకీయ పార్టీలన్నీ ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. దేశంలో ఇటీవల కాలంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఇంత మంది ప్రజానీకాన్ని సమీకరించలేదంటే అతిశయోక్తి కాదు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నక్సలైట్ వర్గాల పట్ల అనుసరిస్తున్న ఉదారవైఖరి వల్ల వరంగల్ సభకు ఇంత మంది హాజరుకావటానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు. గత ప్రభుత్వాలు అనుసరించిన దమనకాండకు వ్యతిరేకంగా నక్సలైట్ల వర్గాలన్ని తమ శాయశక్తులా ఇంత పెద్ద ఎత్తున జనసమీకరణకు పూనుకొన్నాయి. ప్రభుత్వం ఎంతమాత్రం జోక్యం చేసుకోకపోవడం వల్ల ప్రజాస్వామ్య విలువలను కాపాడినట్లు అయింది.

రైతు కూలీ సంఘంగానీ, దానికి మద్దతు ఇస్తున్న నక్సలైట్ల వర్గాల గానీ ఇప్పటికైనా హింసాకాండకు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్య పద్ధతిగా ఎన్నికలలో పాల్గొని తమ బలాన్ని సమీకరించుకుంటే దానిని ఆక్షేపించేవారు గానీ, విమర్శించే వారు గానీ ఉండరు. బులెట్‌తో బ్యాలెట్ ద్వారా సమస్యల పరిష్కారానికి వారు ముందుకు రావాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను ఆకాక్షించేవారు కోరడం తప్పు చేసేది ఏమీలేదు.

-ఎస్. పాపయ్యశాస్త్రి

అన్యాయమైపోయింది, సుప్రియ!

'పెద్దయ్య' దేవీలాల్‌గారి ఇంటా 'పిల్లతాలాకం' కొదవులేదు. పురాతన గ్రామీణ - జాట్ సంస్కృతికీ, జీవన పరంపరకీ ఆ యిల్లు ప్రతిబింబం. ఆ ఇంటి పురుషుల్లో పెళ్ళాములుండవచ్చుగాక, పేరింటి కావురాలుండచ్చుగాక, కాని పేరుకుందేలు లేవు!

అలాగే ఆ ఇంటి బుగబిడ్డల్లో ఎన్ని పేగుపట్లయినా సాగుతూండవచ్చుగాక, ఆ యింటి స్త్రీజనంలో అదేద్యమయిన బక్కత (కుంతీ-గాంధారీ ఆ సీమవారే సుంతీ!) అందుకు కారణం ఆ పదతులందరూ ఆ యింటికి రావడానికి ముందు పుట్టిపెరిగినవారు. అక్కచెల్లెళ్లు, అలాటి బంధురాల్లో అయివుంటూండడమేనంటారు.

అలాంటి 'పెద్దయ్య'గారింటో గత పెల ఓ పెళ్ళి వివాదంలేకుండా జరిగిపోయింది. పెద్దయ్యగారి పెద్ద కుమారుడు చౌతాలాలో సాబ్ ఉన్నాడుగదా, మీరు వినే వుంటారు, మేహం ప్రసిద్ధుడు! ఆ చౌతాలాగారికి అభయ్‌సింగ్ అనే అబ్బాయిబాబు ఓ కుర్వాడు. ఆ మధ్య నెన్నాదో ఢిల్లీ స్టార్ హోటల్‌లో ఓ యువతి మీద పౌరషమూపి తాత దేవీలాల్ పేరును బజారుకుపట్టి లాగిన ప్రబుద్ధుడితడే! అదిగో ఆ అభయ్ బాబుది పెళ్ళి!

స్వగ్రామం తేజఖేరాలో తాతగారింట అభయ్ పెళ్ళాడిన కన్య 18 ఏళ్ళ కాంత! పేరానికి ఈ కాంత కన్య అగువో కాదో కాని, గత ఏడాది ఢిల్లీవద్ద దేవీలాల్‌గారి తోట జిల్లాలో అభయ్‌సింగ్‌గారి ప్రేమ కళత్రం సుప్రియ మాత్రం తుపాకి తూటాకి ప్రాణాలు బలిచ్చింది. ఆమె ఆత్మహత్యచేసుకు మరుటించిందనే-పోలీసులతన్న మిగతా- అందరి విశ్వాసం. ఆత్మహత్య చేసుకోవాల్సిన పనేమిటంటారా - ఇదిగో ఈ 'కాంత' అనే ఆమె, ఆమెకు పరయావాళ్లెవరట! అయితే అభయ్‌సింగ్‌గారు ఈమెతో శృంగారం వెలగబెట్టడం కల్లా నామాశాత్ భక్త తమ అనవసరం అనుకుని ఆమె ఆ పని చేసిందంటారు. అవునో కాదో కాని, ఇప్పుడా

అధికారుల కృషికి లావు అభినందన

విజయవాడ, మే 12 [నవవార్త] : తుఫాను బాధితులకు సహాయ చర్యలు అమలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర సి.పి.ఎం. కార్యదర్శి శ్రీ లావు బాలగంగాధరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఆదుకోవాల్సినన్నది చాలా వుందనీ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలైన సహకార చర్యలు ఉధృతం చేయాలని ఆయన కోరారు. కేంద్రం 86 కోట్ల రూపాయలు నిధి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం హర్షించ తగినదనీ, అయితే, ఒంతటితో సరిపెట్టకోక తనవంతు సహకారం అందించాలని ఆశాభావం శ్రీ లావు వ్యక్తం చేశారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికపైన చర్యలు చేపట్టకపోతే అంటువ్యాధులు ప్రబలిపోతాయని ఆయన హెచ్చరించారు.

మందడిలో సరఫరా, కరెంటు సరఫరా తక్షణం పునరుద్ధరించాలని, నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలని ఆయన డిమాండు చేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలేకాక తుఫాను బాధితులను ఆదుకోడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని శ్రీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యకర్తలు, కమిటీలు సహాయ కార్యక్రమాల్లో సమన్వయం కావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

వైద్యబృందాల తరలింపు

గుంటూరు, మే 12: జిల్లాలో తుఫాను ప్రభావం కారణంగా భారీ వర్షాలు, వెదురుగాలుల సంభవించిన్నల్లో గాయపడినవారికి వైద్య సహాయం అందజేసేందుకు ఏడు మండలాల్లోని నిర్వాసితులకు వైద్య సహాయం అందజేసేందుకు వైద్య బృందాలను పంపినట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ యస్. జగన్నాథరావు తెలిపారు. నిజాంపట్నం, బాపట్ల, పిట్టలవానిపాలెం, కర్లపాలెం, వేమూరు, నగరం, కొల్లూరు మండలాలకు 12 వైద్య బృందాలు, 60 పారా మెడికల్ బృందాలు వెళ్ళినట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క మండలానికి పది పారా మెడికల్ బృందాలు, రెండు వైద్యబృందాలను కేటాయించారు. ఒక్కొక్క బృందంలో ఇద్దరు డాక్టర్లు, పదిమంది సిబ్బంది ఉంటారని ఆయన తెలిపారు.

తుఫాన్ దెబ్బకు 25 లక్షలు నష్టం

బందరు, మే 12 [నవవార్త] : స్థానిక ఎన్.వి.హైస్కూల్, కళాశాలలో తుఫాన్ దెబ్బకు ఫర్నిచర్, సైన్సుకు సంబంధించిన పరికరాలు ధ్వంసమైనాయి. సుమారు రు. 25 లక్షల నష్టం వాటిల్లి వుండవచ్చునని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.



హనుమాన్ జంక్షన్ సమీపంలోని రామములేరు వరదనీరు ఉధృతరూపం దాల్చి ఉండడంతో అవ్వనమీదు వరకు వెళ్లి వెనుదిరిగి వస్తున్న సమయంలో వరదనీటిలో చిక్కుకొని ఆగిపోయిన ఆర్.టి.సి. బస్సు.

తుఫానుకు ఒకరు బలి

నాయుడుపేట, మే 12 (నవవార్త): మూడురోజులుగా కురిసిన వర్షాల కారణంగా ఉత్తమ నెల్లూరు గ్రామంలో శ్రీ పి. సుబ్రమణ్యంరెడ్డి (40) అనే వ్యక్తి మృతి చెందినట్లు అధికార వర్గాలు తెలిపాయి. వాకాడు, చిట్టామూరు మండలాలలో విద్యుత్, టెలిఫోన్ స్థంబాలు కూలి పోవడంతో కమ్యూనికేషన్లకు తీవ్ర అంతరాయం కలిగింది. ఉత్తమ నెల్లూరు, కొత్తపట్టణం, సద్దవరం గ్రామాలలో ఇళ్లు పూర్తిగా కూలిపోయాయి. వాకాడు, చిట్టామూరు మండలాలలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని అధికార వర్గాలు తెలిపాయి.

తుఫాను బాధితులకు ఆర్థికసహాయంచేయాలి

బందరు, మే 12 (నవవార్త): తుఫాను బాధితులకు తక్షణ సౌకర్యం అందించటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) కార్యదర్శి శ్రీ కె. మదుసూదనరావు ఆరోపించారు. తుఫాను దెబ్బకు ఇళ్లు, ధాన్యం కోల్పోయిన వారికి కనీసం తల దాచుకోవటానికి నీడైనా దొరకటం లేదని ఆయన తెలిపారు. పట్టణంలో, ఇతర గ్రామాలలోను ఇళ్ళు కోల్పోయినవారికి కనీసం 50కిలోల బియ్యం, 10లీటర్ల కిరోసిన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బాధితులను ఆదుకోవాలి

గుంటూరు, మే 12 (నవవార్త): జిల్లాలో తరిగి మూడురోజుల పర్యంతం వరకు బాధితులకు అహారపు పొట్లాలు, కేషన్ ఉచితంగా అందించాలని, నిత్యావసర వస్తువులను విపరీతమైన ధరకు అమ్ముతున్న వారిపై చర్య తైకొనాలని సి.పి.ఎం. జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ పుతుంబాక వెంకటపతి, నగర కార్యదర్శి శ్రీ లందా మాదవరెడ్డి, నాయకులు శ్రీ కె. రామిరెడ్డి, శ్రీ కె. సాంబయ్య, పై. నేతాజి, పై. శ్రీనివాస్ తదితరులు గుజ్జనగుళ్ళ, స్తంభాలగరువు, బృందావన్ గార్డెన్స్, నెహ్రూనగర్, పాత గుంటూరు, పల్లపాడు, బ్రాడీపేట, శ్రీనివాసరావు తోట వేసేత కార్మికుల కాలనీలు సందర్శించి బాధితులను పరామర్శించారు.

పల్లపు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే మోటార్ల ద్వారా తోలించాలని, వెంటనే జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులకు బట్టలు, గృహ నిర్మాణానికి అవసరమైన సామగ్రి అందించాలని, బాధితులకు పర్మా ఇళ్ళు నిర్మించాలని, లోడ్ల ప్రక్క నివసించే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, చేనేత కార్మికులను ఆదుకోవాలని, విద్యుచ్ఛక్తి పునరుద్ధరణకు వెంటనే తగు చర్యలు గైకొనాలని కోరారు.

పట్టణంలో భారీ ఎత్తున నష్టం జరిగినా ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు నామమాత్రమేనని శ్రీ వెంకటపతి విమర్శించారు.

సత్వర సహాయానికి పలువురి అభ్యర్థన

విజయవాడ, మే 12 (నవవార్త) : శుక్రవారం ఉదయం నుండి బుడమేరు నీటిమట్టం పెరుగుతూండడం వల్ల సి.పి.ఐ. నగర కార్యదర్శి శ్రీ కె. సుబ్బరాజు ఆందోళన వ్యక్తం చేశారు. పాయకాపురం, ఆయోధ్యనగర్, రాజరాజేశ్వరీపేటలకు బుడమేరు నీరు ప్రవేశించకుండా యుద్ధప్రాతిపదికపైన లాకులు, తూములను పూడ్చివేయాల్సిందిగానూ, బుడమేరు బ్రిడ్జిమీద ప్రవాహానికి ఆటంకంగా వున్న తూటాలకును తొలగించాల్సిందిగా ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

తుఫాను కారణంగా నష్టాలకు గురైన పలు సహాయ శిబిరాల్లో తలదాచుకుంటూన్న వేలాది మంది నిరాశ్రయులకు వారంరోజులకు సరిపడా బియ్యం, ఎప్పులు, నూనె, పాలపొడి, కిరోసిన్ తదితర సరుకులు పంపిణీ చేయాలనీ, సహాయ శిబిరాల వద్ద వైద్య సదుపాయం ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని, టీకాలనంతత్వరగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తుఫాను బాధితుల సహాయశిబిరాలను శ్రీ సుబ్బరాజు, శ్రీ ఆలబాబు తదితరులు సందర్శించి, బాధితులను పరామర్శించారు.

పెంబేటి ఉర్దూ స్కూలులోని సహాయ శిబిరంలో మృతి చెందిన ఆరేళ్ల నందిపాటి సైదులు మృతదేహాన్ని సందర్శించి సహాయాలాన్ని రెవిన్యూ అధికారులకు వారు తెలియార్చి ఎస్.ఎల్.పి.యు. కళాశాలలోను, తేలప్రోలు రాజా స్కూలులోనూ వున్న బాధితులకు సి.పి.ఐ. భోజన సదుపాయాలు కల్పించిందని శ్రీ సుబ్బరాజు పేర్కొన్నారు. తుఫాను ప్రమాద హెచ్చరిక తెలిసి కూడా నగర మేయర్ రెండురోజులుగా నగరంలో లేకుండా వెళ్లడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు.

తుఫాను బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలనీ, పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతూ విప్లవకారులు వామపక్ష కేంద్రం (మార్క్సిస్టు-లెనినిస్టు) నగర శాఖ ఒక ప్రకటన చేసింది. కార్యదర్శి శ్రీ టి. పూర్ణచంద్రరావు సహాయ కార్యక్రమాల్లో మధ్య దళారులు తలత్తకుండా ప్రత్యక్షంగా ప్రజలకు అందజేయాల్సిందిగా అధికారులను ఆయన కోరారు.

పాలప్యాకెట్లనీ, రైలుకట్ట ప్రాంతాల వాసులు, కొండ ప్రాంతవాసులు 600 మంది నిరాశ్రయులు సర్యుడ్ అప్పల స్వామి కాలేజీ యూజమాన్యం కాలేజీలో ఆశ్రయం కల్పించి టిఫిన్ ఏర్పాట్లు చేశారు. మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు, కళాశాల అధ్యక్షులు శ్రీ రాంపిల్ల సూర్యనారాయణ, కార్యదర్శి శ్రీ గడ్డం సుబ్బారావు, ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు శ్రీ పిల్లా వెంకటేశ్వరరావు, రాంపిల్ల జయప్రకాశ్, తమ్మిన విజయకుమార్ ఆధ్వర్యంలో రోజూ రెండు పూటల భోజన ఏర్పాట్లు చేసినట్లు శ్రీ గడ్డం సుబ్బారావు తెలిపారు.

సహాయం అందకపోతే ఫోన్ చేయండి

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.కె. బేగ్ తుఫాను పీడిత ప్రదేశాలను సందర్శించి వారిని పరామర్శించారు. నగర మున్సిపల్ కమీషనర్, పోల్ట్ ఆఫీసర్లు, సబ్ కలెక్టర్లను కలిసి తుఫాను బాధితులకు సహాయ చర్యలు, పారిశుద్ధ్య కార్యక్రమాల్ని సత్వరమే వేగంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సహాయం అందకపోతే తనకు సమాచారం తెలుపవలసిందని, తనకు ఫోన్ చేస్తే అధికారుల దృష్టికి తీసుకు వచ్చి ఏర్పాట్లు చేస్తానని ఆయన తెలిపారు.

కృష్ణలంక పాట్టి శ్రీరాములు హైస్కూలులో కృష్ణలంక తుఫాను బాధితులకు శ్రీయుతులు పంచకర్ల సుబ్బారావు, రావిమళ్ల రాంబాబు, ఎం.డి. గౌసు, కోడెబోయిన శాయిబాబు, బాసా వెంకటేశ్వరరావు తదితరులు భోజన సదుపాయాలు కల్పించారు.

వాణీ విద్యాలయం, వీధి రాజయ్య మేడ, వి.ఎం.సి. పాఠశాల, కూర్మయ్య స్కూళ్లల్లోని ఆశ్రితులకు మాజీ మేయర్ శ్రీ లంకా గోవిందరాజులు నాయకత్వాన యువజన సమాఖ్య నాయకులు శ్రీయుతులు లంకా నాగేశ్వరరావు, కొండవల్లి కృష్ణ, పెదబాబు, కె. సుబ్బారావు తదితరులు 5 బస్తాల బియ్యం పంపిణీ చేశారు.

తుఫాను బాధితులకు సహాయ చర్యలు చేపట్టే ప్రభుత్వ సంస్థలకు అవసరమైన సహాయం అందజేయగలమని కృష్ణా జిల్లా హోల్‌సేల్ డ్రగ్ డీలర్ యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. రోశారావు ఒక ప్రకటనలో తెలిపారు.

తుఫాను బాధితులకు ఇళ్లుకూలిపోయిన వారికి పర్మా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనీ, జనరల్ ఇన్సూరెన్సు కంపెనీల సర్వేయర్లు, పాలసీదార్లు నష్టం జరిగిన వివరాలు తెలిపిన వెంటనే ముందుకు కదలి అంచనాలు చేసి సత్వర సహాయం అందించాలని జనచైతన్య వేదిక కన్వీనర్ శ్రీ కాట్రగడ్డ వెంకటనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పండిత పరిషత్ విజ్ఞప్తి

ప్రకృతి విలయతాండవంలో కోస్తా జిల్లాల ప్రజలకు జరిగిన నష్టాన్ని, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర కార్యవర్గం సంతాపం తెలిపింది. ఈ విపత్కర సమయంలో ఉపాధ్యాయ పండితులు 'ముఖ్యమంత్రి సహాయనిధి'కి విరివిగా విరాళాలివ్వాలని పరిషత్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శ్రీ పి.ఎస్.ఆర్. కృష్ణశాస్త్రి అధ్యక్షతన జరిగిన సమావేశం తీర్మానించినట్లు కాశాధికారి శ్రీ ఆంజనేయులు, కార్యదర్శి శ్రీ కోటేశ్వరరావులు తెలిపారు.

6వ తరగతి నుంచి హిందీ తిరిగి ప్రవేశపెట్టడానికి మంత్రివర్గం నిర్ణయించడం పట్ల పండిత పరిషత్, పండిత భారతి సంపాదక మండలి తమ హర్షాన్ని వెల్లడించాయి.

ప్రజాతంత్ర యువజన సమాఖ్య విజ్ఞప్తి

తుఫాను తాకిడికి గురయిన ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ప్రజాతంత్ర యువజన సమాఖ్య కార్యకర్తలు సహాయ కార్యక్రమాలను చేపట్టాల్సిందిగా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి శ్రీ మిరియం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు వెంటనే రంగంలోకి దిగి పునరావాసం, ఆహారం, బట్టలు అందజేయాలని ఆయన కోరారు.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

ప్రకృతి వైపరీత్యంలో సర్వస్వం కోల్పోయిన ప్రజలను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కృష్ణా జిల్లా ప్రజా సమస్యల పోరాట సమితి అర్గనైజర్ శ్రీ ఇప్పిరెడ్ల వెంకటేశ్వరరావు ఒక ప్రటనలో విజ్ఞప్తి చేశారు.

రైల్వే వారికి సహాయానికి వినతి

తుఫాను బీభత్సంలో నష్టపోయిన రైల్వే కార్మికులకు ప్రభుత్వం తరువున ఒకనెల వేతనం అడ్వాన్సుగా ఇవ్వాలని నేషనల్ ఫోరం ఆఫ్ రైల్వేమెన్, కాంగ్రెస్ డివిజన్ కమిటీ అధ్యక్షులు శ్రీ మీర్ అబ్బాస్ అలి ఒక ప్రకటనలో కోరారు.

చీరాలలో అపారనష్టం

చీరాల, మే 12 (నవవార్త) : తుఫాను బీభత్సానికి చీరాల పట్టణంలో ప్రాణనష్టంతోపాటు ఆస్తినష్టం కూడా అపారంగా వాటిల్లింది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం చీరాలలో నలుగురు, వేటపాలెం మండలం కొత్తపేటలో ఒకరు, పిపుపులపాలెంలో ఇద్దరు, పిట్టవానిపాలెంలో ఒకరు, తుఫాను వల్ల సంభవించిన ప్రమాదాలలో మరణించారు.

అల్లూరుకు సమీపంలోని కొత్తపల్లంలో ఉప్పటూరు కోటమ్మ అనే మహిళ మరణించిందని, ప్రకాశం జిల్లా గుడ్లూరులో ముగ్గురు మరణించినట్లు కలెక్టర్ శ్రీ పి. లబ్బన్న తెలిపారు.

విద్యుత్ తీగెలు, టెలిఫోన్ తీగెలు తెగి రోడ్లపై వ్రేలాడుతున్నాయి. రహదారులపై పడిన వృక్షాలను అర్లండర్ వారి బృందాలు సోమవారం సాయంత్రానికి రాకపోకలకు సౌకర్యం కల్పించారు. చీరాలలో 215 మి.మి. వర్షపాతం నమోదయ్యింది. పలు గ్రామాలలో నిల్వ చేసుకున్న ధాన్యం, చేరుశనగ వంటివి తడిసిపోయాయి. పశువులు, కోళ్ళు అధిక సంఖ్యలో చనిపోయినట్లు వార్తలందుతున్నాయి.

చీరాల పౌరప్రసాద్ నగరంలో అమృత అనంతలక్ష్మి (55) అమె మనుమరాలు వెంటనాగతులసి (5), తన్నీరు వెంకయ్య (50) మరణించారు. గుర్తు తెలియని మరో వ్యక్తి స్థానిక కీర్తి హోటల్ వద్ద మరణించి ఉండగా కనుగొన్నారు. ముక్కోణం పార్కు వద్ద ఒక యువకుడు మృతి చెందాడు. వేటపాలెం మండలం కొత్తపేటలో మండూరి రంగమ్మ (70) అనే వృద్ధురాలు పూరిపాకలో మరణించి ఉన్నది.

పిట్టవానిపాలెంలో గోడమీద ఉన్న పిన గంగయ్య (18) అనే యువకుడు ఉన్నపళంగా కాగా ఎవో వ్యక్తి గాయపడ్డారు. ఈపురుపాలెంలో ఇరువురు, వేటపాలెంలో ఒకరు మరణించినట్లు తెలియవచ్చింది.

ప్రభుత్వాధికారులు ఎంతో వ్యయప్రయాసలకోర్చి తీరప్రాంతవాసులను రక్షిత ప్రాంతాలకు తరలించి ప్రాణనష్టం వాటిల్లకుండా చేయగలిగినప్పటికీ పట్టణంలోనే పలువురు మృతి చెందటం దురదృష్టకరం.

చీరాల పరిసరాలలో 92 రక్షణ శిబిరాలను ఏర్పరచినట్లు కలెక్టర్ శ్రీ పి. లబ్బన్న తెలిపారు. ఇందుకుగాను 124 వాహనాలనుపయోగించి 109 గ్రామాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారని, 52 వేల రూపాయల ఖర్చు అయినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినందున రక్షిత మంచినీటి కోసం నెల్లూరు నుంచి జనరేటర్ తెప్పిస్తున్నట్లు తెలిపారు. మరణించిన స్థానిక కుటుంబాల సభ్యులకు రు. 5 వేలు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లిస్తున్నట్లు చెప్పారు.

కిరోసిన్ తగినంత నిల్వలను డీలర్ల వద్ద ఉంచామని, బ్లాక్‌లో కొనడం నేర నమోదిదని, బ్లాక్‌మార్కెట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఆయన అన్నారు.

తీరప్రాంతవాసులను రక్షిత ప్రాంతాలకు తరలించడం వల్ల ప్రాణనష్టం లేకుండా చేయగలిగామనీ, ఇందుకై కృషి సల్పిన ప్రతి ఒక్కరికీ కలెక్టర్ అభినందించారు.

చీరాలలో సహాయక చర్యలను శ్రీ ఎ. రమోత్తమరావు ఐ.ఎ.ఎస్., శ్రీ ఎ.ఎస్. సుకుమార్ ఐ.ఎ.ఎస్.లు పర్యవేక్షించారు.

నష్టం వాటిల్లిన పూర్తి వివరాలను శుక్రవారం నుంచి సేకరిస్తామని కలెక్టరు తెలియజేశారు.

UPSC

Advt. No. 9

Applications on prescribed form are invited by the 31st May, 1990 (7th June, 1990 for applicants from abroad and to those posting applications from Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North Eastern region, Ladakh division of J&K State, Sikkim, Pangi sub division of Chamba, Lahaul & Spiti districts of Himachal Pradesh). Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post.

AGRICULTURE MINISTRY

1. One Asstt Dir, Central Poultry Breeding Farm, Deptt of Agri & Coop. Rs. 2200-4000 (T.E. Rs. 3036). 35 yrs. EQ : (i) Deg in Veterinary Sc or Agri with Animal Husbandry as one of the subjects or eqv. (ii) Post Grad trg in Poultry Husbandry from a recog Univ/Instn or eqv. (iii) 3 yrs exp in running a large poultry farm or res in any aspects of poultry dev.

COMMUNICATIONS MINISTRY

2. One Manager, Mail Motor Service, Deptt of Posts. Rs. 2200-4000 (T.E. Rs. 3036). 35 yrs EQ : (i) Deg in Mech or Automobile Engg or eqv. (ii) 3 yrs trg or exp of Motor Transport Traffic incl maintenance of a large fleet of Motor Vehicles in a Govt or Semi Govt Orgn or commercial concern of repute.

DEFENCE MINISTRY

3. Five Sr Scientific Offcrs, Gr I, Deptt of Def Prod & Supplies. *(1 post resvd for ST).* **Rs. 3000-4500 (T.E. Rs. 4140) 35 yrs. EQ :** (i) Atleast IInd Cl Deg in Mech/Automobiles/Electrical Engg or eqv. (ii) 4 yrs pract exp in prod/dev/quality assurance in the field of Mech/Automobiles/Electrical Engg

4. Five Translators (Russian/English), Indian Air Force. *(1 post each resvd for SC & ST).* **Rs. 2000-3200 (T.E. Rs. 2760). 30 yrs. EQ :** (A) Bachelor's deg in Russian language with English as compulsory or an elective subject or eqv. OR (B) (i) Bachelor's deg preferably in Sc with English as a compulsory or an elective subject or eqv. (ii) Dip eqv to Interpretership standard in Russian language or eqv.

FINANCE MINISTRY

5. Eighteen Appraisers (Expert in Jewellery), Customs Deptt, Deptt of Revenue, Customs Appraisers Service. *(3 & 2 posts resvd for SC & ST respectively).* **Rs. 2000-3500 (T.E. Rs. 2760). 30 yrs. EQ :** (i) Univ deg in Geology or any other branch of Sc. (ii) Dip in Gemmology from a Govt Recog Instn. OR 2 yrs exp of evaluation of precious stones, jewellery (old & new) & precious metals.

FOOD & CIVIL SUPPLIES MINISTRY

6. One Dy Dir (Weights & Measures), Deptt of Civil Supplies. Rs. 3000-4500 (T.E. Rs. 4140). 40 yrs. EQ : (i) Master's deg in Physics/Maths (with Physics as a subject at the deg level) or deg in Mech/Electrical/Electronics Engg or eqv. (ii) 7 yrs pract exp in standardisation or calibration of metrological items or in the work connected with legal metrology.

HUMAN RESOURCE DEV MINISTRY

7. One Educational Adviser (Technical), Deptt of Education. Rs. 7300-7600 (T.E. Rs. 9125) 50 yrs. EQ (i) Doctorate deg in any field of Sc/Technology/Engg or eqv from a recog Univ. (ii) 15 yrs combined exp of teaching in Hr Educational Instns/Admn/res, incl 5 yrs of extensive exp in modern scientific & technical educational admn.

8. One Curatorial Associate (Technical Unit), National Museum, Deptt of Culture. *(Resvd for ST)* **Rs. 1640-2900 (T.E. Rs 2263). 35 yrs. EQ** (a) Master's deg in Indian History/Sanskrit/Pali/Prakrit/Persian/Arabic/Archaeology or eqv. (b) Dip in Museology of a recog Instn. OR 2 yrs exp in Museum of standing or a comparable Instn.

HEALTH & F.W. MINISTRY

9. Two Demonstrators (Medical), Maternity & Child Welfare, All India Instt of Hygiene & Public Health, Calcutta, D.G.H.S. Rs. 2000-3200 (T.E. Rs. 2760 + NPA as per rules). 30 yrs. EQ : A recog medical qual. OTHER CONDITIONS : Private practice of any kind whatsoever is prohibited.

INDUSTRY MINISTRY

10. One Dy Dir (Glass/Ceramics), Deptt of Small Scale Industries & Agro & Rural Industries. Rs. 3000-4500 (T.E. Rs. 4140). 40 yrs. EQ : (i) Deg in Glass/Ceramics Technology from a recog Univ/Instn or eqv. (ii) About 5 yrs exp in a respons capacity in a technical Orgn or Industrial concern of repute in the manufacture of Glass, Glassware & scientific apparatus, table blown ware and allied articles. (iii) Shd be thoroughly familiar with the latest techniques of prod and use of modern machinery, equipment and tool as applied to the above trades.

11. One Sr Hindi Translator, S.I.D.O. Rs. 1640-2900 (T.E. Rs. 2263). 30 yrs. EQ : (i) Master's deg or eqv in Hindi with English as a subject at the deg level. OR Master's deg or eqv in English with Hindi as a subject at the deg level OR Master's deg or eqv in any subject with Hindi medium & English as a subject at the deg level. OR Master's deg or eqv in any subject with Hindi & English as subjects at the deg level OR Master's deg or eqv with English medium & Hindi as a subject at the deg level. (ii) 3 yrs exp of terminological work in Hindi and/or translation work from English to Hindi or vice versa, preferably of technical or scientific literature. OR 3 yrs exp of teaching, res, writing or journalism in Hindi.

12. Two Small Industry Promotion Offcrs (Food Preservation), S.I.D.O., Deptt of Industrial Dev. Rs. 1640-2900 (T.E. Rs. 2263). 30 yrs EQ : (i) Deg in Food or Fruit Technology from a recog Univ or Instn. (ii) 2 yrs exp in a concern of repute dealing with Food & Allied Industry

13. Nine Small Industry Promotion Offcrs (Chemicals), S.I.D.O., Deptt of Industrial Dev. *(1 post each resvd for SC & ST).* **Rs. 1640-2900 (T.E. Rs. 2263). 30 yrs. EQ :** (i) Master's deg in Chemistry or Industrial Chemistry/Deg in Chemical Technology or Chemical Engg from a recog Univ/Instn or eqv. (ii) Pract exp for about one year in Drugs, Pharmaceuticals, Fine Chemicals, Paints and Varnishes, Oils Fats & Soaps, Matches, Rubber & Plastics, Dye-stuffs, Organic Chemicals or other allied trades.

LABOUR MINISTRY

14. Two Dy Dirs (Safety), Dte General, Factory Advice Service & Labour Instts. Rs. 3000-4500 (T.E. Rs. 4140). 40 yrs. EQ : (i) Deg in Mech or Electrical or Chemical or Marine Engg or eqv. (ii) 5 yrs pract exp in handling various aspects of industrial safety in factory, dock, ship or a technical Instn/Orgn or in Govt Deptt dealing with the admn of the Factories Act, 1948 or the Dock Workers (Safety, Health & Welfare) Act, 1986.

15. Three Asstt Dirs (Productivity), Dte General, Factory Advice Service & Labour Instts. *(1 post resvd for SC).* **Rs. 2200-4000 (T.E. Rs. 3036). 35 yrs. EQ :** (A) (i) Deg in Mech or Electrical or Chemical or Production or Industrial Engg or eqv (ii) 3 yrs exp in Engg Workshop or Industry or Training Instt. OR (B) (i) Deg in Mech or Electrical or Chemical or Production or Industrial Engg followed by Post Grad dip in Production Engg or Industrial Engg of a recog Univ. (ii) One year's exp in Engg Workshop or Industry or Training Instt. NOTE : There is a combined cadre of Asstt Dir (Productivity) & Asstt Dir (Staff Training) & offcrs of one disciplines are liable to be transferred to the other.

SCIENCE & TECHNOLOGY MINISTRY

16. Seventy Meteorologists, Gr II, India Meteorological Deptt. *(11 & 7 posts resvd for SC & ST respectively).* **Rs. 2200-4000 (T.E. Rs. 3036). 28 yrs EQ :** (i) FOR 28 POSTS . *(4 & 3 posts resvd for SC & ST respectively)* . Master's deg in Sc in Physics or Maths or Meteorology or eqv. (ii) FOR 18 POSTS . *(3 & 2 posts resvd for SC & ST respectively)* : Master's deg in Sc in Radio Physics & Electronics or in Physics with Electronics/Wireless as a special subject or eqv OR Bachelor's deg in Electrical Communications/Electronics Engg or Computer Engg or eqv (iii) FOR 8 POSTS *(1 post each resvd for SC & ST)* Master's deg in Agril Sciences or eqv. (iv) FOR 4 POSTS: *(1 post resvd for SC)* . Bachelor's deg in Civil Engg or eqv with specialisation in Hydrology/Water Management. (v) FOR 4 POSTS: *(1 post resvd for SC)*: Master's deg in Sc in Geophysics with specialisation in Meteorology or eqv. (vi) FOR 8 POSTS: *(1 post each resvd for SC & ST)*: Master's deg in Sc in Computer Applications or Physics or Maths with specialisation in Computer Sc applications or eqv. NOTE I: The candidate shd indicate at the top of the application form the discipline for which he wants to be considered. NOTE II. The candidates having Master's deg in Maths or Agril Sc or Geophysics or Computer Applications shd have passed B.Sc. examination with Physics as one of the subject of study. IMPORTANT CONDITIONS FOR RECTT: (i) *Mode of appointment* : The selected candidates will be recruited as 'Trainees' and they will undergo trg for a period of one year at the trg schools of the Deptt at Pune & New Delhi On successful trg, the trainees will be appointed as Meteorologists Gr II. (ii) During the period of trg, the trainees will be paid a stipend of Rs. 2000 per month and books worth Rs 1000. The departmental candidates who get selected will draw their grade pay or stipend whichever is more favourable to them. During the trg, hostel accommodation at subsidised rates will be provided, if available. (iii) *Execution of Bond* . The selected candidates will be required to execute a bond for Rs. 25000 to the effect that they will not resign during the period of trg and for a period of 2 yrs after appointment as Meteorologists, Grade II, failing which they will have to pay to the Govt , the bond money.

WATER RESOURCES MINISTRY

17. One Documentation Offcr (Library), Central Water Commission. Rs 2200-4000 (T.E. Rs 3036). 35 yrs. EQ (i) Master's deg or eqv (ii) Deg or eqv dip in Library Sc of a recog Univ or Instt. (iii) 5 yrs exp in Library/documentation work.

18. One Extra Asstt Dir (Hydrometeorology), Central Water Commission. Rs 2000-3500 (T E Rs 2760) 30 yrs. EQ. Master's deg in Physics or Geo-Physics/Meteorology/Hydrdmeteorology or eqv.

DEPTT OF CULTURE

19. One Asstt Librarian (Punjabi), National Library, Calcutta. Rs 2000-3500 (T.E Rs. 2760) 35 yrs. EQ: (i) Master's deg in Punjabi or eqv (ii) Deg or dip in Librarianship of a recog Univ/Instn (iii) About 5 yrs exp in a respons capacity in a Library of standing

DEPTT OF TOURISM

20. One Dir. *(Resv for SC).* **Rs. 3000-4500 (T E Rs 4140) 45 yrs. EQ** (i) Deg or eqv (ii) 7 yrs exp of public relations or publicity or admin work in a supervisory capacity. (iii) Backgrbund of Indian History & Culture (iv) Extensive traval in India with first hand knowledge of places of tourist interest in India

DELHI ADMN

21. Two Lecturers (Digital Electronics & Microprocessor System), Dte of Technical Education. *(1 post each resvd for SC & ST)* **Rs. 2200-4000 (T E Rs 3036) 40 yrs EQ** (i) B E /B Tech. in Electronics Engg/Telecommunication/Electronics Communication Engg or eqv having Digital Electronics & Microprocessor System as one of the subjects (ii) One year's teaching or professional exp in the relevant field

22. One Asstt Dir (Planning), Planning Deptt. Rs. 2200-4000 (T E Rs 3036) 35 yrs. EQ (i) Master's deg in Statistics/Operational Res or in Maths/Economics/Commerce (with Statistics) or eqv (ii) 3 yrs exp of statistical work involving collection, compilation & interpretation of statistical data

23. Two Lecturers (Medical Electronics), Dte of Technical Education. Rs. 2200-4000 (T E Rs 3036). 35 yrs. EQ (i) B E./B Tech in Electronics Engg/Telecommunication Engg/Electronics Communication Engg or eqv having Medical Electronics or Bio Medical as one of the subjects (ii) One year's teaching or professional exp in the relevant field

24 One Lady Lecturer (Digital Electronics & Microprocessor System), Dte of Technical Education. *(Resvd for SC)* **Rs 2200-4000 (T.E. Rs. 3036). 40 yrs. EQ:** (i) B.E./B. Tech. in Electronics Engg/Telecommunication/Electronics Communication Engg or eqv having Digital Electronics & Microprocessor system as one of the subjects. (ii) One year's teaching or professional exp in the relevant field.

ANDAMAN & NICOBAR ADMN

25. One Asstt Dir of Fisheries, Fisheries Deptt. *(Resvd for SC).* **Rs. 2000-3500 (T.E. Rs. 2760). 35 yrs. EQ:** (i) Master's deg in Zoology/Marine Biology or eqv from a recog Univ. OR Associate Dip in Fishery Sc of the Central Instt of Fisheries Education, Bombay. (ii) 3 yrs exp in the field of Inland or Marine Fisheries Dev. SPECIAL CONCESSIONS: (i) Special Compensatory Allowance as per Govt of India's order in force. (ii) Rent free unfurnished accommodation in accordance with the orders in force from time to time. (iii) Free sea passage for self and family on first appointment in accordance with orders in force from time to time.

MUNICIPAL CORPN OF DELHI

26. Two Divisional Offcrs (Fire). *(1 post resvd for SC).* **Rs. 3000-4500 (T.E. Rs. 4140). 40 yrs. RELAXABLE FOR GOVT SERVANTS & EMPLOYEES OF M.C.D. UPTO FIVE YEARS. EQ:** (i) Deg preferably in Science or eqv. (ii) Advanced dip of the National Fire Service College, Nagpur. OR A Pass in the Graduateship Examination of the

కృష్ణాజిల్లాలో తుఫానుబాధితులకు ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమాలను విజయవాడలో పత్రికా విలేఖరుల సమావేశంలో వివరిస్తున్న రెవెన్యూమంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి. ఫోటోలో శ్రీమతి నన్నపనేని రాజకుమారినికూడా చిత్రంలో చూడవచ్చు.

కృష్ణానదిలో 15 మంది గల్లంతు: 3శవాలులభ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 12 : కృష్ణా నదిలో రెండు పడవలు మునిగిపోయిన ప్రమాదంలో 15 మంది గల్లంతయ్యారు. వీరిలో ముగ్గురు పిల్లల శవాలు లభ్యం అయ్యాయి.

ఇబ్రహీంపట్నం పెద్దిపద్ద గురువారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది.

వీరంతా కైకలూరు తాలూకా వింతలపూడి గ్రామానికి చెందినవారు. చేపలు పట్టుకోవడానికి ఇబ్రహీంపట్నం లంక గ్రామాలకు వచ్చారట.

ఘంటసాల రవిప్రసాద్ (ఒక ఏడాది), ఘంటసాల నాగలక్ష్మి (6), ముంగర నాగదుర్గాంబ (5 నెలలు) మృతదేహాలు లభ్యం అయ్యాయి.

గల్లంతయినవారు మొర్రి సావిత్రి (5), పైడు దేవకన్యక (40), ఘంటసాల భరతమ్మ (7), భలే రంగమ్మ (35), ఘంటసాల సారాబాయి (50), ముంగర లక్ష్మి (10), పైడు రంగారావు (25), పైడు రాంబాబు (10), పైడు రాఘవేంద్రరావు (11), పైడు వెంకటరావు (4), ఘంటసాల నాంచారమ్మ, మొర్రి మల్లేశ్వరరావు.

రెవెన్యూ, పోలీసు అధికార్లు ఆ ప్రాంతాన్ని చూసి వెళ్లారు.

కృష్ణాలో 11లక్షలమందికి ఈతిబాధ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, మే 12 : కృష్ణా జిల్లాలోని 49 మండలాల్లో 20 మండలాలు తుఫాను తాకిడికి గురయ్యాయని, ఇందులో 8 మండలాలు ఉప్పెన దెబ్బకు గురైనవని, మొత్తం 11 లక్షల మంది తుఫాను, ఉప్పెనల వలన ఈతిబాధకు లోనయ్యారని రెవిన్యూ మంత్రి శ్రీ డి.కె.సమరసింహారెడ్డి వెల్లడించారు.

శ్రీ సమరసింహారెడ్డి, మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు శుక్రవారం ఇక్కడకు శాసనసభ్యులు, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులతో తుఫాను సహాయక కార్యక్రమాలపై సమీక్షా సమావేశం జరిపి అనంతరం పత్రికల వారికి వివరాలు తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వనుమోలు వెంకట్రావు, ప్రభుత్వ విప్ శ్రీమతి ఎన్.రాజకుమారి, శాసనసభ్యులు శ్రీ మైనూరారెడ్డి, శ్రీ జేగ్, శ్రీ వేదవ్యాస్ ప్రభృతులు పత్రికా గోష్ఠిలో పాల్గొన్నారు.

ప్రభుత్వం సకాలంలో తీసుకొన్న చర్యలపట్ల ప్రతిపక్షాల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేసారని శ్రీ సమరసింహారెడ్డి చెప్పారు.

లక్షన్నర మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని అందువలన 1977 కంటే, హెచ్చు తీవ్రమైన తుఫాను వచ్చినప్పటికీ ప్రాణనష్టం అట్టే జరగనట్లు నివారించగలిగారని ఆయన అన్నారు.

1977 ఉప్పెన తుఫానులకు 8033 మంది చనిపోయారు.

జిల్లాలోని 160 తుఫాను షెల్టర్లలో 20 వేల మంది ఆశ్రయం పొందారని ఆయన చెప్పారు.

జిల్లాలో 44 మంది చనిపోయారని 13 మంది గల్లంతు అయ్యారని శ్రీ రెడ్డి చెప్పారు.

విజయవాడ నగరంలో నష్టపడిన వారి వివరాల సేకరణ శనివారం నుండి ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు.

చనిపోయిన వారి కుటుంబాలకు రు. 5 వేలు, సంపాదనవనరులుగాకపోతే రు. 2వేలు, ఇండ్లు పూర్తిగా పోయిన వారికి రు. 500లు, పాక్షికంగా పోయిన వారికి రు. 200లు వంద రూపాయలు విలువైన గృహోపకరణాలు, వంద రూపాయల విలువైన దుస్తులు, 10 కిలోల బియ్యం చొప్పున అందివ్వాలని శ్రీ రెడ్డి చెప్పారు.

నగరంలో 57 శిబిరాల్లో నిర్వాసితులకు 14 వేల ఆహారపొట్లాలు ఇచ్చారని జిల్లా మొత్తం మీద 400 శిబిరాలు నిర్వహింపబడ్డాయని ఆయన చెప్పారు.

ఒక హెలికాప్టర్ శుక్రవారం సాయంత్రం వచ్చిందని, 30 వేల ఆహారం పొట్లాలు జిల్లాలో ఇతర ప్రాంతాలకు పంపబడ్డాయని మరో రెండు హెలికాప్టర్లు శనివారం వస్తాయని ఆయన చెప్పారు.

జలదిగ్బంధం అయి వున్న గ్రామాలకు రెండు టాంకర్లపాలు, 5 మె.ట. పాలపొడి రెండు వాటర్ టాంకర్లు, మూడు వ్యానుల బియ్యం, ఒక టాంకర్ కిరోసిన్ వెళ్లాయని ఆయన అన్నారు.

నాగాయలంక మండలంలోని ఎదురుమొండి, ఎర్రచివర, గణపేశ్వరం, ఏటిమోగ, కమ్మవమోలు, కోడూరు మండలంలోని మందపాకల, రామకృష్ణపురం, గొల్లపాలెం, పాంచలదీవి, లింగారెడ్డిపాలెం, మాదవరం, విశ్వనాథవల్లి, పిట్టలలంక, నరీంపాలెం, ఉల్లిపాలెం, బందరు మండలంలోని పల్లెతుమ్మపాలెం, పి.కోన, పోలాటి తిప్ప ఉండుపాలెం, చిన్నాపురం, రుద్రవరం, కరఅగ్రహారం, చింకలపూడి, గోపువారిపాలెం గోకవరం, తాళ్లపాలెం, కృత్తివెన్ను మండలంలోని కానూరు, పెదపట్నం, ఇంజేరు, చిన పాండ్రుంగ గ్రామాలు జలదిగ్బంధంలో వున్నవని ఆయన వివరించారు.

బందరు మంచినీటి సరఫరా పునరుద్ధరణలో సహాయపడేందుకు సైనిక బృందం ఒకటి వెళ్లిందని శ్రీ రెడ్డి చెప్పారు.

జిల్లాలో 100 గ్రామాలు, 300 శివారు గ్రామాలు తుఫాను, ఉప్పెనల తాకిడికి గురయ్యాయని ఆయన అన్నారు.

అక్రమ రవాణా బియ్యం స్వాధీనం

తిరుపతి, మే 11 (నవవార్త): ఆంధ్రప్రదేశ్ నుండి తమిళనాడుకు అక్రమంగా రవాణా అవుతున్న 112 బియ్యం బస్తాల్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఇక్కడికి 55 కిలోమీటర్ల దూరంలోని శ్రీకాళహస్తిరోడ్డులో రాజువారి కండ్రిక గ్రామం వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.సి. రెడ్డయ్య ఈదాడి జరిపారు. విజిలెన్స్ పోలీసులను చూసిన వెంటనే లారీ డ్రైవర్, క్లీనరు, బియ్యం యజమాని లారీ దిగి పరారయ్యారు. రు. 35 లక్షల విలువ చేసే బియ్యం రు. 4 లక్షలు విలువచేసే లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

జమ్ము, మే 12 : కాశ్మీర్ లోయలో నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన మాజీ శాసనసభ సభ్యుడు శ్రీ షేక్ మన్‌సూర్, మరో ముగ్గురిని కొందరు విద్రోహులు నేడు హత్య చేశారు. కాశ్మీర్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్‌ను హత్య చేసిన వారిని అధికారులు అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా ప్రాంతీయ కఫూం

మాజీ ఎం.ఎల్.ఏ. హత్య

డర్‌లమని చెప్పుకునే ఇద్దరితో సహా కనీసం పది మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు.

జమాత్-ఇ-ఇస్లామిసంస్థకు మునుగు సంస్థగా పని చేస్తున్న "ఫలా ఇలాం ట్రస్ట్"ను నేడు నిషేధించారు.

రద్దయిన అసెంబ్లీలో షోపియన్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ శాసన సభ్యుడు శ్రీ షేక్ మన్సూర్‌ను షోపియన్‌లో ఉగ్రవాదులు ఈ ఉదయం కాల్చి చంపారు. జె.కె.ఎల్.ఎఫ్.కు చెందిన ఇద్దరు ఏరియా కమాండర్‌లు, కీలక ఉగ్రవాదులు అయిన జావీద్ అహ్మాద్రధర్, హబీబ్‌ఉల్లా పాలంలను అనంతనాగ్‌లో నేడు అరెస్టు చేశారు. కాజీగండ్‌లో మరో ఉగ్రవాదిని అరెస్టు చేశారు.

పాకిస్తాన్‌లో శిక్షణ పొంది సరిహద్దు దాటి ఇవతలకి వచ్చిన ఐదుగురు ఉగ్రవాదులను కూడా అరెస్టు చేశారు. వారినుండి రెండు ఎ.కె. 47 రైఫిళ్లను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

నిజాంపట్నం రోడ్లులో పడిపోయిన పేదల పూరిళ్లు

రేపల్లె ప్రాంతాన 16 మంది మృతి

రేపల్లె, మే 12 :[నవవార్త] : పెను తుఫాన్‌కు గురై రేపల్లె ప్రాంతంలో మొత్తం 16 మంది మరణించినట్లు అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ ఏ. గిరిధర్ తెలిపారు. అడవులదీవిలో మిల్లు కూలి 5గురు, నిజాంపట్నంలో 4గురు, రేపల్లెలో ముగ్గురు గుడ్డికామలంకలో ఒకరు, పల్లెకోనలో ఒకరు చనిపోయారని ఆయన చెప్పారు. కొత్తపాలెంలో ఒకరు లంకె వాని దిబ్బలో ఒకరు జాడతెలియకుండా పోయారని, వారు కూడా మృతి చెందినట్లు భావిస్తున్నామని ఆయన అన్నారు.

మృత్యుంజయపాలెం, లంకెవాని దిబ్బ, గంగిడిపాలెం, మోళ్ళగుంటు గ్రామాలు సముద్రపు నీటిలో మునిగిపోయినట్లు, నిజాంపట్నంలో కూడా సముద్రపు నీరు ప్రవేశించినట్లు అసిస్టెంట్ కలెక్టర్ తెలిపారు. నిజాంపట్నం నుంచి అడవులదీవికి, అడవుల దీవి నుంచి కొత్తపాలెం, గ్రామాల మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయినట్లు శ్రీ గిరిధర్ తెలిపారు.

రేపల్లె పట్టణంలో నాలుగు తుఫాన్ సహాయక శిబిరాలలో సుమారు 3 వేల మంది ఆశ్రయం పొందుతున్నారు. ఈ శిబిరాలలో రేపల్లె పట్టణ పరిధిలోని వారేకాక మోళ్ళగుంట కట్టవ, ఉల్లిపాలెం గ్రామాల నుంచి వచ్చిన వారు కూడా ఉన్నారు. వీరందరికి వీలున్నంత వరకు ఆహారపు పొట్లాలు సరఫరా చేశారు.

స్వచ్ఛంద సంస్థలు

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పట్టణ పౌరసమితి కార్యకర్తలు, తెలుగుయువత కార్యకర్తలు అనేక ప్రాంతాలలో బాధితులకు బియ్యం పంపిణీ చేశారు.

అధికారవర్గాలు రాక

జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు వివిధ అధికార బృందాలు వస్తున్నట్లు అసిస్టెంట్ కలెక్టర్ తెలిపారు.

లక్షలాది ఆస్తినష్టం

బుధవారం ఉదయం నుండి గురువారం ఉదయం వరకు కుంభవృష్టిగా కురిసిన వానతో రేపల్లె పాత తాలూకా పరిధిలో గల రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకువల్లి, భట్టిప్రోలు మండలాలలో లక్షలాది రూపాయల ఆస్తినష్టం సంభవించింది.

పట్టణంలోని పూరి, పెంకుటిళ్లు దాదాపు మొత్తం దెబ్బతిన్నాయి. పక్కా గృహాలు కూడా ఏలు ప్రాంతాల్లో దెబ్బతిన్నాయి. వృక్ష సంపదకు అపారంగా నష్టం జరిగింది. భట్టిప్రోలు మండల పరిధిలో లంక గ్రామాల్లో గల తోటలు వేలమట్టమైనాయి.

పట్టణంలో గల పలు ప్రాంతాలు జలాశయాలు కాగా, ఎలక్ట్రిక్, టెలిఫోన్ రవాణా మార్గాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు వారం రోజుల వరకు ఎలక్ట్రికల్ టెలిఫోన్‌ల లైన్లు పని చేయని దుస్థితి నెలకొంది.

పట్టణ పరిధిలో గల ఇసుకపల్లి గ్రామంలో తుఫాన్‌కు ఒక వ్యక్తి బలియైనట్లు కొన్ని పశువులు కూడా పెనుగాలుల దాటికి మరణించినట్లు తెలిసింది.

రేపల్లె రెవిన్యూ మున్సిపాలిటీ అధికారులు ఎప్పటికీకప్పుడు ప్రజలకు రక్షణ సదుపాయాలు కల్పించారు. బాధితులకు భోజన సదుపాయాలు కూడా కల్పించి, ప్రజలకు ధైర్యాన్ని పెంపొందించటంలో అధికారులు కృతకృత్యులైనారు.

పట్టణంలో ప్రధాన రహదారిలో రాజ్యలక్ష్మి థియేటర్‌కు, సుమారు రు. 2 లక్షల ఆస్తినష్టం సంభవించింది.

ఇసుకపల్లిలో గల లక్ష్మీటాకీస్‌కు కూడా రేకులేచిపోయి తీవ్రనష్టం జరిగింది.

అంబటి పర్యటన

రేపల్లె పరిధిలో గల పలు ప్రాంతాలలో తుఫాన్‌కు గురైన ప్రాంతంలో ఎం.ఎల్.ఏ శ్రీ అంబటి రాంబాబు పట్టణంలో పర్యటించి ప్రజలకి ధైర్యాన్ని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం సుమారు 1000 పులిహార పొట్లాలు ఉచితంగా పంపిణీ చేసారు.

రేపల్లెలో గల తుఫాన్ బాధితులకు 11వ వార్డు కౌన్సిలర్ శ్రీ పరుచూరు రత్నకుమార్ స్థానిక రైస్‌మిల్లర్స్ నుండి 10 బస్తాల బియ్యాన్ని సేకరించి పంచిపెట్టారు.

తుఫాన్ ప్రాంతాల్లో సైనికసాయం

న్యూఢిల్లీ, మే 12 : ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్‌కు గురైన ప్రాంతాలలో సైన్యం సహాయపునరావాస కార్యక్రమాలను నేడు కూడా కొనసాగించింది.

నౌకాదళానికి చెందిన మూడు హెలికాప్టర్‌లు విశాఖపట్నం, తుని రైల్వే స్టేషన్ సమీపాన పై నుండి ఆహార పొట్లాలను అందించినట్లు రక్షణశాఖ ఇక్కడ విడుదలచేసిన ఒక ప్రకటన తెలిపింది. పడవలతోపాటు నౌకాదళానికి చెందిన గజ ఈతగాళ్లు తుని పట్టణం చేరుకున్నారు. సహాయ కార్యక్రమాలను చేపట్టేందుకు విశాఖపట్నం వద్ద గల అనకాపల్లికి కూడా మరో నౌకాదళ బృందం చేరుకుంది. పై మంచి సహాయం అందించడానికి వైమానికి దళానికి చెందిన రెండు హెలికాప్టర్‌లను రంగంలోకి దించారు. వీటిలో ఒక హెలికాప్టర్ హైదరాబాద్ నుండి ఆహారపొట్లాలు తీసుకుని విజయవాడ వెళ్లింది.

సైన్యానికి చెందిన వైద్య బృందం మచిలీపట్నంలో వైద్య సహాయం అందిస్తోంది. జలదిగ్బంధంలో ఉన్న ప్రజలను లైటుకు తీసుకురావడానికి మిలటరీ పడవలు రంగంలోకి దిగాయి.

జిల్లా అంతటా బీభత్సం

గుంటూరు మే 12 : (నవవార్త) : తుఫాన్ ప్రభావానికి గుంటూరు జిల్లా అంతటా బీభత్సం జరిగింది. సుమారు 420 గ్రామాలు చిన్నాభిన్నమైనాయి. సుమారు రెండు లక్షల ఇళ్లు కుప్పకూలిపోవటంతో 8 లక్షల మంది నిరాశ్రయులైనారు. ఒక రేపల్లెలోనే సుమారు 40 వేల మంది ప్రజలు తలదాచుకుంటున్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలను రేపల్లె, బాపట్ల ప్రాంతాలకు తరలించటంతో ప్రాణ నష్టంను కొంత మేరకు నివారించినట్లయింది. రెండు రోజులపాటు అనేక గ్రామాలు జల దిగ్బంధానికి గురయ్యాయి. టైర్‌లైన్ సౌకర్యం లేకుండా పోయింది. ఎక్కడ ఏమి జరుగుతున్నదో తెలియకుండా పోయింది.

తెనాలి సబ్ కలెక్టర్ నిజాంపట్నంలోనే మకాం వేశారు. సముద్ర తీర ప్రాంతాల్లోని బాధితులకు ఆహార పొట్లాలు పంపించటం విషమ సమస్యగా పరిణమించింది. చెట్లు పడిపోవటంతో గుంటూరు నుండి పొన్నూరు, తెనాలి మరియు చందోలు రోడ్డు, ఇంకా సముద్ర తీర ప్రాంతాల్లోని రోడ్లన్నీ దిగ్బంధానికి గురయ్యాయి. మంత్రులు శ్రీ శ్రీనివాసులురెడ్డి, శ్రీ మహమ్మద్ జానీ, డెప్యూటీ స్పీకర్ శ్రీ ధర్మారావు, జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసు శుక్రవారం నాడు పట్టుదలతో కష్టాలకు ఓర్చి అనేక ప్రాంతాలు సందర్శించారు. ప్రతిచోట బాధితులు భోరుమంటూ కుప్పకూలిపోయారు. పునరావాసం కల్పించి ఆదుకుంటామని మంత్రి శ్రీ జానీ ప్రతి ఒక్కరికి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఎంతో ముందంజలో వున్నారని మంత్రులు చెప్పారు. ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామన్నారు. పక్కా ఇళ్లు నిర్మాణంకు కృషి చేస్తామన్నారు. ఉపాధి చూపగలమన్నారు. భీభత్స దృశ్యాలు, బాధితుల ఏడుపులు, పెడబొబ్బలతో మంత్రులు చలించిపోయారు. కొన్ని సందర్భాల్లో మంత్రులు కంటివెంట కన్నీరు కనిపించినది. అధికారులకు ఆయా ప్రాంతాల్లోనే మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డెప్యూటీ స్పీకర్ శ్రీ ఆలపాటి ధర్మారావు చేమూరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.

గుంటూరు, చేబ్రోలు, పొన్నూరు, బాపట్ల, తెనాలి, దుగ్గిరాల, మంగళగిరి, తుళ్లూరు, తాడేపల్లి, రేపల్లె, నిజాంపట్నం, కొల్లూరు, నగరం, పిట్టలవానిపాలెం, కర్లపాలెం మండలాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. 5 వేల ఎకరాల్లోని వరి కుప్పలు నాశనమైనాయి. కొల్లూరు ప్రాంతంలో లక్షలాది రూపాయల విలువైన ఇటుకలు నేలపాలైనాయి.

జిల్లాలో సుమారు 60 కోట్ల విలువైన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అనేక కాలువలు, వంతెనలు దెబ్బతిన్నాయి. ఆరు వేల ఎకరాల్లోని అరటి తోటలు, 500 ఎకరాల్లోని మామిడి, 1600 ఎకరాల్లోని నపోట, 150 ఎకరాల్లోని కూరగాయల తోటలు, 600 ఎకరాల్లోని పూలతోటలు ధ్వంసమైనాయి. తాడేపల్లి, తుళ్లూరు, రాయపూడి ప్రాంతాల్లో కూరగాయల తోటలు, అరటి, పసుపు తోటలు ధ్వంసమైనాయి. కృష్ణాయపాలెం, మంగళగిరి, వెంకటపాలెం, కుంచనపల్లి, నూతక్కి గ్రామాల్లో వందలాది ఎకరాల్లో అరటి తోటలు ధ్వంసమైనాయి.

సముద్ర తీర ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లోని ఉప్పు బస్తాలు సముద్రం పాలైనాయి. సముద్రపు అలలు ఎగిరెగిరి పడి తమ ఆస్తులను నాశనం చేశాయని ఆ ప్రాంతవాసులు ఆవేదనతో తెలిపారు. పెద్ద సంఖ్యలో మరబోటు, పడవలు, తెప్పలు, వలలు ధ్వంసమై లక్షలాది రూపాయల నష్టం జరిగింది. అనేక మంది జాలరుల జాడ తెలియరాలేదు.

బాపట్ల ప్రాంతంలో సుమారు రు. 10 కోట్లపైన నష్టం జరిగింది. సముద్రతీరం ప్రాంతాల్లోని పాండురంగపురం, ముత్తయపాలెం, పోతురాజు క్రొత్తపాలెం, అడవిపల్లెపాలెం, రామచంద్రాపురం, వల్లూరివారిపాలెం, పేరలి మొదలగు 15 గ్రామాలు ముంపుకు గురై వేలాది ఇళ్లు ధ్వంసమైనాయి. అక్కడి ప్రజలను షెల్టర్‌లకు తరలించారు. తెనాలి, తదితర ప్రాంతాల్లోని వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగులు ధ్వంసమైనాయి. గిడ్డంగుల్లోని వరుకు నేలపాలై లక్షలాది రూపాయల నష్టం జరిగింది. అనేక రైస్ మిల్లులు ధ్వంసమైనాయి. వేలాది బస్తాల ధాన్యం నీటిపాలైనాయి. కోళ్ల ఫారాల షెడ్లు కూలి లక్షలాది కోళ్లు చనిపోయాయి. పశు సంపదకు సుమారు ఐదు లక్షల నష్టం జరిగింది.

గుంటూరు, విజయవాడ జాతీయ రహదారి ప్రక్కనగల వందలాది పూరిళ్లు, హోటల్స్, పెట్రోలు బంక్‌లు ధ్వంసమైనాయి. ఉండవల్లి వద్దనే 300 ఇళ్లు ధ్వంసమైనాయి. జిల్లా పరిషత్, ఆర్ అండ్ బి రోడ్లు ధ్వంసమైనాయి. కోతకు గురై గుంటలు పడినాయి. తెనాలిలోని ప్యాడిసన్‌పేట, రామస్వామిపేట, ఇందిరానగర్, వినాయకపురం, అయితానగర్, ఇతర హరిజనవాడల్లోని వేలాది పూరిళ్లు కూలిపోయాయి.

చేబ్రోలు మండలంలో అపారమైన నష్టం జరిగింది. ఏడుగురు మరణించారు.

మంత్రులు నేటి ఉదయం ఆ ప్రాంతాలను సందర్శించారు. వారితో పాటు డెప్యూటి స్పీకర్ శ్రీ ఆలపాటి ధర్మారావు కూడ ఉన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు కొన్ని రోజులు సారాయి దుకాణాలను మూసి వేయించాలని మండల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి శివశంకరరావు మంత్రులకు విజ్ఞప్తి చేసారు.

గుంటూరు ఇందిరానగర్ కాలనీ

బాధితులకు 13నాటికే సహాయం

గుంటూరు, మే 12 :(నవవార్త) : గుంటూరు జిల్లాలో తుఫాన్ బాధితులకు, ఈ నెల 13 వ తేదీ నాటికి బియ్యంతోపాటు డబ్బుకూడా పంపిణీ చేస్తారని, అన్నివిధాలుగా బాధితులను రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదుకుంటుందని దీనిలో ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావులేదని,

ఆర్. అండ్ బి. వైద్యశాఖల మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, పక్క, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ మహ్మద్ జానీ జిల్లా పర్యటనలో రేపల్లెలో జరిగిన విలేఖరుల సమావేశంలో స్పష్టంచేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, డెప్యూటీ స్పీకర్ శ్రీ ఆలపాటి ధర్మారావు, ఎం.ఎల్.ఎ. డాక్టర్ వెంకయ్య,

శ్రీ అంబటి రాంబాబు పర్యటనలో పాల్గొన్నారు. గుంటూరు విలేఖరుల బృందం కూడా వారితో వచ్చింది.

పూర్తిగా ఇళ్లు కోల్పోయినవారికి రు.500 లు ఎక్స్‌గ్రేషియాతోపాటు, వస్త్రాలు, ఇతర సామగ్రికై అదనంగా మరో రు.200 లు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు రు.200 లు ఇస్తామన్నారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో పక్కా గృహాల నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. పంటలు, చేపల చెరువులు, కోళ్లఫారాలు, ఇతర పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు బృందాలను పంపారన్నారు. సమాచారాన్ని సేకరించేందుకు, సహాయ కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లాలోని మొత్తం 65 బృందాలు పనిచేస్తున్నాయని దీనిలో వైద్యబృందాలు కూడా ఉన్నాయన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారని. ఈ విషయంలో ఇప్పటికే విద్యుత్‌బోర్డు చైర్మన్ శ్రీ వి.వి. రెడ్డితో మాట్లాడామన్నారు. తుఫాన్ ప్రమాదంలో మరణించిన ఇంటి యజమానికి ఐదువేలు, ఇతరులకు రు.2 వేలు ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇస్తారన్నారు. గుంటూరు మంచినీటి సరఫరా కొనసాగుటకు వెంటనే తక్కెళ్లపాడు మంచినీటి పథకానికి విద్యుత్‌సరఫరా చేస్తారన్నారు.

ప్రభుత్వం ముందు తీసుకొన్న చర్యలవలన ప్రాణనష్టం తగ్గిందన్నారు. 1977 నాటికన్న నష్టం అధికంగా జరిగిందన్నారు. తెనాలి డివిజన్‌లో ఎక్కువ నష్టం జరిగిందని, అరటి, మామిడితోటలు ధ్వంసమైనాయని అన్నారు.

మంత్రుల పర్యటన

పలుప్రాంతాల్లో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యంపై మంత్రులు ఆగ్రహావేశాలు వ్యక్తంచేశారు. గుంటూరులో జలదిగ్బంధానికి గురైన రామచంద్రపురం, తారకరామనగర్, సంజయ్‌గాంధీ కాలనీ తదితర ప్రాంతాలను అధికారులు, సిబ్బంది సందర్శించలేదని బాధితులు తెలిపారు.

మంత్రి శ్రీ జానీ నల్లచెరువు ప్రాంతంలో సహాయకార్యక్రమాలు చేపట్టేందుకు స్థానికులతో ఒక కమిటీ వేశారు. చెరుకువల్లి, భట్టిప్రోలు మండలాల్లో ఎం. ఆర్.ఓ.లు పాల్గొనలేదు. గుంటూరు పర్యటనలో చైర్మన్ శ్రీ ఏ.వి.ఎల్. నరసింహారావు, ఎం.ఎల్.ఎ. శ్రీ చదలవాడ జయరాంబాబు, కార్యదర్శి శ్రీ ఇంద్యాల జోశ్యులు, కౌన్సిలర్ శ్రీ మెట్టు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విమానాలు రద్దు

హైదరాబాద్, మే 12 : ఆకాశం మేఘావృతం కావడం వల్ల హైదరాబాద్- విశాఖపట్నం మధ్య రోజూ నడిచే ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాలను నేడు ఐదవరోజు కూడా రద్దుచేశారు.

హైదరాబాద్-రాజమండ్రి-విజయవాడ మధ్య నడిచే వాయుదూత్ విమానాన్ని కూడా నేడు మూడవరోజు రద్దుచేశారు.

తండ్రినే హతమార్చిన తనయుడు!

మార్కాపురం, మే 12 : (నవవార్త): తన వాటా ఆస్తిని ఇవ్వమని, బ్రాందీషాపులో బాకీ తీర్చటానికి డబ్బు ఇవ్వమని కోరుతున్న ఓ యువకుడు తన స్నేహితుల సహాయంతో 60 సంవత్సరాల తన తండ్రినే హత మార్చిన విషయమిది.

పెద్దారవీడు మండలం ఎస్. కొత్తపల్లికి చెందిన చేకూరి మాలయ్య (30) తన ఇరువురి స్నేహితులతో కలిసి తండ్రి లక్ష్మయ్య (60)ను వెంటాడి కత్తులతో పొడిచి హత మార్చాడు. పట్టపగలు ఒంటిగంట వేళ మార్కాపురం శాంతిక్లినిక్ దగ్గర తండ్రిని సొంత కొడుకు స్నేహితుల సహకారంతో పొడిచి హతారి అయ్యారు. తల్లిని కూడా గాయపరచగా ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. సి.ఐ. శ్రీ పేరయ్య అధ్యర్యంలో ఎస్.ఐ. శ్రీ కోటిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు. తండ్రిని హత మార్చిన తనయుడి గురించి విని బాధ పడనివారు లేరు.

మైనారిటీలకు అభయం

బెంగుళూరు, మే 12 :: మైనారిటీ ప్రజలు భయంతో జీవించవలసిన పనిలేదనీ, వారినెవరూ బెదిరించడాన్ని అనుమతించనివ్వమని ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ చెప్పారు.

జాతీయ నిర్మాణ కృషిలో వారిని కలపడానికే ప్రయత్నం చేస్తున్నామని ప్రతాప్‌సింగ్ కర్నాటకలో ఎలుచోట్ల జరిగిన బహిరంగసభలలో స్పష్టం చేశారు.

శ్రీ వి.పి. సింగ్ ప్రధాని అయిన తరువాత తొలిసారి కర్నాటక పర్యటనకు వచ్చారు.

పొదయం పగిలితే దేశం ముక్కలవుతుందని, అలా జరగనివ్వరాదని, దేశంలో మెజారిటీ, మైనారిటీ వర్గాల మధ్య పొదయాలలో అడ్డుగోడలు ఏర్పడకుండా యువతరం కృషిచేయాలని శ్రీ సింగ్ విజ్ఞప్తి చేశారు.

బెంగుళూరు శివారుల్లోని హెసరఘట్టలో 'నృత్యగ్రామ' కు ప్రధాని ప్రారంభోత్సవం చేశారు.

మంగుళూరులో ప్రధానమంత్రి శ్రీ సింగ్‌కు గవర్నర్ శ్రీ భాను ప్రతాప్ సింగ్, ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్, ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఆర్.బొమ్మయ్ తదితరులు స్వాగతం పలికారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు హింసాజాడ్యం సోకిందని, జమ్మూకాశ్మీర్, పంజాబు, అస్సాంలలో హింసాకాండ సాగిపోతున్నదని, హింసకు-ప్రజాస్వామ్యానికి మధ్య గీత గీయవలసిన సమయం వచ్చిందని, ఈ పద్ధతి ఇలాగేసాగితే ప్రజాస్వామ్యానికి ప్రమాదం తప్పదని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

బుల్లెట్ కావాలో, బ్యాలెట్ కావాలో నిర్ణయించవలసింది యువతరమేనని, బ్యాలెట్‌ను కాపాడుకోవలసిన బాధ్యత ఆ యువతరం భుజస్కంధాలపై వుందని ఆయన అన్నారు.

పంజాబ్‌లో ప్రజాస్వామ్యాన్ని పునఃప్రతిష్ఠించడానికి కేంద్రప్రభుత్వం ముందడుగువేస్తున్నదనీ, త్వరలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిపిస్తామన్నారు.

జమ్మూ-కాశ్మీరులో పరిస్థితిని అదుపుచేయడానికి కేంద్రం గైకొంటున్న చర్యలను వివరిస్తూ, స్థానికులు సహకరించనిదే ఉగ్రవాదాన్ని అణచివేయడం సాధ్యంకాదన్నారు.

పాకిస్తాన్‌తో సంఘర్షణను భారత్ కోరటంలేదనీ, అయితే పాకిస్తాన్ దుస్సాహసంచేస్తే సైనికదళాలేకాదు,భారత ప్రజానీకం యావత్తూ గట్టిగా బుద్ధిచెప్పగలరని శ్రీ సింగ్ హెచ్చరించారు.

బలహీనవర్గాల అభ్యున్నతికి తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ రైతులకు, చేనేత పనివారికి, కూలీలకు ఋణాల మాఫీ విషయంలో 50 శాతం ధనం భరించడానికి కేంద్రం సుముఖంగా వుందన్నారు. సహకార బ్యాంకులు రాష్ట్రాల పరిధి క్రిందకి వస్తాయిగనుక సాధారణంగా రాష్ట్రప్రభుత్వాలే ఈ ఋణాలను ఎరించవల

నారాయణమూర్తి "అడవి దివిటీలు"

"అడ్డాల నాడి స్వాతంత్ర్యం", "ఆలోచించండి" "హాస్టాలుం" ఎంటి విప్లవాత్మక చిత్రాలను చూపాంచింది.. తన ప్రత్యేకతను నిరూపించుకున్న నవతరాల యువదర్శకుడు ఆర్. నారాయణమూర్తి "నక్సలిజం"పై నిర్మించిన చిత్రం "అడవి దివిటీలు" విడుదలకు సిద్ధం అయింది.

పురాణం సూర్య

నేటి నక్సలిజానికి ప్రధాన కారణం ఏమిటి! వారి సమస్యలు ఏమిటి! అన్నది ఈ చిత్రంలో వివరంగా ఎర్పించడం జరిగింది.

నారాయణమూర్తి కథ, స్క్రీన్ ప్లే-దరకత్వ బాధ్యతలు వహిస్తూ ఓ ముఖ్య పాత్రము పోషించి... తనే స్వతంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

కంపోడమం, దేవీపట్నం, మారేడుమిల్లి, డి.ఎన్.పాలెం, రాజమండ్రి మొదలైన ప్రాంతాలలో ఏకధాటిగా 50 రోజులపాటు జరిగిన షూటింగ్‌తో చిత్రం పూర్తయింది.

ఈ చిత్రంలో నారాయణమూర్తి, కనకాల దేవదాస్, పురాణం సూర్య, రాళ్లపల్లి, పి.ఎల్. నారాయణ, రవిశంకర్, రావూజీ, డాన్స్‌రాజు, రామలింగస్వామి, శాంతిలత, డబ్బింగ్ జానకి, అత్తిలిలక్ష్మి, నటించారు. ఈ చిత్రం ద్వారా కె.బి. ఆనంద్ అనే యువ రచయితను మాటల రచయితగా పరిచయం చేస్తున్నారు. పాటలు : వంగపండు, సిరివెన్నెల, సంగీతం : విద్యాసాగర్, కెమెరా : ఎస్. వెంకట్, కూర్పు : కోసప్, నృత్యాలు : రాజు, అసోసియేట్ : కె.వి. రమేష్‌బాబు, అసిస్టెంట్ : కృష్ణారావు, ప్రొడక్షన్ : రామవ, కథ, స్క్రీన్ ప్లే-దర్శకత్వం, నిర్మాణం : ఆర్. నారాయణమూర్తి.

- బి. ఎ. రాజు

శ్రీకృష్ణ కమల్ ప్రొడక్షన్ "పద్మావతికళ్యాణం"

లక్ష్మీచిత్ర అధినేత వై. పారి కృష్ణ సారధ్యంలో తాజాగా మరో చిత్రం రూపుదిద్దుకోతోంది. రేలంగి నరసింహారావు యీ తాజాచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నరేష్ కథానాయకుడుగా నటిస్తున్న యీ చిత్రానికి "పద్మావతి కళ్యాణం" అనే పేరుని నిర్ణయించారు. ఈ చిత్రంలో పద్మావతిగా మాతన వాయిక సుమారంగనాథ్ ఎన్నికయింది. ఒకే షెడ్యూల్‌గా మే 31 వరకూ నిర్మాణాన్ని జరుపుకుంటుంది.

నరేష్ హీరోగా నటించే ఈ చిత్రంలో చంద్రమోహన్, మంజుల, శ్రీవిద్య, గొల్లపూడి మారుతీరావు, జగ్గయ్య, నత్యనారాయణ, వేలు, రాళ్ళపల్లి, బ్రహ్మానందం, సాయికుమార్, మాడా, చిట్టిబాబు, సంగీత దర్శకుడు చక్రవర్తి తారాగణం.

పి.ఎస్.గోవింద రాజులు సమర్పిస్తున్న యీ చిత్రానికి రచన: గొల్లపూడి మారుతీరావు, సంగీతం: చక్రవర్తి, ఛాయాగ్రహణం: ఆర్. రామారావు, ఎడిటింగ్: గౌతంరాజు, కళ: సోమనాథ్, కోడైరెక్టర్: నందం హరి కృష్ణంద్రరావు, అసోసియేట్: చింతపల్లి రమణారెడ్డి, ప్రొడక్షన్: కె. గంగాధరావు ఎసి చేస్తున్న సాంకేతిక సిబ్బందులు. నిర్వహణ: యలమంచిలి చిన్నబ్బాయి.

నిర్మాణ సారధ్యం: వై. పారికృష్ణ. స్క్రీన్ ప్లే, దర్శకత్వం: రేలంగి నరసింహారావు.

ఆకాశవాణి ఆదివారం 13-5-90

ఉదయం

6-10: భక్తిరంజని
7-00: సూక్తిసుధ
7-15: దర్పణం
7-35: నరసవినోదిని
7-45: బాలలకు సలహాలు
8-30: జీవనరేఖ (సీరియల్)
8-50: సంగీత కచేరి
9-35: బొమ్మరిల్లు
10-10: రంగస్థలి

మధ్యాహ్నం

12-05: కథాలహరి
2-10: వయోలిన్ వాదనం
3-00: కాదంబరి (తెలుగు నాటకం)

సాయంత్రం

5-30: యువవాణి
6-25: పల్లెసీమలు
7-15: పంటసీమలు
7-45: కాంతిరేఖలు
8-00: భూలక్ష్మి కథ
9-30: నడివేసవిలో పెనుతుఫాన్
10-00: సీతారామ కల్యాణం (హరికథ)

కరసాబండేస్ కోర్సు
బి.యిడి
వివరములకు గైడెన్స్ కోసం వెంటనే సంప్రదించండి
ఆదిత్య అకాడమి
శ్రీనగర్, కాకినాడ-3
ఫోన్స్: 76663, 76662

RK
SUBMERSIBLE PUMP
రామకృష్ణా
సబ్ మెర్సిబుల్ పంప్స్ & మోటార్స్
ISI
2 H.P. TO 60 H.P.
ALL MODELS
అమ్మకం తదుపరి ఉచిత సర్వీసు!
పంచాయతీరాజ్ రేటు
కాంట్రాక్టు కలదు!!
శ్రీ రామకృష్ణా ఇంజినీరింగ్ కంపెనీ
సికింద్రాబాదు, ఫోన్: 832689.
విశాఖపట్నం, ఫోన్: 61713.
రాజమండ్రి, ఫోన్: 75117.
నిడదవోలు, ఫోన్: 71.
MFG. B R INDUSTRIES AHMEDABAD

ఆర్థికసాయానికి ఉపప్రధాని హామీ

న్యూఢిల్లీ, మే 12 : ఆంధ్రప్రదేశ్‌లో తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు సత్వర సహాయం అందించడం జరుగుతుందని, అలాగే మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తామని భారత ఉపప్రధాని శ్రీ దేవీలాల్ తనను కలుసుకున్న తెలుగుదేశం నాయకులకు హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు తక్షణమే సహాయం అందించాలని తె.దే.కి చెందిన పార్లమెంటు సభ్యులు శ్రీ వై. శివాజీ, శ్రీ టి. పాద్, విజయకుమార్‌రాజు శ్రీ దేవీలాల్‌ని కోరారు.

తుఫానులో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు సహాయాన్ని అందించాలని వారు కోరారు.

శనివారం, గన్నవరం విమానాశ్రయంలో కోస్తా ఆంధ్రలోని తుఫాన్ బీభత్స దృశ్యాలను పరిశీలిస్తున్న భారత ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్.

జి.ఎస్. రాజు రు. లక్ష విరాళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 12: తుఫాను తాకిడికి గురైన ప్రజల సహాయార్థం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కేడర్ బిల్డింగ్ సెల్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు రోజులుగా సంభవించిన తుఫాను వల్ల మరణించిన మృతుల కుటుంబాలకు, వరద బాధితులకు ఆయన తన సానుభూతిని ప్రకటించారు.

గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ అభ్యర్థన మేరకు రెడ్‌క్రాస్ సంస్థకు రు. 25 వేల నగదు, రు. 25 వేల విలువగల మందులు అందజేశారని ఆయన చెప్పారు.

రంగంలో దిగిన హెలికాప్టర్లు

హైదరాబాద్, మే 12 : తుఫాను తాకిడికి గురైన కోస్తా జిల్లాలలో సహాయ కార్యక్రమాలు చేపట్టారు. దెబ్బతిన్న ప్రాంతాలలో ఆహారం ఇతర అత్యవసర వస్తువులు జారవిడవడానికి గాను పదికి పైగా హెలికాప్టర్లు రంగంలోకి దింపినట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

జల దిగ్బంధంలో ఉన్న అనకాపల్లి పట్టణంలో నౌకాదళ హెలికాప్టర్లు ఆహార పొట్లాలు జారవిడిచినట్లు ఆయన చెప్పారు. అయితే కృష్ణాజిల్లాలో వర్షాలు పడుతున్నందున, వాతావరణం సరిగా లేనందున పైనుంచి ఆహారం తదితర వస్తువులు అందించటం వీలుకాలేదని ఆయన చెప్పారు.

తుఫాను మహా తీవ్రంగా దెబ్బతిన్న దివిసీమకు రోడ్డు రవాణాను పునరుద్ధరించినట్లు, మచిలీపట్నం డివిజన్‌లో 13 గ్రామాలు మినహా ఎక్కువ భాగం గ్రామాలకు కమ్యునికేషన్లు పునరుద్ధరించినట్లు ఆయన చెప్పారు.

తుఫాను తీవ్రంగా దెబ్బతిన్న కృష్ణా, గుంటూరు జిల్లాలలోని 70 శాతం బస్సులు, రాయలసీమ, హైదరాబాద్ ఆవైన సుదూర ప్రాంతాల బస్సులు పునరుద్ధరింపబడినట్లు విజయవాడ నుంచి వార్తలందాయి. అయితే తుని, అనకాపల్లి పట్టణాలు వీటమునిగి ఉన్న కారణంగా విశాఖపట్నానికి బస్సులు పునరుద్ధరించటం జరుగలేదు.

బస్సు సర్వీసులన్నీ శనివారం నాడు పునరుద్ధరించటం జరుగుతుందన్న విశ్వాసాన్ని ఆర్.టి.సి. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హెచ్. జె. దొర చెప్పారు. ఆయన అధికారులు బృందంతో విజయవాడ, గుంటూరు జిల్లాలలో పర్యటించివచ్చారు.

రాజమండ్రి వంటి కొన్ని రైల్వే స్టేషన్లలో చిక్కుపడిపోయిన ప్రయాణీకులను చోడవరం మీదుగా విశాఖపట్నానికి పంపుతున్నారు.

ఇది ఇలా ఉండగా వాయుగుండం మరింత బలహీనపడిందని, దీని ప్రభావంవల్ల తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర కోస్తాలలో కొద్దిచోట్ల భారీ వర్షాలు కురవవచ్చునని ఇక్కడి వాతావరణ కార్యాలయం తెలిపింది.

వేర్పాటువాదాన్ని సమర్థించం: కరుణానిధి

మద్రాసు, మే 12 : రాష్ట్రంలో వేర్పాటోద్యమం తలెత్తలేదని, దేశ ఐక్య, సమైక్యతలకు తమ ప్రభుత్వం భంగం వాటిల్లనిదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరణానిధి శనివారంనాడు తెలియజేశారు.

జాతీయ భద్రతా చట్టం క్రింద శ్రీలంక తమిళ జాతీయుడు నాగెముగన్‌ను నిర్బంధించడంపై శ్రీ పి. రాజేంద్రన్ (కాంగ్రెస్-ఐ) రాష్ట్ర అసెంబ్లీలో చేసిన ప్రత్యేక ప్రస్తావనకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా తెలిపారు.

ద్రవిడ మున్నేట్ర కళగం వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తోందని కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ చేసిన ఆరోపణలను శ్రీ కరుణానిధి ఖండించారు. రాష్ట్రంలో ఎల్.టి.టి.ఇ. తీవ్రవాదులు ప్రవేశించారని, తమిళులకు స్వయం నిర్ణయాధికారం కావాలని రాష్ట్రంలో అనేక సమావేశాలు జరిగాయని వచ్చిన పుకార్లపై ఈ ఆరోపణ ఆధారపడిందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ఎల్.టి.టి.ఇ. కార్యకర్తలు ప్రవేశించలేదని, వారు శిబిరాలను నెలకొల్పలేదని, శాసన సభ్యుల బృందానికి కాని విలేకర్ల బృందానికి కాని తాను ఈ విషయాన్ని నిరూపించడానికి సిద్ధమేనని ఆయన తెలిపారు.

వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ కొన్ని గ్రూపులు సమావేశాలు జరిపాయని తెలవగా అటువంటి గ్రూపులకు ప్రభుత్వం మద్దతు పలకడం లేదని శ్రీ కరుణానిధి తెలిపారు.

ద్రవిడమున్నేట్రకళగం (డి.ఎమ్.కె. ప్రభుత్వాన్ని అస్థిరం చేయడానికి రాజకీయ దురుద్దేశాలతో శ్రీ రాజీవ్ గాంధీ ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని శ్రీ కరుణానిధి తెలిపారు.

నడుస్తూన్న కొన్ని బస్సులు

విజయవాడ, మే 12 (నవవార్త): తుఫాను తాకిడివల్ల పూర్తిగా స్థంభించిపోయిన ఆర్.టి.సి. బస్సుల పునరుద్ధరణకు అధికారులు తీవ్రంగా కృషి సాగిస్తున్నారు. శాతవాహన రీజన్‌లోని ఏలూరు, కొవ్వూరు, నిడదవోలు, నర్సాపూర్, తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం డిపోలలో బస్సులు నగానికిపైగా స్థానిక రూట్లలో నడుస్తున్నాయి. నర్సరావుపేట, గుంటూరు డిపోల బస్సులు పునరుద్ధరించారు. మచిలీపట్నం వైపు బస్సులు నడుస్తున్నాయి. ఏలూరు దాటి నడవడంలేదు. హైదరాబాద్, గుంటూరు, నర్సరావుపేట, కర్నూలు వైపు బస్సులు ఎటువంటి ఆటంకాలు లేకుండా తిరుగుతున్నాయి. తిరుపతి, మద్రాసు, నెల్లూరు, ఒంగోలుకు బస్సులు వెళ్లడంలేదు.

రిజర్వేషన్ సౌకర్యం తాత్కాలికంగా తీసివేసి, బస్సులు నడుస్తున్న పరిస్థితిని బట్టి అప్పటికప్పుడే కౌంటర్‌లో టిక్కెట్లిచ్చే సౌకర్యం ఏర్పాటు చేశారు.

గత రెండురోజులుగా అతి తక్కువ ప్రయాణీకులతో వెల వెల పోయిన బస్టాండ్ శుక్రవారం నుండి మళ్లీ కళకళ లాడింది. రెండు రెజులపాటు ఇళ్లల్లోనే వుండిపోయిన ప్రజానీకం నేడు బయటికి రావడంతో రోడ్లమీద మళ్లీ రద్దీ నెలకొనింది. తుఫాను కారణంగా ప్రయాణంచలేకపోయిన పెళ్లిళ్ల జనంతో బస్టాండు, రైల్వేస్టేషన్‌ల ప్లాట్‌ఫారాలు రద్దీ అయ్యాయి.

సిటీబస్సులు కూడా అన్ని రూట్లలోనూ తిరగడం ఆరంభించాయి.

(1 వ పేజీ తరువాయి)

రాజకీయాలకు అతీతంగా

త్యాన్ని ప్రధాని ప్రశంసించారు.

బాధితులను కేంద్రం, రాష్ట్రం కలసికట్టుగా ఆదుకొనాలని, ఆ విషయంలో విభేదాలు ఉండరాదని శ్రీ సింగ్ అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తోడుగా ప్రజలు ముందుకు రావాలని, వారి సహకారం అత్యవసరమని ప్రధాని అన్నారు.

తుఫాను వర్తమానం వచ్చిన మరుక్షణం సహాయ కార్యక్రమాలకోసం సైనిక దళాలను అప్రమత్తం చేసానని శ్రీ సింగ్ చెప్పారు.

ధనికులు ముందుకు వచ్చి ఈ కష్టకాలంలో ప్రజలను తుఫాను బాధితులను ఆదుకోవాలని ప్రధాని శ్రీ సింగ్ విజ్ఞప్తి చేశారు.

1977లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ముఖ్యంగా యువకులు బాగానే పోయపడ్డారని, అదే విధంగా యువతరం, విద్యార్థులు ముందుకు రావాలని, సహాయ పునరావాస కార్యక్రమాల్లో తోడ్పడాలని, అధ్యాపకులు వాటిని సమన్వయం చేయాలని శ్రీ సింగ్ కోరారు.

మరోసారి రాష్ట్రం వచ్చి, గ్రామ గ్రామానికి వెళ్లి, సహాయ కార్యక్రమాల్లో ప్రజలతో భుజం భుజం కలిపి పని చేయాలని తనకు ఉన్నదని శ్రీ సింగ్ అన్నారు.

కేంద్ర సహాయాలు, ఇంకా అధికంగా అవసరమయ్యే వస్తు సామగ్రి లను గూర్చి పాత్రికేయులు ప్రశ్నించబోగా, "మాది రాష్ట్రాలతో చెలగాటమాడే ప్రభుత్వం కాదు, రాష్ట్ర ప్రభుత్వాలను మేము గౌరవిస్తాం, వేరే పార్టీ లైనంత మాత్రాన కేంద్రం చుట్టూ రాష్ట్రాలు తిరగాల్సిన పని లేదు, మీ చెన్నారెడ్డిగారు ఢిల్లీ చుట్టూ తిరగాల్సిన స్థితిని మా ప్రభుత్వం తేబోదు" అని ప్రధాని శ్రీ వి.పి. సింగ్ స్పష్టం చేశారు.

డ్రెయినేజిల ఆధునీకరణ అవసరమని ఒక పాత్రికేయుడు ప్రధాని దృష్టికి తేగా, ఆ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత అని శ్రీ సింగ్ అన్నారు.

తుఫానులో ధాన్యం తడిసి పోయిందని, కేంద్ర ఆహార సంస్థ నిబంధనలను సడలించి, రంగు మాసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేట్లు చూడాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చనుమోలు వెంకట్రావు, మాజీ లోక్‌సభ సభ్యుడు శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రధానిని కోరారు. తుఫాను బాధితులకు సహాయాలను గూర్చి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

పూరిండ్లు బాగా దెబ్బ తిన్నాయని, పక్కా గృహ నిర్మాణానికి అధికంగా తోడ్పడాలని లోక్‌సభ సభ్యురాలు శ్రీమతి విద్య విజ్ఞప్తి చేసారు. విజయవాడ ధర్మల్ కేంద్రానికి కూడా నష్టం వాటిల్లిందని, కేంద్రం ఉదారంగా సహాయపడాలని ఆమె ప్రధాని దృష్టికి తెచ్చారు.

ప్రధాని నిధి నుంచి రు. 2కోట్లు

కేంద్రం ప్రకటించిన రు. 86కోట్ల సాయంతో పాటు ప్రధాని నిధి నుంచి రు. 2 కోట్లు సహాయాన్ని శ్రీ వి.పి. సింగ్ ఈ సందర్భంగా ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వ సహాయాల పట్ల ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి సంతృప్తి వ్యక్తం చేసారు.

రెవిన్యూ మంత్రి శ్రీ సమర సింహారెడ్డి, మార్కెటింగ్ మంత్రి శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు, ప్రత్యేక కాదికారి శ్రీ జె. పారినారాయణ కోస్తా జిల్లాలకు కలిగిన అపారమైన నష్టాలను ఎగ్జిబిషన్ మాపిస్తూ ప్రధాని దృష్టికి తెచ్చారు.

ఉదయం 11.30కి వచ్చిన శ్రీ వి.పి. సింగ్ ఒక అరగంటసేపు గన్నవరం విమానాశ్రయంలో గడిపి, అనంతరం హైదరాబాద్ వెళ్లారు.

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రారంభించడానికి వచ్చిన శ్రీ సింగ్ కోస్తా జిల్లాలకు రావడం ఇదే ప్రథమం.

విమానాశ్రయంలో ముందుగా తగిన ఏర్పాట్లు లేకపోవటంతో కొందరు పాత్రికేయులు ప్రధాని చెంత క్రింద కూర్చొని ఆయన చెప్పే అంశాలను వ్రాసుకోవలసి వచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీమతి నన్నపనేని రాజకుమారి, పార్లమెంటు సభ్యులు డా. వై. శివాజీ, శ్రీ వి. విజయకుమారరాజు, శాసనసభ్యులు శ్రీమతి వి. రత్నకుమారి, శ్రీ ముసునూరి రత్నబోస్, శ్రీ దేవినేని రాజశేఖర్, శ్రీ కనుమూరి బాపిరాజు, శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి ప్రభృతులు విమానాశ్రయంలో ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌కు స్వాగతం చెప్పినవారిలో ఉన్నారు.

ఆదివారం 13-5-90

హైదరాబాద్

ఉదయం

7-00: ఉదయం ప్రసారాలు
8-00: తెలుగు కార్యక్రమాలు
8-30: మై లిటిల్ పోనీ (సీరియల్)
9-00: మహాభారత్ (సీరియల్) 85వ భాగం
10-00: పంచతంత్రకథ (సీరియల్)
10-30: ఫిర్ వహిలాష్ (సీరియల్)
11-00: జంతర్ మంతర్ (సీరియల్)
11-30: మౌనరాగం (తమిళ చలనచిత్రం)
1-15: బధిరులకు వార్తలు
1-30: చలనచిత్రం తరువాయి భాగం

మధ్యాహ్నం

3-45: వరల్డ్ ఆఫ్ స్పోర్ట్స్

సాయంత్రం

6-00: ప్యాసీ ఆంఖేన్ (హిందీ చిత్రం)
7-30: తెలుగులో వార్తలు
7-45: చలనచిత్రం తరువాయి భాగం

జాతీయ కార్యక్రమాలు

8-40: హిందీలో వార్తలు
9-00: గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్
9-30: ఆంగ్లంలో వార్తలు
9-50: పోకస్
10-20: జాతీయ నృత్య కార్యక్రమం
11-15: వార్తల్లో ముఖ్యాంశాలు



నేటి రాత్రి డాన్సర్ డాలి చిత్రంపై ప్రత్యేక నీరాజన కార్యక్రమం వివిధ భారతిలో వినండి.

వివేకానంద విద్యానికేతన్
గురుకుల వసతి విద్యాలయం
నందిగామ-52185.
గత 20 సం॥లుగా ప్రాంతము నలుమూలలనుండి విద్యార్థులతో కళకళలాడుతున్న విద్యాలయం 1 నుండి 10 తరగతుల వరకు గలదు. చక్కటి విద్యక్రమశిక్షణ, వ్యక్తిగత శ్రద్ధ మూర్తీభవించిన.
ప్రవేశములు: 15-5-90
వివరములకు కొమరగిరి రామమోహన్‌రావు
తరగతులు: 12-6-90

బుడమేరు పొంగడంతో శనివారం అజిత్‌సింగ్‌నగర్ పూర్తిగా నీటిపాలైంది.

గట్టెక్కుతున్న గుడివాడ

గుడివాడ, మే 12 (నవ వార్త): కోస్తాలో సంభవించిన పెను తుఫాను తాకిడికి గురైన గుడివాడ పట్టణం ఇప్పుడిప్పుడే మామూలు పరిస్థితికి చేరుకుంటున్నది. పాలు, మంచినీళ్ళు సరఫరా ఇప్పటికే పునరుద్ధరింపబడగా, విద్యుత్ సరఫరాను సాధ్యమైనంత త్వరలో పునరుద్ధరించడానికి అధికారులు యుద్ధ ప్రాతిపదికమీద కృషి చేస్తున్నారు.

తుఫాను కారణంగా జలమయమైన బాపూజీనగర్, గుడ్‌మెన్‌పేట, స్కావెంజర్స్ కాలనీలోని ప్రజలు సమీప ప్రాంతాలలోని పాఠశాలలకు తరలించబడగా బేతవోలు, ఇందిరానగర్ దాని పరిసర ప్రాంతాలలోని ప్రజలు ఎ.ఎన్.ఆర్. కళాశాలలోకి తరలించబడ్డారు.

గురువారం నాడు నిర్వాసితుల ఆలనా పాలనా అధికారులెవ్వరూ పట్టించుకోకపోయినప్పటికీ, శుక్రవారం ఉదయం నుంచి వీరికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు బాధితులు చెప్పారు. గురువారం రాత్రి బందరుమిల్లి రోడ్డులోని యువకులు నిర్వాసితులకు పులిహోర పొట్లాలు పంచిపెట్టారు. పట్టణంలో తుఫాను నష్టం సుమారు 2కోట్ల వరకు ఉండవచ్చునని అంచనా. రోడ్లు, డ్రైన్లు, మంచినీటి పైపులు, వీధి దీపాలు శానిటేషన్ తదితరవాటికి తాంబై లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు తుఫాను నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన అధికారుల బృందం భావించింది. పట్టణంలో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి వల్లపు ప్రాంతాలలోని నీరు తోడివేయడానికి మునిసిపల్ అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. మూగబోయిన డెబ్బై అయిదు శాతం టెలిఫోన్లను పని చేయించటానికి టెలిఫోన్ సిబ్బంది కృషి చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. పట్టణం నుండి శుక్రవారం ఉదయం నుండి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు బస్సు సర్వీసులను పునరుద్ధరించినట్లు ఆర్.టి.సి అధికారులు చెప్పగా రైళ్లు మాత్రం ఇంకా పూర్తిగా పునరుద్ధరింపబడలేదని తెలిసింది. సాంకేతిక విద్యాశాఖామంత్రి శ్రీ కరారి ఈశ్వర కుమార్ గతరాత్రి ఎ.ఎన్.ఆర్. కళాశాలలోని బాధితులను పరామర్శించారు. రాత్రి పొద్దు పోయే వరకు నిర్వాసితులకు జరగవలసిన సదుపాయాల గురించి ఆయన అధికారులతో చర్చలు జరిపారు. తెలుగుదేశం నాయకుడు రాచి శోభనాద్రిచౌదరి, మున్సిపల్ చైర్మన్ గోట్టి సింహాచలం, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు జేతనపల్లి నాగేశ్వరరావు, ఏలూరు కౌన్సిలర్లు తుఫాను దెబ్బ తిన్న ప్రాంతాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. గుడివాడ పట్టణంలో వల్లపు ప్రాంతాలను మెరక చేయడానికి, రోడ్లు, డ్రైయిన్లు అభివృద్ధి పరచడానికి 90లక్షలు కేటాయించవలసిందిగా శ్రీ రాచి శోభనాద్రిచౌదరి నాయకత్వంలోని బృందం పట్టాన్ని అంచనా వేయడానికి కొచ్చిన అధికారుల బృందాన్ని కోరారు.

Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-520 003. Editorial Adviser S. Radhakrishna, Editor G Sreeramamurthy, (Vijayawada), Phones Business: 61247, 61248, Editorial 75667

11-5-'90
సంచికలో ప్రారంభం!
రచయిత: ఎం. హారా
టానా "ఆంధ్రసచిత్రవారపత్రిక" సంయుక్త పోటీలో
బహుమతి రు. 5000/- పొందిన నవల.
కెఱటాలు- కేరింతలు
మలుపుల మెరుపులతో ఉరుకులు తీసే సీరియల్!